AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
epaper.aakshitha.com

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
15th Anniversary

BHUVI
Alkaline Water
Extra Hydrating than other water
Restores Ph balance in the body
Help's reduce signs of aging
increases Energy levels.
For Franchise Contact :
Cell : 9440469321 | 9010879980
6281201142 | 9959623321

akshithanews
akshithatelugudaily

సంపుటి : 15 సంచిక : 23 | బుధవారం 23, అక్టోబర్ 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00

ఎన్ఐసికి ధరణి

- మూడేండ్ల పాటు నిర్వహణ బాధ్యత
- పనితీరు బాగుంటే మరో రెండేళ్ల పెంపు
- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర సర్కారు
- ఈ నెల 29తో ముగియనున్న ప్రస్తుత సంస్థ గడువు
- ఈ నెల 25న సెక్రటేరియట్‌లో జాయింట్ మీటింగ్

వార్త 2లో

ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతలను కేంద్ర ప్రభుత్వ సంస్థ నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ ఎన్ఐసీకి రాష్ట్ర ప్రభుత్వం అప్పగించింది. ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని వ్యవసాయ భూముల లావాదేవీల అంశాన్ని మూడేండ్ల పాటు నిర్వహించాలని సూచించింది. పనితీరు బాగుంటే మరో రెండేండ్లు పెంచుతామని ఉత్తర్వుల్లో వివరించింది. బీఆర్ఎస్ ప్రభుత్వం 2020 అక్టోబర్ 29న ధరణి పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చింది. నిర్వహణ బాధ్యతను టెర్రా సీఐఎస్ టెక్నాలజీస్ లిమిటెడ్ కంపెనీకి అప్పగించింది. వ్యవసాయ భూముల అమ్మకం, కొనుగోళ్లు అన్నీ ధరని పోర్టల్ ద్వారానే కొనసాగుతున్నాయి. ఈ పోర్టల్ లో ప్రస్తుతం 35 రకాల మాడ్యుల్స్ అందుబాటులో ఉన్నాయి. ప్రతి సమస్యకు ఇందుకు సంబంధించి రిజిస్ట్రేషన్ ఫీజులను ధరణి పోర్టల్ ఆన్?లైన్?లోనే వసూలవుతున్నాయి. భూ సమస్యల పరిష్కారానికి ఒక్కో అప్లికేషన్‌కు వెయ్యి రూపాయల చొప్పున వసూలు చేస్తున్నారు. ఇప్పటి దాకా మొత్తం సుమారు 40 లక్షల లావాదేవీలు అయినట్లు సమాచారం.

కాళేశ్వరంపై నేటి నుంచి క్రాస్ ఎగ్జామినేషన్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

కాళేశ్వరం వ్యవహారంలో బుధవారం నుంచి మళ్లీ క్రాస్ ఎగ్జామినేషన్ జరగనుంది. ఇంజినీర్లు, విశ్రాంత ఇంజినీర్లు, ఉన్నతాధికారులను న్యాయవిచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ విచారించనున్నారు. గతంలో విచారణ చేసిన వారిని కూడా మళ్లీ పిలవనున్నారు. ఈ నెల 29 వరకు క్రాస్ ఎగ్జామినేషన్ కొనసాగనుంది. మంగళవారం నీటిపారుదలశాఖ అధికారులతో ఆయన సమావేశ మయ్యారు. వీలైనంత త్వరగా తుది నివేదిక ఇవ్వాలని విజిలెన్స్ డీజీని జస్టిస్ పీసీ ఘోష్ ఆదేశించారు. ఆనకట్టలు నిర్మించిన సంస్థల ప్రతినిధులనూ జస్టిస్ పీసీ ఘోష్ విచారించనున్నారు. నిర్మాణానికి సంబంధించిన అన్ని రికార్డులు, సంస్థల లావాదేవీల వివరాలను కమిషన్ పరిశీలించనుంది. అఫిడవిట్ దాఖలు చేసిన వి. ప్రకాశ్‌ను కూడా విచారించనుంది. ఎన్డీఎస్ఏ, కాగ్ నివేదికల ఆధారణంగా విచారణ జరగనుంది.

బిజెపి ర్యాలీలో దుండగులు చేరారు

- వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదు
- ఎంపి ఈటెల రాజేందర్ హెచ్చరిక

ఎవరో దుండగులు తమ ర్యాలీలో చొరబడి కుట్ర చేశారని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపించారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల సికింద్రాబాద్‌లో ప్రశాంత వాతావరణంలో ర్యాలీ నిర్వహించాం. భాజపా కార్యకర్తల ముసుగులో కొందరు చేరి రాళ్లు, చెప్పులు విసిరారు. పారిపోతున్న వారిని పట్టుకుని మరీ పోలీసులు చితకబాదారు.

వార్త 2లో

పార్లమెంట్ తరహాలో అసెంబ్లీ సెంట్రల్ హాల్

- కెటిఆర్ ఇఆర్సి వద్దకు వెళ్లడం జోక్
- ఫోన్ ట్యాపింగ్‌లో బండారం బయటకపడక తప్పదు
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి

పార్లమెంట్ సెంట్రల్ హాల్ తరహాలో అసెంబ్లీ, కౌన్సిల్ ఒకే దగ్గర ఏర్పాటు చేస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు. తెలంగాణ అసెంబ్లీని అఘాఖాన్ ట్రస్ట్ రూ. 49 కోట్ల అంచనాతో రెనోవేట్ చేస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు.

వార్త 2లో

మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి మాల్‌కు నోటీసులు

వివరాలు 2లో..

శాంతిభద్రతలపై వివేకంతో ఆలోచించండి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

వార్త 2లో

ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అనుచరుడి దారుణ హత్య

- హత్యకు నిరసనగా అనుచరులతో కలిసి జీవన్‌రెడ్డి ధర్నా
- హత్యను తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

వార్త 2లో

ప్రజావాణికి మొత్తం 518 దరఖాస్తులు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 518 దరఖాస్తులు అందాయి. మైనారిటీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 130, విద్యుత్ శాఖ కు సంబంధించి 82, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 72, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ సంబంధించి 55, సాంఘిక సంక్షేమం శాఖకు సంబంధించి 29, ప్రవాసీ ప్రజావాణి ద్వారా 1, ఇతర శాఖలకు సంబంధించి 150 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డా.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

కేటీఆర్‌కు రాజకీయ పరిజ్ఞానం ఉందా

మండిపడ్డ కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి

వివరాలు 2లో..

సీయోల్‌లో కొనసాగుతున్న మంత్రుల పర్యటన

హన్‌నది పునరుజ్జీవ ప్రాజెక్టు సందర్శన

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

సియోల్: దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో తెలంగాణ మంత్రుల పర్యటన కొనసాగుతోంది. దక్షిణ కొరియాలోని ముఖ్యమైన హన్ నది పునరుజ్జీవన ప్రాజెక్ట్‌ను మంత్రులు, అధికారుల బృందం పరిశీలించింది. సియోల్ నగరంలో నీటి సరఫరా, పర్యావరణం, ఆర్థిక వ్యవస్థకు ఈ నది కీలకంగా మారింది. కాలుష్యానికి గురైన హన్ నదిని శుభ్రపరిచి దక్షిణ కొరియా ప్రభుత్వం పునరుద్ధరించింది. మొత్తం 494 కి.మీ. విస్తీర్ణంలో ఉన్న ఈ నది.. సియోల్ నగరంలో 40 కి.మీ. మేర ప్రవహిస్తోంది. ప్రక్షాళన తర్వాత శుభ్రంగా మారి, ఇప్పుడు సియోల్ నగరానికి ఒక ముఖ్యమైన పర్యాటక ప్రదేశం, జలవనరుగా మారింది. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, పురపాలకశాఖ, జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు ఈ నదిని పరిశీలించారు.

బిజెపి ర్యాలీలో దుండగులు చేరారు

వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదు

ఎంపి ఈటెల రాజేందర్ హెచ్చరిక

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ఎవరో దుండగులు తమ ర్యాలీలో చొరబడి కుట్ర చేశారని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపించారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల సికింద్రాబాద్‌లో ప్రశాంత వాతావరణంలో ర్యాలీ నిర్వహించాం. భాజపా కార్యకర్తల ముసుగులో కొందరు చేరి రాళ్లు, చెప్పులు విసిరారు. పారిపోతున్న వారిని పట్టుకుని మరీ పోలీసులు చితకబాదారు. కాషాయ పార్టీ ఎప్పుడూ ప్రజల రక్షణ, శాంతిని మాత్రమే కాంక్షిస్తుంది. ప్రతీకారం అనేది మా పార్టీలో ఉండదు. కాంగ్రెస్ పార్టీ పేరుకే లౌకికవాదం కానీ.. మతోన్మాదులను ప్రోత్సహిస్తోంది.కాంగ్రెస్ హాయాంలో హైదరాబాద్‌లో అనేక సందర్భాల్లో బాంబులు పేలాయి. వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు.కేంద్రంలో మోదీ సర్కార్ వచ్చాక ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపుతోందని ఈటల అన్నారు. రాష్ట్రంలో ఆలయాలపై దాడులు, విగ్రహాల విధ్వంసం జరుగుతుందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కలిశామని ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. ఈ దాడుల వెనుక ఎవరున్నారో బయటపెట్టలేదని.. ఎవరు ఎందుకు దాడి చేశారో చెప్పలేదన్నారు. ముత్యాలమ్మ ఆలయంలో దాడి చేసిన వారు పక్కనే హోటల్‌లో ఉన్నావారని స్థానికులు చెబుతు న్నారన్నారు. హిందువులు జరిపిన ర్యాలీలో బయటవారు కావాలని చేసిన పనికి భక్తులను చితకబాదారని మండిపడ్డారు. ప్రజలను కొట్టిన పోలీసులకే ప్రమోషన్ ఇస్తామని ప్రభుత్వం చెబుతోందని.. దీంతో తమపై కూడా హత్యాయత్నం కేసు నమోదు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ సమాజంలో శాంతిని కాంక్షిస్తోందని .. ప్రతీకారం తీర్చుకునే ప్రయత్నం చేయడంలేదని స్పష్టం చేశారు. సీఎంకు తమపై ఎందుకంత ద్వేశభావం కలిగి ఉన్నారని ప్రశ్నించారు. ఆలయాలపై దాడులు చేసిన వారిని పట్టుకోరంటూ మండిపడ్డారు. సీఎంలను మార్చేందుకు మతకలహాలు సృష్టించిన నీచ చరిత్ర కాంగ్రెస్ ది అంటూ విరుచుకుపడ్డారు. మర్రి చెన్నారెడ్డిని దించాలని మతకలహాలు సృష్టించారని.. వందల మంది శవాలపై రాజకీయాలు చేసే పార్టీ కాంగ్రెస్ అంటూ దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న నాడు అనేక ప్రాంతాల్లో బాంబులు పేలాయని గుర్తుచేశారు. మోదీ ప్రధాని అయిన అనంతరం ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపుతామని చెబుతూ ఇలాంటి ఘటనల పీక నొక్కారన్నారు. దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో శాంతి నెలకొల్పిన పార్టీ బీజేపీ అని స్పష్టం చేశారు. ఆలయాలపై దాడులు చేస్తున్న వారిని వదిలిపెట్టి.. శాంతియుత ర్యాలీ నిర్వహించిన తమపై కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. రెచ్చగొట్టే వారిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని నిలదీశారు. ఎంఐఎం పార్టీ కోసం కాకుండా ప్రజాపాలనపై దృష్టి సారించాలని హితవుపలికారు. రక్తపాతాన్ని ఏ మత పెద్దలు ప్రోత్సహించరన్నారు. ఇప్పటికైనా తమపై పెట్టిన కేసులు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే జరిగే పరిణామాలకు సీఎం రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలన్నారు. ప్రజల విశ్వాసాన్ని పొందడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. కేసీఆర్ హయాంలో హక్కులను కాలరాశారని.. పోలీసులతో అణిచి వేస్తే అన్ని సమస్యలు పరిష్కారం కావని ఎంపీ ఈటల రాజేందర్ వెల్లడించారు.

పార్లమెంట్ తరహాలో అసెంబ్లీ సెంట్రల్ హాల్

కెటిఆర్ ఇఆర్సి వద్దకు వెళ్లడం జోక్

ఫోన్ ట్యాపింగ్‌లో బండారం బయటకపడక తప్పదు

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

పార్లమెంట్ సెంట్రల్ హాల్ తరహాలో అసెంబ్లీ, కౌన్సిల్ ఒకే దగ్గర ఏర్పాటు చేస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు. తెలంగాణ అసెంబ్లీని అఘూఖాన్ ట్రస్ట్ రూ. 49 కోట్ల అంచనాతో రెనోవేట్ చేస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. 3 నెలల్లో అసెంబ్లీలో చేపట్టిన పనులు పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారని అన్నారు. నిజాం తరహాలో అసెంబ్లీని ఎలా కట్టారో అలా మార్పులు చేస్తున్నామని తెలిపారు. మంగళవారం అసెంబ్లీలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పనులను పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ.... ఇప్పుడు అసెంబ్లీ నుంచి కౌన్సిల్‌కు వెళ్లాలంటే వాహనంలో సీఎం, మంత్రులు వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. ఒకే దగ్గర ఉంటే టైం సేవ్ అవుతుందని చెప్పారు. మాజీ మంత్రి కేటీఆర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ చార్జీల అంశంపై ఈఆర్సీ దగ్గరకు వెళ్లటం పెద్ద జోక్ ..... ఆయన ఓ జోకర్ అని విమర్శించారు. పార్లమెంట్‌లో బీఆర్ఎస్‌కు ఒక్క సీటు కూడా రాలేదని, అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించిన కూడా బీఆర్ఎస్ నేతలకు ఇంకా బుద్ధి రావడం లేదని మండిపడ్డారు. 200 యూనిట్ల ఫ్రీ కరెంటు పేదవారికి తమ ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తెలంగాణ అభివృద్ధికి కేంద్రం నుంచి ఎన్ని నిధులు తెచ్చారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రశ్నించారు. భాధ్యత గల ప్రతిపక్షంగా మూసీ పునరుజ్జీవనానికి బీఆర్ఎస్ సహకరించాలని మంత్రి కోరారు. హైదరాబాద్ అభివృద్ధిలో మూసీని భాగస్వామ్యం చేయాలని ప్రభుత్వం భావిస్తోందని అన్నారు. నిర్వాసితుల కష్టాలు తమకు తెలుసునని అన్నారు.. నిర్వాసితులకు ఏ కష్టం రానివ్వమని చెప్పారు. పునరావాసం, విద్యా, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.. కేటీఆర్ గతంలో విదేశీ పర్యటనలు ఎందుకు చేశారని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో త్వరలోనే వారి బండారం బయటపడుతుందని అన్నారు. అప్పుడు వారి రాజకీయ జీవితం క్లోజ్ అనానారు.

మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి మాల్‌కు నోటీసులు

రూ.45.46 కోట్ల బకాయిలు చెల్లించాలని ఆదేశం

నిజామాబాద్, అక్షిత ప్రతినిధి :

బీఆర్ఎస్‌కు చెందిన నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డిమాల్‌కి ఫైనాన్స్ కార్పొరేషన్ అధికారులు మంగళవారం షాక్ ఇచ్చారు. జీవన్‌రెడ్డి మాల్‌కు మరోసారి కార్పొరేషన్ నోటీసులు ఇచ్చింది. ఆర్మూర్ ఆర్టీసీ డిపో స్థలంలో నిర్మించిన వ్యాపార సముదాయం.. బకాయిలు చెల్లించకపోవడంతో ఫైనాన్స్ కార్పొరేషన్ నోటీసులు ఇచ్చింది. రూ.45.46 కోట్ల బకాయిలు వెంటనే చెల్లించాలంటూ నోటీసులో పేర్కొంది. కాగా గతంలో జీవన్‌రెడ్డికి ఆర్టీసీ, విద్యుత్ అధికారులు షాక్ ఇచ్చారు. ఆర్మూర్‌లోని ఆర్టీసీ స్థలాన్ని అద్దెకు తీసుకుని ఆ స్థలంలో షాపింగ్ మాల్‌ని జీవన్‌రెడ్డి నిర్మించాడు. అయితే షాపింగ్ మాల్ అ÷–దదెని గత కొంత కాలంగా కట్టకుండా ఎగ్గొడుతున్నాడు. సుమారుగా రూ.7.50 కోట్ల అద్దె బకాయిలు చెల్లించకుండా ఆర్టీసీ అధికారులను బెదిరిస్తూ వస్తున్నాడు. అలాగే తన షాపింగ్ మాల్‌కి విద్యుత్ బిల్లులు కూడా చెల్లించడం లేదు. ఇన్నిరోజులుగా అధికార బలంతో జీవన్‌రెడ్డి అ÷–దదె బకాయిలు అడగడానికి వచ్చిన అధికారులపై చెలరేగిపోయాడు. ఈ సారి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం, జీవన్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఓడిపోవడంతో ఆర్టీసీ , విద్యుత్ అధికారులు రంగంలోకి దిగి జీవన్‌రెడ్డికి నోటీసులు జారీ చేశారు. అధికారులు వెంటనే రంగంలోకి దిగి షాపింగ్ మాల్‌కి విద్యుత్ సరఫరా నిలిపివేశారు. షాపింగ్ మాల్‌కి బకాయి ఉన్న నగదును వెంటనే చెల్లించాలని లేకపోతే కఠిన చర్యలు ఉంటాయని ఆర్టీసీ, విద్యుత్ అధికారులు హెచ్చరించారు. అద్దె బకాయిలు చెల్లించని నేపథ్యంలో ఆర్మూర్‌లోని జీవన్‌రెడ్డి మాల్‌ను ఆర్టీసీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మాల్‌కు గతంలో అధికారులు నోటీసులు అతికించి.. తాళం వేశారు. ఒప్పందం ప్రకారం విష్ణుజిత్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ ప్రైవేటు లిమిటెడ్ బాధ్యులు అ÷–దదె చెల్లించకపోవడంతో హైకోర్టు ఆదేశాల మేరకు జీవన్‌రెడ్డి మాల్‌ను స్వాధీనం చేసుకుంటున్నట్టు మైక్‌లో ప్రకటించారు. మాల్‌లో ఉన్న షాపుల యజమానులు సహకరించాలని కోరారు. 2013 జూన్1న బీఆర్ఎస్ ప్రభుత్వం.. నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్ బస్టాండ్ సమీపంలో 7,059 చదరపు గజాల భూమిని విష్ణుజిత్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ ప్రైవేటు లిమిటెడ్‌కు బిల్డ్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్ కింద 33 ఏళ్లకు లీజుకు ఇచ్చింది. అయితే, 2017లో ఆ స్థలాన్ని ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సతీమణి రజితరెడ్డి టేకోవర్ చేసుకొని జీవన్‌రెడ్డి మాల్, మల్టీప్లెక్స్‌ను నిర్మించారు.

శాంతిభద్రతలపై వివేకంతో ఆలోచించండి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడే విషయంలో ఇకనైనా ప్రభుత్వ పెద్దలు వివేకంతో ఆలోచించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పోలీసు ఉన్నతాధికారులకు పూర్తి స్వేచ్ఛనివ్వాలని సూచించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపుతప్పడంపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అసహనం వ్యక్తం చేసిన నేపథ్యంలో కేటీఆర్ ట్విట్టర్ (ఎక్స్) వేదికగా స్పందించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపు తప్పాయని కొన్ని నెలల నుంచి జనం ఆందోళన వ్యక్తం చేస్తూనే ఉన్నారని కేటీఆర్ తెలిపారు. ఇప్పుడు అదే విషయాన్ని స్వయంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కూడా ఆవేదనతో చెబుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో అదుపు తప్పిన లా అండ్ ఆర్డర్ పరిస్థితి చూస్తుంటే ఆందోళన కలుగుతోందని అన్నారు. రాష్ట్రానికి హోంమంత్రి లేకపోవటం, పోలీసులు రాజకీయ వ్యవహారాల్లో బిజీగా ఉండటంతోనే ఈ సమస్య తలెత్తిందని అభిప్రాయపడ్డారు. ఇకనైనా శాంతి భద్రతలు కాపాడే విషయంలో ప్రభుత్వ పెద్దలు వివేకంతో ఆలోచించాలని కేటీఆర్ కోరారు. పోలీసు ఉన్నతాధికారులకు పూర్తి స్వేచ్ఛనివ్వాలని సూచించారు. రాష్ట్రంలో సమర్థవంతమైన పోలీసు ఉన్నతాధికారులు ఉన్నారని.. వారి పని వారిని చేసుకొనిస్తే శాంతి భద్రతలు, రాష్ట్రంలో సామరస్యాన్ని కాపాడగలుగుతారని అన్నారు.

కేటీఆర్‌కు రాజకీయ పరిజ్ఞానం ఉందా

కేటీఆర్, హరీష్ రావు వక్రీకరిస్తున్నారు

మండిపడ్డ కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి విరుచుకుపడ్డారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. మాజీ మంత్రి కేటీఆర్ చిన్న పిల్లల్లా మాట్లాడుతున్నారని... కేటీఆర్‌కు రాజకీయ పరిజ్ఞానం ఉందా అని ప్రశ్నించారు. సీఎం ఏం చేసినా దాన్ని చెడుగా కేటీఆర్, హరీష్ రావు వక్రీకరిస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా ద్వారా కన్ఫ్యూజ్ క్రియేట్ చేస్తోందన్నారు. కేటీఆర్ బాయిలర్ కోడి. మేము నాటు కోడి. కేటీఆర్‌ను కేసీఆర్ నాజూగ్గా పెంచారు. అయ్య పేరుతో రేవంత్ రెడ్డి సీఎం కాలేదు. ధక్కాముక్కీలు తిని రేవంత్ రెడ్డి సీఎం అయ్యారు. కేటీఆర్ రాజకీయం నేర్చుకోవాలంటే రేవంత్ రెడ్డి దగ్గరకి పోయి క్లాస్‌లు తీసుకోవాలని అంటూ హితవుపలికారు. దామగుండం 360 మీటర్ల ఎత్తు ఉండి.. అక్కడ నుంచి సిగ్నల్స్ పంపడానికి ఎటువంటి ఇబ్బందులు లేకపోవడంతో పాటు అనేక సానుకూలతలు ఉండటంతో అక్కడ రాడార్ ఏర్పాటు చేశారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఎత్తు ఉంది కాబట్టి మనం సేఫ్ అన్నారు. బీఆర్ఎస్ దండుపాళ్యం గ్యాంగ్‌లా తయారయ్యిందని విరుచుకుపడ్డారు. కేటీఆర్ నంబర్ వన్ బేవకూఫ్ అంటూ విమర్శించారు. ఈ దేశంలో రాష్ట్రపతి ఢిల్లీ తరువాత వచ్చి నివసించేది హైదరాబాద్ అన్నారు. దేశ రక్షణ కోసం కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని సీఎం ఇంప్లిమెంట్ చేశారన్నారు. దామగుండంలో రాడార్‌కు జీవో ఇచ్చిందే బీఆర్ఎస్ ప్రభుత్వం అని జగ్గారెడ్డి పేర్కొన్నారు. పార్లమెంట్‌లో ఒక్క సీటు రాకున్నా.. అసెంబ్లీలో ఓడించినా బుద్ధి రాలేదంటూ మండిపడ్డారు. కేంద్ర మంత్రులు సంజయ్, కిషన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి ఎంత నిధులు తెచ్చారని ప్రశ్నించారు.

ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అనుచరుడి దారుణ హత్య

హత్యకు నిరసనగా అనుచరులతో కలిసి జీవన్‌రెడ్డి ధర్నా

హత్యను తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

జగిత్యాల, అక్షిత ప్రతినిధి :

కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ముఖ్య అనుచరుడు, మాజీ ఎంపీటీసీ మారు గంగారెడ్డి (58) దారుణహత్యకు గురయ్యారు. జగిత్యాల జిల్లా జాబితాపూర్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. ఆదివారం ఉదయం సంతోష్ అనే వ్యక్తి గంగారెడ్డిని కారుతో ఢీకొట్టాడు. ఆ తర్వాత కత్తితో పొడిచాడు. తీవ్రగాయాలపాలైన గంగారెడ్డిని స్థానికులు ఆస్పత్రికి తరలిస్తుండగా మృతిచెందాడు. ఈ హత్యకు నిరసనగా జగిత్యాల పాతబస్టాండ్ వద్ద తన అనుచరులతో కలిసి జీవన్‌రెడ్డి ధర్నాకు దిగారు. కాంగ్రెస్ నాయకులకు రక్షణ లేనప్పుడు తామెందుకని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం.. జగిత్యాలలో భారాస ప్రభుత్వమా అని మండిపడ్డారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ముఖ్య అనుచరుడు మారు గంగారెడ్డి (55) హత్య రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. అనుచరుడి హత్యపై జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తన అనుచరుడిని హత్య చేయడం అంటే తనను కూడా హత్య చేసినట్లే అని ఎమ్మెల్సీ అన్నారు. హత్యకు నిరసనగా ఆస్పత్రి వద్దకు చేరుకుని నిరసనకు దిగారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని సంతోషపడాలా.. తన అనుచరులను చంపేస్తున్నారని బాధపడాలో తెలియని పరిస్థితిలో తాను ఉన్నానని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. తన అనుచరుడిని చంపిన నిందితుడు ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున డబ్బులు పంచారని ఆరోపించారు. బీఆర్ఎస్ నేతలకు అడ్డువస్తే భౌతికంగా దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. నిందితుడు తన అనుచరుడిని చంపేస్తానని ముందే హెచ్చరించాడని అన్నారు. అంత హెచ్చరించినా పోలీసులు కనీసం ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు. జరుగుతున్న పరిణామాలను తలుచుకుంటే గుండె తరుక్కుపోతుందని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.ఇదిలా ఉండగా... మారు గంగారెడ్డి హత్యపై ఎమ్మెల్యే సంజయ్ ఆరా తీశారు. జగిత్యాల ఎస్పీకి ఎమ్మెల్యే ఫోన్ చేసి హత్య గురించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలని, హత్యలో ప్రమేయం ఉన్న ఏ ఒక్కరినీ వదలొద్దని ఆదేశాలు జారీ చేశారు. శాంతి భద్రతలకు విఘాతం కల్గించే వారి పట్ల కఠినంగా వ్యవహరించండి అంటూ ఎస్పీకి ఎమ్మెల్యే సంజయ్ ఆదేశించారు.

ఎన్ఐసికి ధరణి

మూడేండ్ల పాటు నిర్వహణ బాధ్యత

పనితీరు బాగుంటే మరో రెండేళ్ల పెంపు

ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర సర్కారు

ఈ నెల 29తో ముగియనున్న ప్రస్తుత సంస్థ గడువు

ఈ నెల 25న సెక్రటేరియట్‌లో జాయింట్ మీటింగ్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతలను కేంద్ర ప్రభుత్వ సంస్థ నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ ఎన్ఐసీకి రాష్ట్ర ప్రభుత్వం అప్పగించింది. ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని వ్యవసాయ భూముల లావాదేవీల అంశాన్ని మూడేండ్ల పాటు నిర్వహించాలని సూచించింది. పనితీరు బాగుంటే మరో రెండేండ్లు పెంచుతామని ఉత్తర్వుల్లో వివరించింది. బీఆర్ఎస్ ప్రభుత్వం 2020 అక్టోబర్ 29న ధరణి పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చింది. నిర్వహణ బాధ్యతను టెర్రా సీఐఎస్ టెక్నాలజీస్ లిమిటెడ్ కంపెనీకి అప్పగించింది. వ్యవసాయ భూముల అమ్మకం, కొనుగోళ్లు అన్నీ ధరని పోర్టల్ ద్వారానే కొనసాగుతున్నాయి. ఈ పోర్టల్‌లో ప్రస్తుతం 35 రకాల మాడ్యుల్స్ అందుబాటులో ఉన్నాయి. ప్రతి సమస్యకు ఇందుకు సంబంధించి రిజిస్ట్రేషన్ ఫీజులను ధరణి పోర్టల్ ఆన్?లైన్?లోనే వసూలవుతున్నాయి. భూ సమస్యల పరిష్కారానికి ఒక్కో అప్లికేషన్‌కు వెయ్యి రూపాయల చొప్పున వసూలు చేస్తున్నారు. ఇప్పటి దాకా మొత్తం సుమారు 40 లక్షల లావాదేవీలు అయినట్లు సమాచారం. ప్రాథమిక సమాచారం నమోదులో జరిగిన అలసత్వం కారణంగా రైతులు అనేక ఇబ్బందులు పడ్డారు. ఎప్పుడో కొనుగోలు చేసి సాగు చేసుకుంటున్న భూములకు, గతంలో అమ్మినవాళ్ల పేర్లు రావడం, కొన్నిచోట్ల పట్టా భూములు ప్రభుత్వ, అసైన్డ్? భూములుగా నమోదవడం గమనార్హం. విస్తీర్ణంలో హెచ్చు, తగ్గులు.. పట్టాభూమి అయినప్పటికీ నిషేధిత జాబితాలో ఉండటం కూడా సమస్యాత్మకంగా మారింది. పేర్లు తప్పుగా నమోదు కావడం, కొందరు భూము లు అసలు ధరణిలోనే నమోదు గాకపోవడం గమనార్హం.ఈ నేపథ్యంలో గ్రామాల్లో భూ వివాదాలు పెరిగిపోయాయి. వాటిని పరిష్కరించేందుకు ధరణి పోర్టల్ ను సమూలంగా ప్రక్షాళన చేస్తామని ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. అధికారంలోకి రాగానే ధరణి ప్రక్షాళన కోసం సబ్ కమిటీ వేసి విచారణ చేపట్టింది. కాంగ్రెస్ సీనియర్ నేత ఎం.కోదండరెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ పీటర్ అడ్వొకేట్ సునీల్, మాజీడిప్యూటీ కలెక్టర్ మధుసూదన్ సహా సీసీఎల్ఏ మెంబర్ కన్వీనర్ ధరణీ కమిటీలో సభ్యులు. ధరణీ సమస్యలు, పరిష్కారాలపై ఈ కమిటీ అధ్యయనం చేసింది. ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతను ఎన్ఐసీకి అప్పగిస్తున్న నేపథ్యంలో ఈ నెల 25న సెక్రటేరియట్ లో జాయింట్ మీటింగ్ నిర్వహించనున్నట్టు ప్రభుత్వం తెలిపింది. ఈ సమావేశానికి ప్రస్తుతం పోర్టల్ నిర్వహిస్తున్న టెర్రా సీఐఎస్ టెక్నాలజీస్ కంపెనీ ప్రతినిధులతో పాటు, నూతనంగా బాధ్యతలు నిర్వర్తించనున్న ఎన్ఐసీ అధికారులు, సాంకేతిక నిపుణులు, తెలంగాణ టెక్నాలజీ సర్వీసెస్ అధికారులు హాజరు కావాలని పేర్కొన్నది. ఆ రోజు ఉదయం 11 గంటలకు సచివాలయంలో గ్రౌండ్ ఫ్లోర్ లోని రూం నంబర్ 22లో ఈ జాయింట్ మీటింగ్ ఉంటుందని వివరించింది. టెరాసిస్ నుంచి ఎన్ఐసీకి అప్పగించడం ద్వారా దాదాపు కోటి రూపాయల నిర్వహణ భారం కూడా తగ్గుతుందని రెవెన్యూ అధికారులు భావిస్తున్నారు. అయితే ధరణి పోర్టల్‌కు చెందిన సాంకేతిక అంశాలను పూర్తి స్థాయిలో ఎన్ఐసీకి బదలాయించనున్నారు. నవంబరు 30వ తేదీ వరకు టెరాసిస్ సంస్థ సిబ్బంది ఎన్ఐసీకి సహకరిస్తారని రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటర్ నవీన్ మిట్టల్ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. మరోవైపు ధరణి పోర్టల్ స్థానంలో భూ మాత పేరుతో పోర్టల్ ఏర్పాటుకు సర్కార్ కసరత్తు చేస్తున్న విషయం తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఏళ్ల తరబడి ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నడుం బిగించింది. ధరణి వైఫల్యాలను అధిగమించే లక్ష్యంతో క్షేత్రస్థాయి అధ్యయానికి శ్రీకారం చుట్టింది. త్వరలో దేశానికే రోల్ మోడల్‌గా ఉండేలా నూతన ఆర్‌వోఆర్ చట్టాన్ని తెచ్చే పనిలో పడింది. ధరణి పోర్టల్‌ను ప్రైవేటు సంస్థ నుంచి ప్రభుత్వ ఎన్ఐసీకి బదలాయింపు పక్రియను సర్కార్ ఇటీవల పూర్తిచేసింది. ఇక పేరు మార్పు మారిస్తే పక్రియ పూర్తవుతుంది. ధరణి పోర్టలల్‌లో ఉన్న పెండింగ్ దరఖాస్తుల స్పెషల్ డ్రైవ్ ద్వారా దాదాపు పరిష్కరించారు. కొత్త చట్టంతో ముడిపడి ఉన్న అంశాలకు సంబంధించిన దరఖాస్తులే మిగిలి పోయినట్లు సంబంధిత వర్గాల సమాచారం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. ధరణి సమస్యలకు చరమగీతం పాడాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. ఈ క్రమంలోనే ధరణి పోర్టల్ సమస్యలపై ప్రత్యేకంగా ఓ కమిటీని ఏర్పాటు చేశారు. ఆ కమిటీ చేత క్షేత్రస్థాయిలో అధ్యయనం చేయించారు. అందులో సేకరించిన విషయాలన్నింటినీ క్రోడీకరించి కొత్త ఆర్‌వోఆర్ చట్టాన్ని తెచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నది. క్షేత్రస్థాయిలో భూ సమస్యల అధ్యయానికి రాష్ట్రంలో రెండు మండలాలను ఎంపిక చేసింది. అందులో ఒకటి నల్లగొండ జిల్లాలోని తిరుమలగిరి మండలం. ఇక రెండోది రంగారెడ్డి జిల్లా యాచారం మండలం. నిర్ణీత కాలంలో భూ సమస్యలను పరిష్కరించి ఇక్కడ వచ్చిన ఫలితాల ద్వారా ఇదే నమూనాను రాష్ట్రమంతటా అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

జీవన్‌రెడ్డి అనుచరుడి హత్య దారుణం

జీవన్‌తో మాట్లాడానన్న పిసిసి చీఫ్ మహేశ్ కుమార్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అనుచరుడి హత్య దారుణమని, అత్యంత విషాదకరమని హత్యపై పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. సొంత అనుచరుడు హత్యకు గురి కావడంతో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మనస్థాపానికి గురి అయ్యారు.. జీవన్ రెడ్డి బాధలో ఉండి అలా మాట్లాడారని తెలిపారు. తాను జీవన్ రెడ్డితో ఫోన్లో మాట్లాడనని.. పోలీసులతో మాట్లాడినట్లు చెప్పారు. హత్య చేసిన నిందితుడు పోలీసులకు లొంగిపోయాడు.. హత్యపై విచారణ చేసి నిందితున్ని కఠినంగా శిక్షించాలని పోలీసులకు చెప్పానన్నారు. సీనియర్ మంత్రిగా శ్రీధర్ బాబు జీవన్ రెడ్డి విషయాన్ని చూసుకుంటారని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మరోవైపు.. కాంగ్రెస్ కార్యకర్త మార గంగారెడ్డి మృతదేహానికి పోస్ట్‌మార్టం పూర్తయింది. అంత్యక్రియల కోసం గంగారెడ్డి మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించారు. ఈ క్రమంలో.. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జాబితాపూర్‌కు వచ్చారు. అనంతరం అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉదయం గంగారెడ్డి దారుణ హత్యకు గురయ్యాడు. సంతోశ్ అనే వ్యక్తి గంగారెడ్డిని కారుతో ఢీకొట్టాడు.. ఆ తర్వాత కత్తితో పొడిచాడు. దీంతో తీవ్రంగా గాయపడ్డ గంగారెడ్డిని స్థానికులు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మరణించాడు. ఈ క్రమంలో.. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనుచరుడు హత్యకు గురి కావడంతో జీవన్ రెడ్డి తీవ్ర మనస్తాపానికి లోనయ్యారని, ఆయన బాధలో ఉండి అలా తన ఆవేదన వ్యక్తం చేశారన్నారు.

విద్యార్థి దశ చాలా కీలకమైనది

- ప్రతి విద్యార్థి చదువు పైన దృష్టి సారించాలి

- కలెక్టర్ హనుమంతు కే. జెండగే

యాదాద్రి భువనగిరి అక్షిత బ్యూరో

విద్యార్థి దశ చాలా కీలకమైనదని, ప్రతి విద్యార్థి చదువు పైన దృష్టి సారించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కే. జెండగే అన్నారు.మంగళవారం రాజపేట మండలం పాముకుంట గ్రామములోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , కాషాగూడెం లోని ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ పాఠశాలలను సందర్శించి పరిసరాలను పరిశీలించారు.పాఠశాల లోని మౌళిక వసతుల ఏర్పాట్లు ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా చేపట్టిన పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. పాఠశాల పరిధిలో నీరు వృధా కాకుండా ఇంకుడు గుంతను ఏర్పాటు చేయాలన్నారు. పరిసర ప్రాంతాలలో ఉన్న పిచ్చి మొక్కలను తీసి వేయాలన్నారు . పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలోని ఆరవ, నాలువ తరగతి చదువుతున్న విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యసాన సామర్థ్యాలను పరీక్షించారు.హిందీ పాఠ్య పుస్తకం లో ని పేరా ని పిల్లలతో చదివించారు. పాఠశాలలో చదువుకునే పిల్లల అందరికి స్కూల్ యూనిఫామ్ అందిచడం జరిగిందా అని అడిగి తెలుసుకున్నారు.మెనూ ప్రకారం మధ్యాహ్నం భోజనం అందించాలన్నారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. మధ్యాహ్న భోజన పథకం కింద విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు మంచి రుచికరమైన ఆహారాన్ని అందించాలని సూచించారు.పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం పెంచాలన్నారు.అనంతరం కాషాగూడెం లోని అంగన్వాడీ సెంటర్ ను సందర్శించి పిల్లల హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించి,బియ్యం, పాల పాకెట్స్, కోడిగుడ్ల నిల్వ లను , పరిశీలించారు. అంగన్ వాడి కేంద్రానికి ప్రతి పిల్లలు తప్పనిసరిగా హాజరయ్యే విధంగా అంగన్వాడీ టీచర్ చూడాలన్నారు.పూర్వ ప్రాథమిక విద్య వర్క్ బుక్ ను పరిశీలించి, చిన్నారుతో ముచ్చటించారు.బాల్య దశ లోనే చిన్నారులకు సులభతరంగా అర్థమయ్యే విధంగా విద్య ను అందించాలన్నారు.పౌష్టిక ఆహారం లోపం ఉన్న విద్యార్థులను గుర్తించి పౌష్టిక ఆహారం అందించాలని తెలిపారు.కేంద్రంలోని పిల్లలకు ఆట, పాటలు నేర్పించాలన్నారు. మంచి విద్యా బుద్ధులు నేర్పించాలని అంగన్వాడీ టీచర్ కు సూచనలు చేశారు. అంగన్ వాడి కేంద్రం లోని బాలింతలకు , గర్భిణీలకు , పౌష్టిక ఆహారం అందిస్తున్నారా కలెక్టర్ అని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దామోదర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారిని నాగవేణి , మండల విద్యాధికారి చందా రమేష్, అంగన్వాడీ టీచర్ కృష్ణవేణి,సిబ్బంది పాల్గొన్నారు.

సీ.ఎం.రిలీఫ్ ఫండ్‌తో ఎంతో మంది పేదలకు లబ్ది

ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

ఎల్బీనగర్ ప్రతినిధి

బాధిత తండ్రి అరవింద్ కి 2,00,000 రూపాయల ఎల్.ఓ.సీ.అందజేస్తున్న ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డి.హస్తినపురం డివిజన్ పరిధిలోని నార్త్ హస్తినపురం నందు నివాసం ఉంటున్న నిర్విక(6 సంవత్సరాలు) గుండెకు సంబంధించిన పలు సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో వారి యొక్క ఆర్థికస్థితులు బాగలేక వారు వారి యొక్క కుటుంబసభ్యులు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డి ని సంప్రదించారు. వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి అట్టి ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది. దానికి గాను వారికి 2,00,000(రెండు లక్షల రూపాయలు) ఎల్.ఓ.సీ.చెక్కు మంజూరు కావడం జరిగింది. ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణకు సీ.యం. సహాయనిధి దోహదపడుతుంది అని అన్నారు. ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిది అండగా ఉంటుంది అని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీనివాస్ నాయక్, భీమ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కేయూ విసి కి శుభాకాంక్షలు తెలిపిన అధ్యాపకులు

వరంగల్, అక్షిత బ్యూరో:

కాకతీయ యూనివర్సిటీ పార్ట్ టైం అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ వై రాంబాబు ఆధ్వర్యంలో కేయూ నూతన వీసీగా నియమితులైన ఆచార్య ప్రతాప్ రెడ్డికి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలను వి సీ ఆచార్య ప్రతాప్ రెడ్డికి వివరించారు. సమస్యల పరిష్కారానికి కేయూ విసి సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యాపకుల సంఘం జనరల్ సెక్రటరీ డాక్టర్ నరేందర్ నాయక్ డాక్టర్ ప్రగతి డాక్టర్ తిరునాహరి శేషు డాక్టర్ ఎర్రబొజ్జు రమేష్ డాక్టర్ ఎన్ శ్రీధర్ పాల్గొన్నారు.

నారాయణ కళాశాల విద్యార్థి మృతి పై సమగ్ర విచారణ జరపాలి

మరిపెడ అక్షిత ప్రతినిధి:-

నారాయణ బాచుపల్లి క్యాంపస్ లోని దిశ అనే ఇంటర్ ఫస్టియర్ విద్యార్థినీ ఉరేసుకొని చనిపోయిందని, దీనిపై సమగ్ర విచారణ జరిపి నారాయణ విద్యాసంస్థల్లో విద్యార్థుల మృతి పై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరపాలని కోరుతూ భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ మానుకోట జిల్లా కమిటీ తెలిపారు.అనంతరం ఆ సంఘ రాష్ట్ర సహాయ కార్యదర్శి వీరబాబు మాట్లాడుతూ కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్యార్థులను యజమాన్యాలు ఫీజుల కోసం ర్యాంకుల కోసం మానసికంగా తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం వలనే విద్యార్థులు ఆత్మహత్య చేసుకొని చనిపోతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం అధికారుల నిర్లక్ష్యం వల్లనే కార్పొరేట్ విద్యాసంస్థలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడడమే కాక తల్లిదండ్రుల చావులకు కూడా విద్యాసంస్థలు కారణమవుతుందని తెలిపారు.

జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం...

జనగామ, అక్షిత ప్రతినిధి:

జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం బాధ్యతలను స్వీకరిస్తూ, ప్రమాణ స్వీకారం చేసింద్రు... సోమవారం స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి వరంగల్ ఎంపీ కడియం కావ్య, స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి హాజరయ్యారు. జిల్లా మార్కెటింగ్ అధికారి కమిటీ ప్రతినిధులతో ప్రమాణం చేయించారు. అధ్యక్షుడు బనుక శివరాజ్యాదవ్ బాధ్యతల స్వీకరించి సంతకం చేశారు. ఉపాధ్యక్షుడు కొల్లూరి నర్సింలు, సభ్యులుగా సభ్యులు–శీలం కొండల్ రెడ్డి, బానోతు బన్సి, నామాల శ్రీనివాస్, బొట్ల నర్సింగరావు, బుట్రెడ్డి శ్రీలతారెడ్డి, మహ్మద్ బాష్మియా, నీలం మోహన్, బండ కుమార్, తోటకూర రమేశ్, గాదె రమేశ్, వనపర్తి శ్రీని వాస్, నాగబండి రవీందర్లు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి శ్రీనివాస్, మార్కెట్ మాజీ ఛైర్మన్ కె.మహేందర్, డిసిసి అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రశాంత్రెడ్డి, వ్యాపార, కార్మిక సంఘాల ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అంతకు ముందు స్థానిక అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించి, చౌరస్తా నుంచి మార్కెట్ యార్డు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.

వర్గ సామాజిక ఐక్యతకు నికరంగా నిలబడి పోరాడేది ఎంసిపిఐ(యు) మాత్రమే

వరంగల్, అక్షిత బ్యూరో:

దేశంలో పెట్రేగిపోతున్న మతోన్మాద దోపిడి విధానాలకు ప్రత్యామ్నాయం మార్క్సిజం అంబేద్కర్ ఆలోచన విధానమే ఏకైక ప్రత్యామ్నాయమని అందుకోసం నికరంగా నిలబడి ముందుకు సాగుతున్న పార్టీ ఎంసిపిఐ(యు) మాత్రమేనని పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి అన్నారు. ఎంసీపీఐ(యు) హన్మకొండజిల్లా కమిటి సమావేశం అలాంకార్ సెంటర్ లో ఉన్న కర్ర రాజీ రెడ్డి ఇంట్లో జిల్లా కమిటీ సభ్యులు యం డి ఉస్మాన్ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా యంసిపిఐ (యు) వ్యవస్థాపకులు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ 16వ వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి రాష్ట్ర కమిటీ సభ్యులు మాస్ సావిత్రి, కర్ర రాజీ రెడ్డి పూలా మాల వేసి నివాళ్ళు అర్పించారు ఈ సందర్భంగా వల్లెపు ఉపేందర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రజాస్వామ్యం ప్రమాదపు అంచుల్లో ఉన్నదని ఒకే దేశం ఒకే ఎన్నిక ఒకే మతం అంటూ భిన్నత్వంలో ఏకత్వాన్ని లౌకిక విలువలను మంటగల్పుతున్నారని రాజ్యాంగంలో సామాజిక తరుగుతులకు అంబేద్కర్ కల్పించిన హక్కులను అమలు చేయకుండానే అడ్డుకుంటున్నారని అంబేద్కర్ ఆలోచన విధానాలను వంట కలుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు గోనే కుమారస్వామి, జిల్లా కార్యదర్శి ఎన్ రెడీ హంస రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి నిలా రవీందర్, కార్యదర్శి వర్గ సభ్యులు గడ్డం నాగార్జున,చీపురు ఒదయ్య, కమిటి సభ్యులు యం డి ఉస్మాన్ తదితరులు ఉన్నారు. పాల్గొన్నారు.

టీఎన్జిఓ ఫోరం జిల్లా సంయుక్త కార్యదర్శిగా గాయత్రి

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

తెలంగాణ నాన్ గెజిటెడ్ పంచాయతీ కార్యదర్శుల ఫోరం సంయుక్త కార్యదర్శిగా మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామపంచాయతీ కార్యదర్శిగా సోమిడి గాయత్రి, కార్యనిర్వహక కార్యదర్శిగా ఉట్లపల్లి కార్యదర్శి పి. యాదగిరిని నియమిస్తూ ఫోరం ఉపాధ్యక్షుడు, ఎన్నికల అధికారి కె. దశరథ ఆదేశాలు జారీ చేశారు. వీరు ఆయా పదవుల్లో 3 ఏళ్లపాటు కొనసాగుతారని తెలిపారు. వారి ఎన్నిక పట్ల పలువురు కార్యదర్శులు హర్షం ప్రకటించారు. కార్యదర్శుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని వారు అన్నారు.

పదేళ్లలో ఒక్క డీఎస్సీ నిర్వహించని బీఆర్ఎస్ కు కాంగ్రెస్ ను విమర్శించే నైతిక హక్కు లేదు....!

ఎమ్మెల్యే కడియం శ్రీహరి....!!!!

జనగామ డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి...!!!!

జనగామ, అక్షిత ప్రతినిధి:

జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి.... మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి , వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డిలు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, వైస్ చైర్మన్ కొల్లూరి నరసింహులు మార్కెట్ డైరెక్టర్ లను శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించి వారిని అభినందించారు.అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి, డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి లు మాట్లాడుతూ.....జనగామ జిల్లాకు దేవాదుల ప్రాజెక్టు వరప్రదాయని అని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి స్పష్టం చేసారు. దేవాదుల ప్రాజెక్టుతో జనగామ జిల్లా రూపు రేఖలు మార్చించిందని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనే అత్యధిక ధాన్యం దిగుబడి జనగామ జిల్లాలోనే జరుగుతుందని అది దేవాదుల ప్రాజెక్టు వల్లే సాధ్యం మైందన్నారు. కాంగ్రెస్ పార్టీ పాటిష్టానికి, జనగామ జిల్లా అభివృద్ధికి నా పూర్తి సహాయ సహకారాలు ఉంటాయన్నారు. గత పాలనలో అభివృద్ధిని పక్కన పెట్టి కమిషన్లకు కక్కుర్తి పద్దారని విమర్శించారు. రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని, కాంగ్రెస్ పార్టీని పాటిష్టం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

ప్రతిపక్షాల పై ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఫైర్....

బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు అమాయకులైన విద్యార్థులను, నిరుద్యోగులను అడ్డు పెట్టుకుని అనవసరమైన ఆందోళనలు చేస్తూ వారిని పెడదారి పట్టిస్తున్నారని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆగ్రహంవ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ పైన, సీఎం రేవంత్ రెడ్డి పై బీజేపీ, బీఆర్ ఎస్ ముప్పేట దాడి చేయడం సరికాదని అన్నారు. 10 ఏండ్లు అధికారంలో ఉన్న బీ ఆర్ ఎస్ ఏ ఒక్క గ్రూప్1, డిఎస్సి నిర్వహించకుండా ఇప్పుడు కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. బీఆర్ ఎస్ లో హరీష్ రావు, కేటీఆర్ మధ్యలో పోటీ ఏర్పడిందన్నారు. పేపర్లలో, టివి ఛానల్ లో పోటీ పడిమరి పెయిడ్ ఆర్టికల్స్, రాయించుకుంటున్నారని అన్నారు. ఒకరిని చూసి ఒకరు ఆందోళనలు చేస్తున్నారని విమర్శించారు. 10ఏళ్లలో కల్వకుంట్ల కుటుంబం తెలంగాణను దోచుకున్నారు. 2014లో కేసీఆర్ కుటుంబం ఆస్తులు ఎన్ని.... ఈ రోజు మీ ఆస్తులు ఎన్ని బయట పెట్టాలి. మీరు నిజాయితీ పరులు అయితే.... తెలంగాణ ప్రజల మీద మీకు ప్రేమ ఉంటే వెంటనే ఆస్తుల వివరాలను బయట పెట్టాలని డిమాండ్ చేసారు.బీజేపీకి ఏ హక్కుఉందని మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే కడియం శ్రీహరి మండి పడ్డారు. బండి సంజయ్ ఒక కేంద్ర మంత్రి అనే విషయం మర్చిపోయి రోడ్డు పై కూర్చొని ధర్నా చేయడానికి సిగ్గుండాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు అన్నారు కనీసం 2లక్షల ఉద్యోగాయాలు కూడా ప్రకటించ లేదన్నారు. బీజేపీ నాయకులు ఒకరు హైడ్రా ను సమర్థిస్తే, మరొకరు విమర్శిస్తున్నారని, ఒకరు మూసి ప్రక్షాళన చేయాలంటూ మరొకరు వద్దంటూ మాట్లాడడం వారిలో వారికి క్లారిటీ లేదని ఎద్దేవాచేశారు. ఏ ఒక్క ప్రాజెక్టును తెలంగాణకు తీసుకురాలేని నాయకులు ఏ ముఖం పెట్టుకొని మాట్లాడుతున్నారంటూ ఎమ్మెల్యే మండి పడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు స్పష్టం చేశారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

సంపాదకీయం...

పేదరికాన్ని గణించడం ఇలానా



'పేదరికం' అని వాళ్ళు పరిగణించేదానిని అంచనా కట్టే పనిలో అనేక అంతర్జాతీయ సంస్థలు ఇప్పుడు మునిగివున్నాయి. కొంత కాలం వరకూ ఈ పని ప్రపంచ బ్యాంక్ చూసేది. ఇప్పుడు ఐరాస అభివృద్ధి ప్రాజెక్టు, హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇనీషియేటివ్ అనే ఆక్స్‌ఫర్డ్ సంస్థ ఆ పనిలో ఉన్నాయి. ఇవేవీ వాస్తవంగా పేదరికాన్ని అంచనా కట్టే లక్ష్యంతో లేవు. నయా ఉదారవాదాన్ని అందంగా చిత్రించే పనిలో ఉన్నాయి. "కడు పేదరికం" అంటే 2011 నాటి డాలర్ కొనుగోలుశక్తి ప్రాతిపదికన రోజుకు 1.90 డాలర్లు తలసరి వినియోగం కన్నా హీన స్థాయిలో ఉండడం. అంటే తలసరి రోజుకు దాదాపు రూ.53 ఖర్చు చేయగలిగే పరిస్థితి ఉంటే అది 'కడు పేదరికం' స్థాయికి ఎగువన ఉన్నట్టే. ప్రపంచబ్యాంక్ అంచనా ప్రకారం 1990 దశాబ్దం చివరి భాగంలో ఈ స్థాయి కన్నా దిగువన సుమారు 30 శాతం ప్రపంచ జనాభా ఉండేవారు. 2022 నాటికి ఆ స్థాయికి దిగువన కేవలం 10 శాతం కన్నా కూడా తక్కువే ఉన్నారని ప్రపంచబ్యాంక్ తెలిపింది. అంటే నయా ఉదారవాద విధానాల అమలు తర్వాత కోట్లాదిమంది ప్రపంచ జనాభా కడు పేదరిక స్థాయి నుండి బైట పడ్డారు అన్నది ప్రపంచబ్యాంక్ చెప్పదలచుకుంది. ఇది పూర్తిగా లోపభూయిష్టమైన అంచనా. ఎలాగో ఇప్పుడు చూద్దాం.ప్రపంచబ్యాంక్ అంచనా కట్టే పద్ధతిలో మూడు పొరపాట్లు ఉన్నాయి. మొదటిది: ఒక వ్యక్తి దగ్గర ఉన్న సంపద పెరిగిందా, తరిగిందా అన్నది ప్రపంచబ్యాంక్ లెక్కలోకి తీసుకోకుండా కేవలం ఆ వ్యక్తి ఆదాయం పరిస్థితిని మాత్రమే పరిగణనలోకి తీసుకుంటుంది. రెండవది: ఒక వ్యక్తి ఆదాయాన్ని అంచనా కట్టడానికి ఆ వ్యక్తి చేసే వ్యయాన్ని ప్రాతిపదికగా తీసుకుంటుంది. మూడవది: వాస్తవ వ్యయాన్ని అంచనా కట్టడానికి అది ధరల సూచికను ప్రాతిపదికగా తీసుకుంటుంది. ఈ ధరల సూచిక వాస్తవ జీవన వ్యయాన్ని సక్రమంగా ప్రతిబింబించడం లేదని అందరికీ తెలుసు. ఈ మూడు పొరపాట్ల ఫలితంగా వచ్చే నిర్ధారణలు చాలా పెద్ద పొరపాటు అంచనాలకు దారి తీస్తాయి. ఇప్పుడు ఒక్కొక్క అంశాన్నీ చూద్దాం.ఒక వ్యక్తి ఆర్థిక స్థాయిలో వచ్చిన మార్పులను పరిశీలించడానికి ఆ వ్యక్తికి వస్తూన్న ఆదాయాన్ని, ఆ వ్యక్తి వద్దనున్న సంపదలో పెరుగుదల లేదా తరుగుదలను– ఈ రెండింటినీ లెక్కలోకి తీసుకోవాలి.ఉదాహరణకు: ఒక వ్యక్తికి ఏడాది క్రితం ఎంత ఆదాయం వస్తోందో. ఇప్పుడూ అంతే ఆదాయం వస్తోందనుకోండి. కాని ఇదే ఏడాది కాలంలో ఆవ్యక్తి దగ్గరున్న సంపద కాస్తా హరించుకు పోయిందనుకోండి. అటువంటి వ్యక్తి ఆదాయంలో ఏ మార్పూ లేదు కనుక ఆర్థిక స్థాయిలోనూ ఏ మార్పూ లేదని మనం చెప్పగలమా? ఉన్న సంపద కాస్తా హరించుకుపోయినప్పుడు ఆ వ్యక్తి మరింత పేదరికంలోకి జారిపోయినట్టు కాదా? కాని ప్రపంచబ్యాంక్ పద్ధతిలో ఆ వ్యక్తి సంపద పరిస్థితి ఏమార్పులకు లోనైంది అన్న అంశం పరిశీలనలోనే ఉండదు. నయా ఉదారవాద విధానాలు అంటేనే సంపదను కొల్లగొట్టి పోగేసుకోవడం. అంటే చాలామంది వ్యక్తులను వారి వారి సంపదకు దూరం చేసి దానిని స్వాహా చేయడం. ఇటువంటి విధానాలను ఒకపక్క అమలు చేస్తూ మరొకపక్క కోట్లాది మంది పేదరికం లోంచి బైట పడ్డారని చెప్పుకోవడం అవహేళన చేయడమే.రెండవది: ఆదాయాన్ని లెక్కించడంలో కూడా వాస్తవ ఆదాయాన్ని లెక్కించకపోవడం. భారతదేశంతో సహా చాలా దేశాల్లో వ్యక్తుల వాస్తవ ఆదాయాలకు సంబంధించిన వివరాలు లేవు. ఆదాయం అంటే ఏ యే అంశాలను పరిశీలించాలి అన్నదే ఒక సంక్లిష్టమైన విషయం. అందుచేత వ్యయాన్ని పరిగణనలోకి తీసుకోవడం పరిపాటి అయింది. వ్యయానికి సంబంధించి లెక్కలు లభిస్తున్నాయి గనుక దానినే ప్రాతిపదికగా తీసుకుని వ్యక్తుల ఆదాయాలను లెక్కించడం జరుగుతోంది.వ్యయాన్ని బట్టి ఆదాయం లెక్కించాలనుకున్నప్పుడు ఆ వ్యక్తి సంపద లో వచ్చిన మార్పులను పరిశీలించకపోవడం ఏమాత్రమూ క్షంతవ్యం కాదు. ఎందుకంటే ఒక వ్యక్తి ఆదాయం పడిపోయినా, ఆ వ్యక్తి తన వద్దనున్న ఇతర సంపదను అమ్ముకుని ఆ సొమ్ముతో గతంలో మాదిరిగానే తన వ్యయాన్ని కొనసాగించవచ్చు. వాస్తవానికి ఆ వ్యక్తి పేదరికం పెరిగింది అని నిర్ధారించాలి. కాని వ్యయం స్థాయి యథాతథంగా నిలబడింది గనుక ఆ వ్యక్తి పేదరికం పెరగలేదు అని నిర్ధారించడం అర్ధరహితం కాదా ?మూడవది: వ్యయాన్ని లెక్కించినప్పుడు కూడా వాస్తవ వ్యయం ఎంతో నిర్ధారించడానికి ఆ వ్యయాన్ని ధరల సూచీతో పోల్చి సరి చేస్తారు. ఈ ధరల సూచీ వాస్తవ ధరల పెరుగుదలను ప్రతిబింబించదు. ప్రజలకు గల సాధారణ అవసరాలను బట్టి కొన్ని వస్తువులను మాత్రం లెక్కలోకి తీసుకుని వాటి ధరల్లో వచ్చే మార్పులను మార్కెట్ సర్వే ద్వారా నిర్ధారిస్తారు. దానిని బట్టి ధరల సూచీ లో మార్పులను నిర్ధారిస్తారు. ఐతే, ఎప్పటినుంచి పెరుగుదలను పరిశీలించాలి అన్నదానికి ఒక సంవత్సరాన్ని ప్రాతిపదికగా తీసుకుంటారు (ఉదా: 1960, 1982, 2011–ఈ సంవత్సరాలను బేస్ సంవత్సరాలుగా తీసుకుని వివిధ ధరల సూచికలు రూపొందుతాయి). అయితే, అప్పటికీ, ఇప్పటికీ అవే సరుకులను అదే ప్రాధాన్యతతో ప్రజలు ఉపయోగించరు. వినియోగంలో వచ్చే మార్పులను ఈ ధరల సూచీ పరిగణనలోకి తీసుకోదు. అదే మాదిరిగా బేస్ సంవత్సరం నాడు లభించిన సరుకులు ఇప్పుడు లభించవు కూడా. ఈ మార్పులను ధరల సూచీ లెక్కలోకి తీసుకోదు.ఉదాహరణకి: నయా ఉదారవాద విధానాలు వచ్చాక చాలా సేవలు ప్రైవేటుపరం అయ్యాయి. ముఖ్యంగా విద్య, వైద్యం. ఇవి అంతకు మునుపు ప్రభుత్వ వ్యవస్థ ద్వారా అందేవి. ఇప్పుడు వాటి ఖరీదు విపరీతంగా పెరిగిపోయింది. వాటిని వినియోగించడం ప్రజలకు అనివార్యం. కాని ధరల సూచీ ఈ రెండింటినీ ఇప్పటికీ ఉచితంగానే లభిస్తున్నవిగా పరిగణిస్తుంది.

బుల్‌డోజర్ కూల్చివేతలపై మరోమారు సుప్రం ఆగ్రహం

అక్రమ నిర్మాణాలు అయితే అభ్యంతరం లేదని వ్యాఖ్య

న్యూఢిల్లీ,

ఉత్తర్ ప్రదేశ్ బహ్రైచ్ జిల్లాలో ఇటీవల దుర్గా నిమజ్జనం సమయంలో అల్లర్లు చెలరేగాయి. ఈ అల్లర్లలో 22 ఏళ్ల యువకుడు రామ్ గోపాల్ మిశ్రాను వేరే వర్గం వ్యక్తులు కాల్చి చంపారు. ఈ ఘటనలో పోలీసులు మహ్మద్ ఫహీన్, మహ్మద్ సర్ఫరాజ్, అబ్దుల్ హమీద్, మహ్మద్ తలీమ్ అలియాస్ సబ్లూ మరియు మహ్మద్ అఫ్జల్‌ని అరెస్ట్ చేశారు. నేపాల్ పారిపోతున్న సమయంలో మహ్మద్ తలీమ్, మహ్మద్ సర్ఫరాజ్‌లను పోలీసులు ఎన్‌కౌంటర్ చేసి పట్టుకున్నారు. అయితే, ఈ కేసు తర్వాత ఉత్తర్ ప్రదేశ్ సర్కార్ నిందితుల ఇళ్లపై బుల్డోజర్ యాక్షన్‌కి దిగింది. నిందితుల కుటుంబాలకు ప్రభుత్వం ఇళ్లను కూల్చివేస్తున్నట్లుగా నోటీసులు ఇచ్చింది. అయితే, తాజాగా సుప్రీంకోర్టు కూల్చివేత నోటీసులను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారించింది. ప్రభుత్వానికి పరోక్షంగా హెచ్చరికలు జారీ చేసింది. వారు మా ఆర్డర్‌ను ఉల్లంఘించే రిస్క్ తీసుకోవాలనుకుంటే, అది వారి ఇష్టం' అని జస్టిస్ గవాయ్ అన్నారు. అయితే, నిర్మాణాలు చట్టవిరుద్ధమైతే తాము జోక్యం చేసుకోబోమని 'బుల్డోజర్ జస్టిస్'కేసులో తమ ఉత్తర్వులు పేర్కొన్నట్లు కోర్టు తెలిపింది. బుధవారం జరిగే తదుపరి విచారణకు ముందు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ఉత్తర్ ప్రదేశ్ సర్కార్‌ని కోరింది. పిటిషనర్ల తరుపున సీనియర్ న్యాయవాది సియు సింగ్ వాదించారు. అక్టోబర్ 13న హింసాకాండ జరిగిన తర్వాత స్థానిక అధికారులు కూల్చివేత నోటీసులు ఇచ్చి మూడు రోజుల్లో సమాధానం ఇవ్వాలని కోరారు. అంతకుముందు, అలహాబాద్ హైకోర్టు కూల్చివేత నోటీసులకు రిప్లై దాఖలు చేయడానికి గడువును 15 రోజులకు పొడిగించింది, ప్రతిస్పందనలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర అధికారులను ఆదేశించింది. రేపటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోబోమని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ కేఎం నటరాజ్ కోర్టుకు హామీ ఇచ్చారు.

శ్రీశైలం నాలుగు గేట్లు ఎత్తివేత

శ్రీశైలం, అక్షిత ప్రతినిధి..

శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. దీంతో అధికారులు జలాశయం 4 గేట్లు 10 అడుగులు మేర ఎత్తివేసి నీటిని దిగువకు విడుదల చేశారు. ప్రస్తుతం జలాశయం ఇన్ ఎ÷–లో 1,60,146 క్యూసెక్కులు, ఔట్ ఎ÷–లో 1,77,040 క్యూసెక్కులుగా ఉంది. అలాగే పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం నీటిమట్టం 884.20 అడుగులకు చేరింది. దాంతో పాటు పూర్తిస్థాయి నీటి నిల్వ 215.8070 టీఎంసీలకు గాను ప్రస్తుతం 210.9946 టీఎంసీలుగా కొనసాగుతోంది. అటు కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది.

రోడ్డు ప్రమాదాలు నివారించాలి

GOVERNMENT OF TELANGANA
AND BUILDINGS DEPARTMENT
ROAD SAFETY MEETING
NALGONDA

కలెక్టర్ నారాయణ రెడ్డి

నల్గొండ, అక్షిత ప్రతినిధి :

రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా నివారించగలిగితే మనుషుల ప్రాణాలు రక్షించడమే కాకుండా, కుటుంబాలను నిలబెట్టిన వారమవుతామని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా స్థాయి రోడ్డు భద్రత సమావేశం నిర్వహించారు.జాతీయ,రాష్ట్ర రహదారులు, అలాగే ఇతర రహదారులపై ప్రమాదాలు సంభవించేందుకు ఆస్కారం ఉన్న ప్రాంతాలను పోలీసు , ఇంజనీరింగ్ అధికారుల సంయుక్త బృందాలు తనిఖీ చేసి సమర్పించిన నివేదిక ఆధారంగా, ప్రత్యేకించి పోలీసు అధికారుల సూచనలను మేరకు సంబంధిత శాఖలు తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. వర్షాల వల్ల గుంతలు పడిన అన్ని రహదారులను వెంటనే మరమ్మతులు చేయించాలని, అలాగే రహదారుల మలుపుల వద్ద ముళ్ళపొదలు, చెట్ల కొమ్మల వల్ల ప్రమాదాలు సంభవించేందుకు ఆస్కారం ఉన్న వాటిని గుర్తించి తొలగించాలని కలెక్టర్ సూచించారు. అలాగే జాతీయ రహదారులపై అనధికారిక రోడ్డు క్రాసింగ్ లను మూసివేయాలని, రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే గ్రామాలలో రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు షెడ్యూల్ తయారు చేయాలని, పోలీస్ కళాజాత, డిపిఆర్ఓ కళాజాత ద్వారా ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని ,కళాజాత తో పాటు, మెడికల్ బృందం ,పోలీస్, రెవెన్యూ ఇతర బృందాలతో గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులపై తోపాటు, ఇతర రహదారులపై జరిగే రోడ్డు ప్రమాదాలపై సైతం రహదారుల అసిస్టెంట్ ఇంజనీర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు కలిసి పనిచేయాలన్నారు .15 రోజుల్లో వర్షాల కారణంగా దెబ్బతిన్న ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ రోడ్ల గుంతలు పూడ్చడం,ముళ్ళపోదలు ,చెట్ల కొమ్మలు తొలగించడం పూర్తి చేయాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆర్అండ్ బి,పంచాయతీరాజ్ ,జాతీయ రహదారుల ఇంజనీరింగ్ అధికారులతో అన్ని రహదారులపై తనిఖీ నిర్వహించి ప్రమాదాలు సంభవించేందుకు ఆస్కారం ఉన్న ప్రాంతాలను గుర్తించడం జరిగిందని, అంతేగాక గుర్తించిన ప్రదేశాలలో స్థానిక ప్రజాప్రతినిధులు, సబ్ ఇన్స్పెక్టర్లు సహకారంతో స్పీడ్ బ్రేకర్లు, లైట్లు, స్టాపర్స్, రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, వీటన్నిటిని ఏర్పాటు చేసిన తర్వాత ప్రమాదాల సంఖ్య తగ్గిందని తెలిపారు. తనతోపాటు, అడిషనల్ ఎస్పీ డిఎస్పీలు ప్రమాదాలు ఎక్కువగా సంభవించేందుకు అవకాశమున్న మండలాలను దత్తత తీసుకొని పనిచేస్తున్నామని, ఇక్కడ మంచి ఫలితాలు వచ్చినందున మరో ఐదు మండలాలను ఎంపిక చేసుకొని పనిచేయడం జరుగుతుందని, రానున్న రెండేళ్లలో జిల్లా మొత్తం కవర్ చేయడం ద్వారా బ్లాక్ స్పాట్స్ లో ప్రమాదాలను నివారించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. ఆర్ అండ్ బి ,పంచాయతీరాజ్, ఇతర శాఖల ఇంజనీరింగ్ అధికారులు రోడ్లపై ముళ్లపోదలు ,చెట్ల కొమ్మల వల్ల ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉన్నవి గుర్తించి వాటిని తొలగించాలని, అలాగే అవసరమైన చోట వెలుతురు ఉండేలా స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని, ప్రమాదాలు సంభవించినప్పుడు తక్షణమే చికిత్స అందించి ప్రాణాలు కాపాడేందుకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని, రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా అవగాహన, ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.ఆర్ అండ్ బి ఎస్ ఈ సత్యనారాయణ రెడ్డి, ఆర్డీవో లావణ్య, పోలీసు అధికారులు, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, జాతీయ రహదారుల సంస్థ ఇంజనీరింగ్ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.కాగా పోలీస్, రహదారుల ఇంజనీరింగ్ అధికారులు సంయుక్త తనిఖీల సందర్భంగా గుర్తించిన బ్లాక్ స్పాట్స్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించడం జరిగింది.

బుల్‌డోజర్లుకు అడ్డంగా నిలబడతా

బీఆర్ఎస్ నేతలవి తప్పుడు ఆరోపణలు

అంబర్‌పేటలో పర్యటించిన ఎంపి రఘునందన్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి..

:ప్రజలను తప్పుదోవ పట్టించి ఇబ్బందులకు గురి చేయడమే బీఆర్ఎస్ పార్టీ నాయకుల పని అని బిజెపి నేత, మెదక్ ఎంపి రఘునందన్ రావు ఆరోపించారు. అంబర్‌పేట మూసీ పరివాహక ప్రాంతంలో బీజేపీ నేతలతో కలిసి ఎంపీ రఘునందన్ రావు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను హైడ్రాకు మద్దతు చేశానని బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం చేశారని అన్నారు. హైడ్రా మూసీ పరివాహక ప్రాంతం ఒకటేనా అనే విషయాన్ని ముందుగా బీఆర్ఎస్ నేతలు చెప్పాలని కోరారు. మూసీ పరివాహక ప్రాంత బాధితులకు బీజేపీ అండగా ఉంటుంది.. బుల్‌డోజర్‌కు తాము అడ్డంగా నిలబడతామని అన్నారు. మూసీ పరివాహక ప్రాంతంలో మూడు గంటలు కాదు ఆరు గంటలు ఉంటామని రఘునందన్ రావు తెలిపారు. గోల్నాక డివిజన్లోని మూసీ పరివాహక ప్రాంత ప్రజలకు విశ్వాసం కల్పిస్తున్నాం.. ఎన్ని విభాగాల అధికారులు వచ్చి మార్కులు వేసిన మీకు అండగా నిలుస్తాం.. చివరి శ్వాస వరకు బీజేపీ కార్యకర్తలు, నాయకులు పేద ప్రజలకు అండగా ఉంటారని రఘునందన్ పేర్కొన్నారు. రెండు రోజులపాటు మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలను కలుస్తాం.. చివరి శ్వాస వరకు మీకు మేము అండగా ఉంటామని ఎంపీ రఘునందన్ చెప్పారు. రాజకీయాలపై మాట్లాడి బురదలు చల్లుకోవడం కాకుండా.. చాతనైతే పేద ప్రజలకు అండగా ఉందాం అని అన్నారు.

సూర్యాపేట జిల్లా బాలాజీ నగర్ కాకతీయ స్కూల్ పక్కన దొంగతనం

సూర్యాపేట అక్షిత బ్యూరో

సూర్యాపేట జిల్లా కేంద్రంలో 60 వేల రూపాయలు శ్రీరామ నగర్ ఐదు తులాల బంగారం, మరో ఇంటి లో రూ.6 వేల నగదు స్వాహా ఒకే రోజు మూడు ఇండ్లలో దొంగతనం జరిగింది. సూర్యాపేట జిల్లా బాలాజీ నగర్ లో ఒకే రోజు మూడు ఇంట్లో దొంగతనం జరిగింది. కిరాణం షాపులో మరో రెండు ఇండ్లలో చోరీ జరిగింది. దొంగలు ఇంటి తాళాలు, బీరువా తాళాలు పగులగొట్టి రెండు తులాల బంగారు ఆభరణాలు, రూ.60 వేల నగదు అపహరించుకుపోయారు. కుటుంబ సభ్యులు ఇంటికి చేరుకోవడంతో అసలు విషయం తెలిసింది. దీంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలంలో పరిశీలించడం జరిగింది దొంగతనం జరగడంతో ఒక్కసారిగా కాలనీవాసులు ఉలిక్కిపడుతున్నారు. సందర్భంగా బాలాజీ నగర్ శ్రీరామ్ నగర్ ప్రజలు జాగ్రత్తగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. విలువైన బంగారు నగలు, నగదు ఇంట్లో కాకుండా బ్యాంకు లాకర్?లలో ఏర్పాటు చేసుకోవాలని సూచిస్తున్నారు.

చెన్నమనేని పౌరసత్వంపై ముగిసిన విచారణ

నేటికి తీర్పు రిజర్వ్ చేసిన ధర్మాసనం

హైదరాబాద్, **అక్షిత ప్రతినిధి..**

భారాస నేత, వేములవాడ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ పౌరసత్వ వివాదంపై తీర్పు బుధవారానికి వాయిదా పడింది. చెన్నమనేని రమేశ్‌కు జర్మనీ పౌరసత్వం ఉన్నప్పటికీ తప్పుడు పత్రాలతో భారత పౌరసత్వం పొందారని కాంగ్రెస్ నేత, వేములవాడ ప్రస్తుత ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గతంలో కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ జరిపిన కేంద్ర ప్రభుత్వం 2017లో రమేశ్ భారత పౌరసత్వాన్ని రద్దు చేసింది. దీంతో ఆయన హైకోర్టును ఆశ్రయించగా.. మరోసారి పరిశీలించాలని న్యాయస్థానం ఆదేశించింది. ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు పునఃపరిశీలించిన కేంద్రం.. తమ నిర్ణయం సరైందేనంటూ రమేశ్ పౌరసత్వాన్ని రద్దు చేస్తున్నట్టు పునరుద్ఘాటించింది. దీంతో రమేశ్ మళ్లీ హైకోర్టును ఆశ్రయించగా.. కేంద్రం ఇచ్చిన ఉత్తర్వులపై స్టే ఇచ్చింది. సుదీర్ఘంగా పూర్తిస్థాయి వాదనలు విని తీర్పు రిజర్వు చేసింది. జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి ధర్మాసనం ఇవాళ వెల్లడించాల్సిన తీర్పును రేపటికి వాయిదా వేసింది.

ఆట

న్యూజిలాండ్ బౌలర్లకి తిప్పలే..

అక్షిత ప్రతినిధి

న్యూజిలాండ్‌తో రెండో టెస్టు ముంగిట భారత్ జట్టుకి గుడ్‌న్యూస్ వచ్చింది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో గత ఆదివారం ముగిసిన తొలి టెస్టులో గాయపడిన వికెట్ కీపర్ రిషబ్ పంత్ ఫిట్‌నెస్ సాధించాడు. దాంతో అక్టోబరు 24 (గురువారం) నుంచి పుణెలో జరిగే రెండో టెస్టులో పంత్ ఆడటానికి లైన్ క్లియర్ అయ్యింది. బెంగళూరు టెస్టులో స్పిన్నర్ రవీంద్ర జడేజా విసిరిన ఓ బంతి అనూహ్యంగా బౌన్స్ అయ్యి వేగంగా వెళ్లి రిషబ్ పంత్ కాలికి తాకింది. ఆ ప్లేస్‌లోనే గత ఏడాది రిషబ్ పంత్‌కి సర్జరీ జరిగి ఉండటంతో.. బంతి తాకగానే నొప్పితో పంత్ మైదానంలోనే నొప్పితో విలవిలలాడిపోయాడు. భారత్ జట్టు ఫిజియో వచ్చి సపర్యల తర్వాత మైదానం నుంచి పంత్‌ను నెమ్మదిగా వెలుపలికి తీసుకెళ్లాడు. ఆ తర్వాత పంత్ కీపింగ్‌కి కూడా దూరమవగా.. అతని స్థానంలో ధృవ్ జురెల్ వికెట్ కీపర్‌గా రెండు ఇన్నింగ్స్‌ల్లో చేశాడు. బెంగళూరు టెస్టులో గాయపడిన రిషబ్ పంత్ పుణె టెస్టుకు ఫిట్‌గా ఉన్నాడనే వార్త వెలుగులోకి వచ్చింది. బెంగళూరు టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో 20 పరుగులు చేసిన రిషబ్ పంత్.. రెండో ఇన్నింగ్స్‌లో 105 బంతుల్లో 99 పరుగులు చేశాడు. కానీ.. బ్యాటింగ్ సమయంలో పంత్ అంత సౌకర్యంగా క్రీజులో కదులుతూ కనిపించలేదు. సింగిల్స్, డబుల్స్ తీయడం కంటే ఫోర్లు, సిక్సర్లు కొట్టడంపైనే ఎక్కువగా ఫోకస్ పెట్టాడు. ఆ ఇన్నింగ్స్‌లో పంత్ 9 ఫోర్లు, 5 సిక్సర్లు కొట్టాడు. అంటే.. అతను చేసిన 99 పరుగుల్లో 66 పరుగులు బౌండరీల రూపంలోనే వచ్చాయన్నమాట. పుణె టెస్టులో రిషబ్ పంత్ ఆడితే మరోసారి న్యూజిలాండ్ బౌలర్లకి చుక్కలు తప్పవు. బెంగళూరు టెస్టులో సెంచరీ చేజారిన తర్వాత చాలా బాధపడుతూ కనిపించిన పంత్.. పుణె టెస్టులో మరింత కసిగా ఆడే అవకాశం ఉంది. ఇటీవల బంగ్లాదేశ్‌తో ముగిసిన టెస్టు సిరీస్‌లో సెంచరీ బాది ఫామ్ అందుకున్న పంత్.. పుణె టెస్టులోనూ కొనసాగిస్తే న్యూజిలాండ్ బౌలర్లకి తిప్పలే. భారత్, న్యూజిలాండ్ మధ్య పుణె వేదికగా గురువారం ఉదయం 9 గంటలకి మ్యాచ్ ప్రారంభంకానుంది. పంత్ ఫిట్‌నెస్ సాధించడంతో ధృవ్ జురెల్ మరోసారి రిజర్వ్ బెంచ్‌కే పరిమితమయ్యే అవకాశం ఉంది.

దూకుడు ఇన్నింగ్స్‌తో అభిషేక్ అదరగొట్టాడు

అక్షిత ప్రతినిధి :

పురుషుల టీ20 ఎమర్జింగ్ టీమ్ ఆసియా కప్ 2024 రెండో మ్యాచ్‌లో భారత్ 7 వికెట్ల తేడాతో యూఏఈపై విజయం సాధించింది. భారత ఓపెనర్ అభిషేక్ శర్మ తుఫాను బ్యాటింగ్, రసిక్ సలామ్ అద్భుత బౌలింగ్‌తో భారత్ విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో 107 పరుగులకే ఆలౌటైన యూఏఈ.. అనంతరం లక్ష్య చేధనలో భారత్ 10.5 ఓవర్లలో 108 పరుగుల విజయ లక్ష్యాన్ని చేధించింది. భారత్ బ్యాటింగ్‌లో టీమ్‌ఇండియా ఓపెనర్ బ్యాట్స్‌మెన్ అభిషేక్ శర్మ.. క్రీజులోకి వచ్చిన వెంటనే దూకుడు బ్యాటింగ్ చేశాడు. దీంతో.. అభిషేక్ శర్మ కేవలం 20 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. జట్టు త్వరగా గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. అంతేకాకుండా.. జట్టు నెట్ రన్ రేట్ కూడా మెరుగుపడింది. దీంతో.. దూకుడు ఇన్నింగ్స్‌తో అభిషేక్ ఆంద్రీ రస్సెల్, ట్రావిస్ హెడ్ వంటి డేంజరస్ బ్యాటర్లను అధిగమించాడు. ఆంద్రీ రస్సెల్, ట్రావిస్ హెడ్ ఇద్దరూ ప్రపంచంలోని అత్యంత ప్రమాదకరమైన బ్యాట్స్‌మెన్లు. అయితే అభిషేక్ శర్మ బ్యాటింగ్ చేసే విధానం, వారిద్దరి కంటే ప్రమాదకరంగా కనిపిస్తున్నాడు. యూఏఈపై ఈ ఇన్నింగ్స్ తర్వాత.. అభిషేక్ రస్సెల్, హెడ్ వంటి బ్యాట్స్‌మెన్‌లను అధిగమించాడు. తాజాగా.. అత్యధిక స్ట్రైక్ రేట్‌తో పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్‌గా అభిషేక్ నిలిచాడు. ఇప్పటివరకు అభిషేక్ 623 పరుగులు చేశాడు. ఇందులో అతని స్ట్రైక్ రేట్ 197.0 ఉంది. కాగా.. ఇప్పటివరకు 185.6 స్ట్రైక్ రేట్‌తో 1045 పరుగులు చేసిన ఆంద్రీ రస్సెల్ రెండవ స్థానానికి చేరుకున్నాడు. మూడో స్థానంలో ట్రావిస్ హెడ్ ఉన్నాడు. ఈ ఏడాది ఇప్పటి వరకు టీ20ల్లో 182.1 స్ట్రైక్ రేట్‌తో 1442 పరుగులు చేశాడు. ఫిన్ అలెన్ 177.1 స్ట్రైక్ రేట్‌తో 795 పరుగులు చేయగా.. జాక్ ఫ్రేజర్ 173.9 స్ట్రైక్ రేట్‌తో 668 పరుగులు చేశాడు.

16 మంది ప్లేయర్లతో ఆస్ట్రేలియా పర్యటన టీమిండియా

అక్షిత ప్రతినిధి :

ఆస్ట్రేలియా టూర్‌కు వెళ్లే భారత ఎ జట్టును భారత క్రికెట్ బోర్డు ప్రకటించింది. రుతురాజ్ గైక్వాడ్‌కు కెప్టెన్సీ, అభిమన్యు ఈశ్వరన్ వైస్ కెప్టెన్‌గా ఎంపికయ్యారు. వికెట్ కీపర్లుగా ఇషాన్ కిషన్, అభిషేక్ పోరెల్ ఎంపికయ్యారు. ఇషాన్ గత కొన్ని నెలల్లో రెడ్ బాల్ క్రికెట్‌లో మూడు సెంచరీలు సాధించాడు. అతను డిసెంబర్ 2023లో దక్షిణాఫ్రికా పర్యటన నుంచి తిరిగి వచ్చినప్పటి నుంచి బీసీసీఐ అతన్ని కనికరించడం లేదు. ఇప్పుడు దేశవాళీ క్రికెట్ ద్వారా మళ్లీ సీనియర్ జట్టు వైపు అడుగులు వేశాడు. గత కొంత కాలంగా దేశవాళీ క్రికెట్‌లో అద్భుతాలు సృష్టిస్తున్న ఆటగాళ్లందరికీ భారత్ ఎ జట్టులో చోటు దక్కింది. వీరిలో సాయి సుదర్శన్, దేవదత్ పడిక్కల్, రికీ భుయ్, బాబా ఇందర్‌జిత్, ముఖేష్ కుమార్, ఖలీల్ అహ్మద్, నవదీప్ సైనీ, యశ్ దయాల్, మానవ్ సుతార్, తనుష్ కొటియన్ పేర్లు ఉన్నాయి. ఇండియా ఎలో ఇద్దరు లెఫ్ట్ ఆర్మ్, టూ ఆర్మ్ పేసర్లు ఎంపికయ్యారు. సుతార్ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్ బౌలర్ కాగా, కోటియన్ ఆఫ్ స్పిన్నర్ ఎంపికయ్యారు. నితీష్ కుమార్ రెడ్డి ఫాస్ట్ ట్రాక్ చేస్తూనే సీమ్ బౌలింగ్ ఆల్ రౌండర్‌గా ఎంపికయ్యాడు. హార్దిక్ పాండ్యా వారసుడిగా ఆయన్ను పరిగణిస్తున్నారు. అయితే ఈ పర్యటనకు శ్రేయాస్ అయ్యర్ ఎంపిక కాలేదు. తాజాగా ముంబై తరపున సెంచరీ సాధించినా, సెలెక్టర్లు పట్టించుకోలేదు.

రుతురాజ్ గైక్వాడ్ (కెప్టెన్), అభిమన్యు ఈశ్వరన్ (వైస్ కెప్టెన్), సాయి సుదర్శన్, నితీష్ కుమార్ రెడ్డి, దేవదత్ పడిక్కల్, రికీ భుయ్, బాబా ఇందర్‌జీత్, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), అభిషేక్ పోరెల్ (వికెట్ కీపర్), ముఖేష్ కుమార్, ఖలీల్ అహ్మద్ , యష్ దయాల్, మానవ్ సుతార్, తనుష్ కోటియన్.

ఇండియా %ూ% జట్టు ఆస్ట్రేలియా పర్యటన షెడ్యూల్.. ఆస్ట్రేలియా పర్యటనలో భారత్ ఎ జట్టు రెండు ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడనుంది. ఈ మ్యాచ్‌లు వరుసగా అక్టోబర్ 31, నవంబర్ 7 నుంచి మాకే, మెల్‌బోర్న్‌లలో జరుగుతాయి. ఆ తర్వాత, ఇండియా %ూ% ఆటగాళ్లు భారత సీనియర్ జట్టుతో వార్మప్ ఆడతారు. నవంబర్ 22న పెర్త్ టెస్టుకు ముందు ఈ మ్యాచ్ జరగనుంది.

X/@mufaddal_vohra

80 వేల పైకి పుత్తడి.. తులంపై రూ.750 పెరిగిన ధర

రూ.5 వేలు అధికమైన కిలో వెండి

దీపావళి డిమాండ్‌తో రికార్డుస్థాయికి ధరలు

న్యూఢిల్లీ,

బంగారం ధరలు రాకెట్‌వేగంతో దూసుకుపోతున్నాయి. దేశీయంగా పండుగ సీజన్ కావడంతో అతి విలువైన లోహాలకు డిమాండ్ నెలకొన్నది. ఫలితంగా గత కొన్ని రోజులుగా రికార్డు స్థాయిలో దూసుకుపోతున్న పుత్తడి సోమవారం ఏకంగా 80 వేల మైలురాయిని అధిగమించి రికార్డు సృష్టించింది. దేశ చరిత్రలో ఇంతటి గరిష్ఠ స్థాయికి చేరుకోవడం ఇదే తొలిసారి. దేశ రాజధాని న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో తులం పుత్తడి ధర ఒకేరోజు రూ.750 అధికమై రూ.80,650 పలికింది. మధ్యప్రాచ్యం దేశాల్లో అనిశ్చిత పరిస్థితులు నెలకొనడంతోపాటు పీపుల్స్ బ్యాంక్ ఆఫ్ చైనా వడ్డీరేట్లను తగ్గించడంతో మదుపరుల్లో ఆందోళన తీవ్రతరమైంది. దీంతో తమ పెట్టుబడులు ఈక్విటీ మార్కెట్ల నుంచి అతి విలువైన లోహాలవైపు మళ్లించడంతో వీటి ధరలు రికార్డు స్థాయిలో ఎగిశాయని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ వెల్లడించింది.

ఆకాశానికి వెండి రేటు

గత నాలుగు రోజులుగా పెరుగుతూ వచ్చిన వెండి సోమవారం మరో ఉన్నత శిఖరాలపైన ముగిసింది. నాణేల తయారీదారులతోపాటు పారిశ్రామిక వర్గాల నుంచి డిమాండ్ అధికంగా ఉండటంతో కిలో వెండి ఏకంగా రూ.5,000 అధికమై చారిత్రక గరిష్ఠ స్థాయిని తాకింది. ఒకేరోజు ఇంతటి స్థాయిలో పెరగడం కూడా ఇదేతొలిసారి కావడం విశేషం. గత శుక్రవారం రూ.94,500గా ఉన్న కిలో ధర సోమవారానికి రూ.99,500కి చేరుకున్నది. త్వరలో లక్ష రూపాయలకు చేరుకునే అవకాశాలున్నాయని ట్రేడర్లు వెల్లడిస్తున్నారు.

తగ్గనున్న కొనుగోళ్లు

రికార్డు స్థాయికి చేరుకోవడంతో పసిడి, వెండి అమ్మకాలు పడిపోయే ప్రమాదం ఉన్నదని ట్రేడర్లు హెచ్చరిస్తున్నారు. సామాన్యుడికి ఇప్పటికే దూరమైన బంగారం, భవిష్యత్తులో ఇదే ట్రెండ్‌లో దూసుకుపోతే మాత్రం లగ్జరీ వాళ్లు కూడా వెనుకంజవేసే అవకాశం ఉన్నదన్నారు. పసిడి వినిమయంలో రెండో అతిపెద్ద దేశమైన భారత్ ప్రతియేటా 800-900 టన్నుల మేర పుత్తడిని దిగుమతి చేసుకుంటున్నది. ఈసారి బడ్జెట్‌లో పుత్తడిపై సుంకాన్ని తగ్గిస్తూ నరేంద్ర మోదీ సర్కార్ తీసుకున్న నిర్ణయంతో బంగారం ధరలు 7 శాతం వరకు తగ్గాయి. మళ్లీ ఇప్పుడు రికార్డు స్థాయిలో పెరుగుతున్నాయి. అంతర్జాతీయ మార్కె ట్లో ఔన్స్ గోల్డ్ ధర 2,735.30 డాలర్లు పలకగా, వెండి 34 డాలర్ల వ ద్ద ట్రేడవుతున్నది.

బిజినెస్..

నష్టాల్లో స్టాక్ మార్కెట్లు

ముంబై,

స్టాక్ మార్కెట్ల ప్రారంభ లాభాలు ఆవిరైపోయాయి. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు భారీగా నిధులను తరలించుకుపోవడం, బ్లూచిప్ సంస్థల షేర్లు నష్టాల్లోకి జారుకోవడం సూచీలపై ప్రభావం చూపాయి. ప్రారంభంలో 500 పాయింట్లకు పైగా లాభపడిన సెన్సెక్స్ చివరకు 73.48 పాయింట్ల నష్టంతో 81,151.27 వద్ద ముగిసింది. నిఫ్టీ 72.95 పాయింట్లు కోల్పోయి 24,781.10 వద్ద స్థిరపడింది. కొటక్ మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్, ఇండస్‌ఇండ్ అత్యధికంగా నష్టపోయాయి.

S&P BSE SENSEX

నాయనమ్మ కుంట చెరువు సుందరీకరణ పనుల పరిశీలనలో ఇరిగేషన్ అధికారిని,కార్పొరేటర్...

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..

మియాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ లక్ష్మి నగర్ కాలనీ లోని నాయనమ్మ కుంట చెరువు సుందరికరణ పనులలో భాగంగా చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై ఇరిగేషన్ అధికారుల తో కలసి పర్యటించి పరిశీలించిన 108 మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు ఉప్పలపాటి శ్రీకాంత్ ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ మియాపూర్ డివిజన్ పరిధిలోని నాయనమ్మ కుంటచెరువు అభివృద్ధి లో భాగంగా చెరువును ఇరిగేషన్ అధికారిని పావని తో కలసి పర్యటించి పరిశీలించడం జరిగినది అని,చెరువు సుందరికరణ, సంరక్షణ,చెరువు ను అభివృద్ధి చేయడం జరుగుతుంది అని, అదేవిధంగా చెరువు సుందరికరణ లో భాగంగా చెరువు కట్ట పటిష్టం పరిచేలా పునరుద్ధరణ ,మురుగు నీరు చెరువు లో కలవకుండా ప్రత్యేకంగా చెరువు చుట్టూ నిర్మించే మురుగు నీటి కాల్వ నిర్మాణం మరియు అలుగు మరమ్మత్తులు, చెరువు కట్ట బలోపేతం,పునరుద్ధరణ పనులు, వాకింగ్ ట్రాక్ వంటి పనులు చేపడుతామని చెరువు సంరక్షణ లో భాగంగా చెరువు చుట్టూ ఫెన్సింగ్ (కంచె) నిర్మాణం మరియు చెరువు యొక్క అలుగు నిర్మాణము మరియు చెరువు సుందరికరణ పనులు చేపడుతున్నాం అని ,చెరువు సుందరికరణ మరియు అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని అధికారులకు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఇరిగేషన్ అధికారిని పావని పాల్గొన్నారు.

బీఆర్ఎస్వీ నియోజకవర్గ స్థాయి సమావేశం..

దిశానిర్దేశం చేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ..

మేడ్చల్, అక్షిత బ్యూరో :

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ పురపాలక పరది డి.పోచంపల్లి గండిమైసమ్మ లోని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమెల్సీ శంభీపూర్ రాజు ఏమ్మెల్యే కేపీ వివేకానంద్ బీఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ సూచనల మేరకు మంగళవారం బీఆర్ఎస్వీ నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, బీఆర్ఎస్వి మాజీ ప్రధాన కార్యదర్శి శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా. మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అనేది తెలంగాణ ప్రజల గొంతుక అని తెలంగాణ కోసమే టీఆర్ఎస్ ఆవిర్భవించిందని, ఉద్యమ సమయంలో కీలక పాత్ర పోషించిన ఏకైక పార్టీ కొనియాడారు. స్థానిక ప్రజా ప్రతినిధులు సహకారంతో నూతన కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. రానున్న రోజుల్లో మంచి భవిష్యత్ ఉంటుందని, ఎంతో మంది విద్యార్థులను ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఎంపీలు కార్పొరేషన్ చైర్మన్లుగా తీర్చిదిద్దిన పార్టీ బీఆర్ఎస్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి నియోజకవర్గ ప్రెసిడెంట్ అఖిల్, వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ్ నాయక్, సందీప్, దినేష్, కిరణ్, రతన్, రాజు యాదవ్, సందీప్, మోసిన్ రోషన్, మరియు తదితరులు పాల్గొన్నారు..

చింతలపాలెం గ్రామ ప్రజలను వణికిస్తున్న అతిసార

మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చొరవతో జిల్లా వైద్య బృందం తో వైద్య పరీక్షలు

చింతలపాలెం అక్షిత ప్రతినిధి

సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండల కేంద్రంలో గత 18 రోజులుగా అతి సారా వ్యాధితో గ్రామం మొత్తం భయంతో వణికి పోతున్నారు . వ్యాధి బారిన పడిన ప్రజలు ఇక్కడ వైద్య సదుపాయాలు లేకపోవడంతో ప్రైవేట్ ఆస్పత్రులలో లక్షల రూపాయల పెట్టి చూయించుకోవాల్సి వస్తుందని ఇక్కడ జరుగుతున్నటువంటి పరిస్థితులను గ్రామ పెద్దలు , అధికారులు , పత్రికా విలేకరులు విషయాన్ని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి దృష్టికి తీసుకుపోవటం జరిగింది . ఈ విషయం తెలుసుకున్న మంత్రి సానుకూలంగా స్పందిస్తూ జిల్లా వైద్యాధికారులను చింతలపాలెం గ్రామానికి పంపటం జరిగింది. జిల్లా బృందం మాట్లాడుతూ పరిశుభ్రతతోనే అతిసార ను నియంత్రించవచ్చని డిస్టిక్ సర్వేలెన్స్ ఆఫీసర్ షేక్ నాజియా అన్నారు.అతిసార వ్యాధి ఒక వీధి నుండి మరో వీధికి శరవేగంగా వ్యాప్తి చెందటం వలన సోమవారం ఇద్దరికీ పరిస్థితి విషమించింది, మంగళవారం మరొకరికి పరిస్థితి విషమించడంతో 108 వాహనంలో హుజూర్ నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. గ్రామంలో ఎంతకు డయేరియా కేసులు తగ్గుముఖం పట్టకపోవడం. వైద్యాధికారులు అవగాహన కల్పిస్తున్న అతిసార వ్యాధి విజృంభిస్తుండడంతో సమస్య ఎక్కడ ఉత్పన్నం అవుతుందో అధికారులకు అంతుపట్టడం లేదు. చింతలపాలెం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంప్ ను షేక్ నాజియా సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలోని ఎమ్ఆర్ సి భవనంలో బెడ్లు ఏర్పాటు చేశామని. ఇద్దరు డాక్టర్లతో పాటు వైద్య సిబ్బంది షిఫ్టులు వారీగా 24 గంటలు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. గ్రామంలో వాటర్ శాంపిల్స్ ని పరీక్షలకు పంపామని వాటి ఫలితాలు వచ్చాక ఎక్కడ వాటర్ కలుషితం అవుతుందో తెలుసుకుంటామని. అదేవిధంగా గ్రామస్తులు కూడా వ్యక్తిగత శుభ్రత పాటించాలని కోరారు. వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.ఈ సందర్భంగా ఆమె వెంట డిప్యూటీ డిఎంహెచ్వో నిరంజన్, డిస్టిక్ స్టాటిస్టికల్ ఆఫీసర్ కొంపెల్లి మచ్చయ్య, ఎపిడె మియాలజిస్ట్ సతీష్, మెడికల్ ఆఫీసర్ సీతా మహాలక్ష్మి,ఎమ్ ఎల్ హెచ్ పి సచిన్, సిహెచ్ వినోద్,హెల్త్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్,ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం భువనగిరి మండల 8 మహాసభను జయప్రదం చేయండి

యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి :

మంగళవారం సుందరయ్య భవన్ భువనగిరిలో సిపిఎం మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కొండ అశోక్ అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రెండు పంటలకు సంబంధించిన రైతు బరోసా కింద డబ్బులు వెంటనే విడుదల చేసి రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేసినారు. ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలులో మాత్రం చిత్తశుద్ధి లేదని విమర్శించారు. ఇప్పటికైనా అన్ని రకాల వరి ధాన్యానికి బోనస్ ఇవ్వాలని, రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలని కోరినారు. ప్రధానంగా గత మూడు సంవత్సరాలుగా సిపిఎం ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం, పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై అనేక పోరాటాలు నిర్వహించామని అన్నారు. బస్వాపురం ప్రాజెక్టు పూర్తి చేయాలని, నిర్వాసితుల ఆదుకోవాలని పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించామని అన్నారు. మూసీ జల కాలుష్యాన్ని అరికట్టాలని, ప్రత్యమ్నయంగా గోదావరి జిల్లాలు అందించాలని , వడపర్తి కత్వలోకి గోదావరి జలాలు అందించాలని అనేక పాదయాత్రలు పోరాటాలు నిర్వహించామని, ఇండ్లు ఇళ్ల స్థలాలు కావాలని, మిగులు భూములు పంపిణీ చేయాలని, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి ఇల్లు లేని పేదలకు పంచాలని, రైతులు వ్యవసాయ కూలీలు కార్మికుల పక్షాన రాజీలేని పోరాటాలు సిపిఎం ఆధ్వర్యంలో ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దాసరి పాండు , మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ్మ , మండల కార్యదర్శివర్గ సభ్యులు పల్లెర్ల అంజయ్య , ఏదునూరి మల్లేశం , అన్నంపట్ల కృష్ణ, కొండమడుగు నాగమణి , మండల కమిటీ సభ్యులు సిలివేరు ఎల్లయ్య , పాండాల మైసయ్య , మోటె ఎల్లయ్య , కొండపురం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

చేర్యాల అక్టోబర్ 22 అక్షిత ప్రతినిధి:

తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు ఏకధాటిగా రెండు లక్షల రూపాయల రుణమాఫీని చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దే నని జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరు ప్రతాపరెడ్డి అన్నారు. మంగళవారం చేర్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంగం మార్కెట్లోని వద్ద కొనుగోలు కేంద్రాన్ని కొమ్మూరి ప్రతాపరెడ్డి, ఏఎంసి మార్కెట్ చైర్ పర్సన్ నల్ల నాగుల శ్వేత తో కలిసి ప్రారంభించడం జరిగింది. అనంతరం మండల పరిధిలోని రాంపూర్ కాశ గుడిసెలు కొత్త దొమ్మాట తదితర గ్రామాలలో ఏఎంసి మార్కెట్ మరియు పిఏసిఎస్ కు చెందిన వద్ల కొనుగోలు కేంద్రాలను కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, ఏఎంసి చైర్మన్ శ్వేత మరియు పిఎ సిఎస్ చైర్మన్ మెరుగు కృష్ణ లతో కలిసి మార్కెట్లను ప్రారంభించినారు. ఈ సందర్భంగా కొమ్మూరి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రకటించిన ఆర్ గ్యారెంటీలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహాలకు ఉచిత విద్యుత్తు, వంట గ్యాస్, నిరుద్యోగులకు ఉద్యోగాలతో పాటు ప్రజలకు అన్ని విధాల సౌకర్యాలు కల్పిస్తూ మేలు కోరే విధంగా రేవంత్ రెడ్డి సర్కార్ నడిపిస్తుందని అన్నారు. ముఖ్యంగా ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలోని రైతులు అందరికీ రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మండల అధ్యక్షులు కొమ్ము రవి, ఏఎంసి వైస్ చైర్మన్ కామెడీ జీవన్ రెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ ఏ స్వరూప రాణి, కౌన్సిలర్లు, ఏఎంసి డైరెక్టర్స్, పిఏసిఎస్ డైరెక్టర్లు, సంబంధిత అధికారులు, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ గ్రామాల ప్రజలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఉద్దేశ పూర్వకంగా నోటీసులు

చట్టబద్ధంగానే కోనుగోలు .. తిరునగరు భార్గవ్

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

మిర్యాలగూడ పట్టణం నడిబొడ్డున ఉన్న సర్వే నంబర్ 992 లో తాము కొనుగోలు చేసిన భూమి గ్రామకంఠం (ఆబాది)దని దురుద్దేశ పూర్వకంగా మున్సిపల్ డిఇఇ ఆ స్థలంలో ఫుట్ వేర్ షాప్ నిర్వహిస్తున్న వారికి నోటీసు ఇచ్చారని మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ వివరించారు. తాము గ్రామకంఠం భూమి కొనలేదని వారసత్వంగా వీలునామా ప్రకారం వచ్చిన భూమిని రూ.4.5కోట్లకు బంధు, మిత్రులం కలిసి కొన్నామన్నారు. అబాదీ అంటే గ్రామ కంఠం కాదని, ఆ సర్వే నంబర్ లోని 8.38 ఎకరాలలో నిర్మాణాలకు నోటీసులు.. ఫిర్యాదు లేకుండా తమకు ఇవ్వడంలో దురుద్దేశ్యముందన్నారు. చట్టబద్దంగా ఉన్నభూమి కొనుగోలు చేశామని తెలిపారు. సమావేశంలో కొనుగోలుదారులు మన్నెం లింగారెడ్డి, ఎం. సైదిరెడ్డి, కౌన్సిలర్ మల్గం రమేష్ లున్నారు.

నకిలీ పురుగుల మందుల అమ్మిన వారిపై చర్య తీసుకోవాలి

ఫర్టిలైజర్ షాప్ ముందు రైతుల ధర్నా

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

నకిలీ పురుగుల మందులు అమ్మిన వారిపై చర్యలు తీసుకోవాలని రైతులు మిర్యాలగూడ పట్టణంలోని ఒక ఫర్టిలైజర్ షాప్ ఎదుట ఆందోళనకు దిగారు. దామరచర్ల మండలం దిలావర్ పూరు గ్రామ శివారులో మూడు ఎకరాల వ్యవసాయ భూమిలో దోమ, ఆకు చుట్టు, పొట్టు కుల్లుడు వైరస్ సోకాయని పట్టణంలోని సాగర్ రోడ్ లో ఉన్న హనుమాన్ ఫర్టిలైజర్ షాపును ఆశ్రయించగా సుమారు 12,900 వేల విలువచేసే పురుగుల మందులను ఇచ్చారని దానిని తీసుకెళ్లి పొలానికి పిచికారి చేస్తే వరి పంట మరింత నష్టం వాటిలిందని చెప్పారు. షాపు యజమానిని నిలదీయగా తప్పు జరిగిందని. 4,700 రూపాయలను తీసుకొని మరో మందులను ఇచ్చారని దానిని తీసుకెళ్లి పంటలకు పిచికారి చేస్తే పంట మొత్తం ఎర్రబారి పూర్తిగా నాశనం అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై షాప్ యజమాని శ్రీనివాసును సంప్రదించగా నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నాడని ఆరోపించారు. తన పొలం నష్టం జరగడానికి కారణమైన నకిలీ పురుగుల మందులు ఇచ్చిన ఫర్టిలైజర్ షాప్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై ఎంఏవో సైదానాయక్ ను వివరణ కోరగా ఫిర్యాదు అందిందని విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈనెల 23న కేజేఆర్ కాలనీ గ్రామంలో ఆ పంట పొలాలను పరిశీలించి తగు నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తానని తెలిపారు.

పంపిణీకి సిద్దంగా మెటీరియల్

ప్రాజెక్ట్ లో 166 ప్రీ స్కూల్స్

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

ఐసీడిఎస్ దామరచర్ల ప్రాజెక్టు పరిధిలోని 166 అంగన్వాడి కేంద్రాలకు ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ పిల్లలకు మెటీరియల్ పంపిణీకి సిద్ధంగా ఉందని ఆ ప్రాజెక్టు ఆఫీసర్ ఎన్. చంద్రకళ తెలిపారు. మంగళవారం మిర్యాలగూడలో ప్రాజెక్టు కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ దామరచర్ల ప్రాజెక్టు పరిధిలో అడవిదేవులపల్లి, దామరచర్ల, వేములపల్లి, మాడ్గులపల్లి, త్రీపురారం మండలాలున్నాయని వాటిలో సుమారు 251 అంగన్వాడి కేంద్రాలున్నాయని వాటిలో ప్రాధమిక పాఠశాలల ప్రాంగణంలో ఉన్న 180 అంగన్వాడి కేంద్రాలకు ప్రీ స్కూల్ మెటీరియల్ బల్లలు, మ్యాట్లు, పుస్తకాలు, దుస్తులు వచ్చాయని ఆమె తెలిపారు. త్వరలో వాటిని పంపిణీ చేస్తామని ఆమె చెప్పారు.

హైదరాబాద్
బుధవారం,
23 అక్టోబర్ 2024
www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com

PRABHAS'S
RAJASAAB
FAN INDIA
GLIMPSE OUT NOW
A MARUTHI film
APRIL 10th 2025

ప్రభాస్ బర్త్‌డే వేడుకలు

భారీ ఏర్పాట్లలో అభిమనా సంఘాలు

ప్రస్తుతం టాలీవుడ్‌లో మోస్ట్ సక్సెస్‌ఫుల్ హీరో ఎవరంటే వెంటనే గుర్తొచ్చేది పాన్ ఇండియా స్టార్ ప్రభాస్. గతేడాది సలార్‌తో బ్లాక్ బస్టర్ అందుకున్న ఇతడు.. లేటెస్ట్‌గా కల్కి 2898 ఏడీతో మరో బ్లాక్ బస్టర్‌ను ఖాతాలో వేసుకున్నాడు. ప్రస్తుతం ఈ రెండు సినిమాలకు సీక్వెల్స్ రానున్నాయి. అయితే సినిమాలతో పాటు ప్రభాస్ మరో మూవీ చేస్తున్న విషయం తెలిసిందే. టాలీవుడ్ డైరెక్టర్ భలే భలే మొగాడివోయ్ ఫేమ్ మారుతి దర్శకత్వంలో ప్రభాస్ చేస్తున్న తాజా చిత్రం రాజా సాబ్ . ప్రస్తుతం ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. అయితే అక్టోబర్ 23న ప్రభాస్ బర్త్‌డే కావడంతో ఇప్పటినుంచే వేడుకలు మొదలుపెట్టారు అభిమానులు. ఇక బర్త్‌డే రోజు అతడు నటించే సినిమాల నుంచి అప్‌డేట్‌లు కూడా రానున్నాయి. ఇదిలావుంటే డార్లింగ్ బర్త్‌డే కానుకగా రాజాసాబ్ నుంచి స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సినిమాలో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. రిద్ధి కుమార్, సంజయ్ దత్ కీలక పాత్రల్లో మెరవనున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్?పై టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అగ్ర కథానాయకుడు ప్రభాస్ వేదికలపై చాలా తక్కువ మాట్లాడతారు. ఇక ఇంటర్వ్యూలు, టాక్ షోలకు రావడం కూడా అరుదే. అలాంటిది చాలా రోజుల తర్వాత 'సిరివెన్నెల' సీతారామశాస్త్రిని గుర్తు చేసుకుంటూ నిర్వహిస్తున్న 'నా ఉచ్ఛ్వాసం కవనం ' కార్యక్రమానికి విచ్చేసి సందడి చేశారు. 'లిరిక్ దాని అందం. అర్థం. రాసేవాళ్లకు ఉన్న విలువ ఏంటో తెలియజెప్పిన వ్యక్తి 'సిరివెన్నెల' అని కొనియాడారు. ఆదివారం ఉదయం 9గంటలకు ఈటీవీలో ఈ కార్యక్రమం ప్రసారం కానుంది. ఓటీటీ వేదిక ఈటీవీ విన్‌లోనూ స్ట్రీమింగ్ కానుంది.

సంక్రాంతి సినిమాలపై నాగవంశీ కామెంట్స్

సంక్రాంతికి విడుదల కానున్న సినిమాలపై ఇటీవల నిర్మాత నాగవంశీ చేసిన కామెంట్స్ వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే. 'సంక్రాంతికి పోటీ ఉండదు' అని చేసిన వ్యాఖ్యలపై తాజాగా ఆయన క్లారిటీ ఇచ్చారు. తన కామెంట్స్‌ను కొందరు తప్పుదోవ పట్టించారని అసహనం వ్యక్తం చేశారు. 'సంక్రాంతికి ఆరు సినిమాలు వస్తాయి కదా.. పోటీ ఎక్కువగా ఉంటుందా..? అని అడిగిన ప్రశ్నకు నేను సమాధానం చెప్పాను. ఈసారి అన్ని సినిమాలు రావు. వచ్చినా.. పెద్దగా కాంపిటీషన్ ఉండదు అన్నాను. ఆ కామెంట్‌ను సోషల్ మీడియాలో తప్పుదోవ పట్టించారు. 'గేమ్ ఛేంజర్' సంక్రాంతికి వస్తుందని.. ఆ సినిమా మాకు పోటీ కాదని చెప్పినట్లు క్రియేట్ చేశారు. ఇందులో ఏమైనా అర్థముందా?. ఈసారి సంక్రాంతికి ఆరు సినిమాలు రావు.. మూడు వస్తాయి. ఇలా విడుదలవడం ఇండస్ట్రీలో సహజమే. నేను ఇచ్చిన ఈ స్టేట్‌మెంట్‌ను సోషల్ మీడియాలో వాళ్లకు అనుకూలంగా రాసుకున్నారు. ఒక ప్రొడ్యూసర్‌గా నేను మరొకరి సినిమా హిట్ కాకూడదని ఎందుకు కోరుకుంటాను?. తర్వాత నేను కూడా ఆ హీరోతో పనిచేయాల్సి వస్తుంది కదా.. ఈ విషయాన్ని ఎందుకు అర్థం చేసుకోలేరు' అని అసహనం వ్యక్తం చేశారు.రామ్ చరణ్ హీరోగా శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'గేమ్ ఛేంజర్' సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈనేపథ్యంలో ప్రచారంలో భాగంగా ఇటీవల ఇందులోని 'రా మచ్చా.. ' పాటను విడుదల చేశారు. తాజాగా ఈ పాట సోషల్ మీడియాలో ట్రెండ్ సృష్టించడమే కాకుండా.. గ్లోబల్‌స్థాయిలో మెరుస్తోంది. దక్షిణా కొరియా సింగర్, డ్యాన్స్ కొరియోగ్రాఫర్ పార్క్ మిన్ తన బృందంతో కలిసి ఈ పాటకు స్టెపులేశారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. ఇది చూసిన వారంతా 'విడుదలకు ముందే ఈ సినిమా గ్లోబల్ స్థాయిలో గుర్తింపు తెచ్చుకుంది' అని కామెంట్ చేస్తున్నారు. 'గేమ్ ఛేంజర్' విషయానికొస్తే.. పొలిటికల్, యాక్షన్ నేపథ్యంలో సాగే పవర్‌ఫుల్ కథాంశంతో ఇది సిద్ధమవుతోంది. ఇందులో రామ్ చరణ్ ద్విపాత్రాభినయంలో కనిపించనున్నట్లు సమాచారం. కియారా అద్వాణీ హీరోయిన్. ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇందులో అంజలి, శ్రీకాంత్, సునీల్, ఎస్.జె.సూర్య, సముద్రఖని, నవీన్ చంద్ర తదితరులు కీలకపాత్రలు పోషిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్నారు. దీపావళికి దీని టీజర్ వచ్చే అవకాశం ఉంది.

DEVARA
PART 1



చాలాకాలం తరవాత సలోని సందడి

మట్కా సినిమాతో కమ్ బ్యాక్

రాయే రాయే రాయే రాయే రాయే సలోని జాము రాతిరేలా సందుచూసి జంప్ జిలాని అంటూ కుర్రకారుని ఉర్రుతలు ఊగించిన టాలీవుడ్ భామ సలోనీ చాలా రోజులకు తెరపై కనిపించబోతుంది. ఆమె కీలక పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం మట్కా. వరుణ్ తేజ్ కథానాయకుడిగా నటించిన ఈ చిత్రం నుంచి తాజాగా సలోని ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ చిత్రంలో సలోని పద్మ అనే పాత్రలో నటించనున్నట్లు చిత్రబృందం తెలిపింది. మెగా హీరో వరుణ్ తేజ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమాకు పలాస 1978 సినిమా ఫేం కరుణ కుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. విజేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తుంది. ఈ సినిమాను నవంబర్ 14న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రబృందం ఇప్పటికే ప్రకటించింది. 1958-1982 మధ్య కాలంలో దేశాన్ని తీవ్రంగా ప్రభావితం చేసిన ఒక వాస్తవ సంఘటనను ఆధారం చేసుకొని ఈ సినిమాను తెరకెక్కిస్తున్నట్లు చిత్ర యూనిట్ తెలిపింది. వైజాగ్ నేపథ్యంగా సాగే ఈ పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్‌లో వరుణ్ నాలుగు భిన్న గెటప్పుల్లో కనిపించనున్నారు. నవీన్ చంద్ర, కిశోర్, రవీంద్ర విజయ్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్న ఈ సినిమాకు జీవి ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు.

పెళ్లిపనులతో నటి శోభిత బిజీ

మొదలైన హల్దీ కార్యక్రమం

తెలుగు నటి శోభితా ధూళిపాళ్ల తన పెళ్లి పనులు మొదలుపెట్టింది. టాలీవుడ్ నటుడు నాగచైతన్య, శోభితా ధూళిపాళ్ల త్వరలో పెళ్లి పీటలు ఎక్కనున్న విషయం తెలిసిందే. సమంతతో విడిపోయిన అనంతరం శోభితాతో ప్రేమలో పడ్డాడు నాగా చైతన్య. రీసెంట్‌గా వీరి ఎంగేజ్‌మెంట్ కూడా జరిగింది. నవంబర్‌లో వీరి పెళ్లి జరుగనున్నట్లు సమాచారం. ఇదిలావుంటే తన పెళ్లికి సంబంధించి ఇప్పటినుంచే పనులు మొదలు పెట్టింది ఈ భామ. తాజాగా తన హల్దీ వేడుక కోసం కుటుంబ సభ్యులతో కలిసి వైజాగ్‌లోని తన ఇంట్లో పసుపు దంచుతున్న ఫొటోలను సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అయితే పసుపు దంచడం దగ్గరికి వచ్చిందంటే పెళ్లి కూడా త్వరలోనే ఉంటుందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. సినిమాల విషయానికి వస్తే.. లవ్ సితార అంటూ రీసెంట్‌గా ప్రేక్షకుల ముందుకు వచ్చింది శోభితా ధూళిపాళ్ల ఈ చిత్రం ప్రస్తుతం జీ5లో స్ట్రీమింగ్ అవుతుంది. నాగ చైతన్య విషయానికి వస్తే.. ప్రస్తుతం చందూ మొండేటితో తండేల్ అనే సినిమా చేస్తున్నాడు. ఈ సినిమాలో సాయి పల్లవి కథానాయికగా నటిస్తుంది.

కాంగ్రెస్ పార్టీ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలలో భేరి

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..

మంగళ వారం రోజు శేరిలింగంపల్లి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మారబోయిన అనిల్ కుమార్ యాదవ్ జన్మదిన సందర్భంగా నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఆనందంగా జీవించాలని మునుముందు ఉన్నత పదవులు రావాలని పేద ప్రజలకు సేవ చేయాలని బడుగు బలహీన వర్గాలకు అండగా నిలబడాలని బీసీల కోసం కృషి చేయాలని కోరుతూ మారబోయిన అనిల్ కుమార్ యాదవ్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ బిసి ఐక్యవేదిక సంఘాల తరఫున పుట్టినరోజు శుభాకాంక్షలు నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రాయుడు, యువజన విభాగం అధ్యక్షులు డీజే భవన్, యువజన నాయకులు రాజు, లవణాచారి, మరియు శేరిలింగంపల్లి అసోసియేషన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు నాయకులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున తరలివచ్చి అనిల్ కుమార్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

అనారోగ్యంతో బాధపడుతున్న జర్నలిస్ట్ కు 50,000 చెక్కు అందజేత

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి యు డబ్ల్యూ జే) శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు చందా నగర్ పి.జే.ఆర్ స్టేడియం లో సర్వసభ్య సమావేశంను శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు యు.రమేష్ సాగర్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు యు.శేఖర్ సాగర్ అధ్వర్యంలో జర్నలిస్టుల సమావేశం పి.జె ఆర్ స్టేడియంలో మంగళవారం నాడు జరిగింది. ఇందులో జర్నలిస్టుల సమస్యలపై అడిగిన ప్రశ్నలకు వివరించారు ఇందులో ముఖ్యంగా సీనియర్ రిపోర్టర్ పంద్ర ప్రగడ లక్ష్మణ్ రావు కు సంబంధించి ఆయన అనారోగ్య సమస్య తో బాధపడుతున్నాడని తెలిసి తక్షణం 50,000, రూపాయలు చెక్కు అందించారు. రిపోర్టర్ లక్ష్మణ్ రావు మాట్లాడుతూ జర్నలిస్టులకు సంబంధించిన సమస్యలకు పరిష్కారం చూపేది టి.యు. డబ్ల్యూ జే యూనియన్ మాత్రమే అని అన్నారు శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు యు.రమేష్ సాగర్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు యు.శేఖర్ సాగర్ కు ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

మానవ అక్రమ రవాణాపై ‘వాక్ ఫర్ ఫ్రీడం’

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

HUMAN TRAFFICKING
GENERATES AN ESTIMATED $150 BILLION (USD) ANNUALLY
ABOLISH SLAVERY
EVERYWHERE FOREVER.

ఆధునిక బానిసత్వానికి వ్యతిరేకంగా ప్రపంచవ్యాప్తంగా జరిగిన కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ లో 300 మందికి పైగా పౌరులు భారతదేశం అంతటా 100ం స్థానాల్లో 30,000ం మందితో చేరారు.మానవ అక్రమ రవాణాపై అవగాహన కల్పించేందుకు గ్లోబల్ ‘వాక్ ఫర్ ఫ్రీడమ్’ హైదరాబాద్ ఎడిషన్‌లో ఈ ఉదయం కళాశాలలు, ప్రభుత్వ సంస్థలు మరియు స్వచ్ఛంద సంస్థల నుండి 300 మందికి పైగా పౌరులు పాల్గొన్నారు.ఈ నడకను గౌరవ అతిథి బృందాధర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “హ్యూమన్ ట్రాఫికింగ్ అనేది ప్రభుత్వ సమస్య మాత్రమే కాదు, ఇది మన ప్రతి ఒక్కరి సమస్య. మానవ అక్రమ రవాణా వంటి క్రూరమైన నేరాన్ని అరికట్టడానికి, ప్రతి ఒక్కరూ ఏకం కావడం మరియు ప్రభుత్వ సంస్థలతో కలిసి పనిచేయడం చాలా ముఖ్యం.”సభలో ఇతర ప్రత్యేక అతిథులుగాఆంజనేయులు %-% ఏసీపీ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్, తెలంగాణ సునీతా గోపాల్‌దాస్, జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ – హైదరాబాద్‌లియోనార్డ్ మైరన్ – జనరల్ సెక్రటరీ, గ్రేటర్ హైదరాబాద్ వై ఎంసిఎ ప్రసంగించారు.‘వాక్ ఫర్ ఫ్రీడమ్’ మానవ అక్రమ రవాణాను అంతం చేయడానికి 50ం దేశాలు మరియు 500ం స్థానాల్లో ప్రపంచవ్యాప్తంగా జరిగే సమన్వయ ప్రయత్నం. ఈ నడకలో పాల్గొన్నా పౌరులు ప్లకార్డులు చేతపట్టి, ప్రముఖ రహదారుల గుండా ఒకే-లైన్ నడుస్తూ, వీక్షించే ప్రజలకు మానవ అక్రమ రవాణా యొక్క వాస్తవికత గురించి తెలియజేస్తారు. ఇది, మానవ అక్రమ రవాణా బాధితులతో సంఘీభావంగా జరిగే నిశబ్ద నడక సాగింది.నడక ప్రారంభంలో, పాల్గొనేవారికి మానవ అక్రమ రవాణా సంకేతాలు మరియు అనుమానాస్పద పరిస్థితులను గుర్తించినట్లయితే కాల్ చేయడానికి 1098 (ఆపదలో ఉన్న పిల్లల కోసం చైల్డ్‌లైన్ హెల్ప్‌లైన్), 181 (మహిళల కోసం జాతీయ పోలీసు హెల్ప్‌లైన్), 112 వంటి జాతీయ హెల్ప్‌లైన్ నంబర్‌ల గురించి అవగాహన కల్పించారు. పాల్గొన్నవారు ఈ నంబర్‌లను వారి ఫోన్‌లో సేవ్ చేసుకున్నారు మరియు సమాజంలో మానవ అక్రమ రవాణాను అంతం చేయడంలో సహాయపడటానికి చురుకైన చర్య తీసుకునే అప్రమత్త పౌరులుగా ఉండాలని ప్రతిజ్ఞ కూడా తీసుకున్నారు. ఈ నడక లో పాల్గొన్నవారు హైదరాబాద్ వైఎంసీఏ నుండి సంగీత్ చౌరస్తా ధాటి ఇస్కాన్ గుండా సెయింట్ ఆన్స్ స్కూల్ దాటి, తిరిగి వైఎంసీఏకు నడిచారు.

సెయింట్ మేరీస్ కాలేజ్- యూసుఫ్‌గూడ, వై ఎం సీ ఏ సికింద్రాబాద్‌తో కలిసి హైదరాబాద్ వాక్ ఫర్ ఫ్రీడమ్ ను నిర్వహించింది. అమ్జద్ అలీ కాలేజ్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్, కస్తూర్బా గాంధీ డిగ్రీ మరియు పీజీ కాలేజ్ ఫర్ ఉమెన్, లయోలా అకాడమీ - అల్వాల్ మొదలైన కళాశాలలు పాల్గొన్నాయి. ప్రపంచవ్యాప్తంగా, ఆధునిక బానిసత్వానికి వ్యతిరేకంగా జరిగే పోరాటంలో అంతర్జాతీయ ప్రభుత్వేతర సంస్థ %యూ%21 ద్వారా ఈ వాక్ నిర్వహించబడింది. భారతదేశంలో ఈ వాక్స్‌కు జాతీయ ఆర్గనైజర్ ముంబైలో ఉన్న సామాజిక-ప్రభావ బృందం, ది మూవ్‌మెంట్ ఇండియా, మానవ అక్రమ రవాణాను నిరోధించడానికి పెద్ద ఎత్తున ప్రజా వాదంపై దృష్టి సారించింది. ఈ సంవత్సరం, భారతదేశంలోని 14 రాష్ట్రాల్లోని 100ం స్థానాల్లో 30,000 మందికి పైగా పౌరులతో ఈ నడక జరిగింది.ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ (2024) ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా 49.6 మిలియన్ల మంది ప్రజలు అవయవాల దోపిడీ, లైంగిక, శ్రమ, బలవంతపు వివాహాలు మరియు గృహ దాస్యంతో సహా వివిధ రకాల ఆధునిక బానిసత్వంలో చిక్కుకొని ఉన్నారు. అంటే ప్రపంచవ్యాప్తంగా ప్రతి 150 మందిలో ఒకరు బానిసలుగా ఉన్నారు. క్రైమ్ ఇన్ ఇండియా రిపోర్ట్, నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (2023) ప్రకారం, 2022లో ఇక్కడ భారతదేశంలో ప్రతిరోజూ 7 మంది పిల్లలు అక్రమ రవాణాకు గురయ్యారు. 2022లో ప్రతిరోజూ 128 మంది పిల్లలు అదృశ్యమయ్యారు మరియు 2022లో నమోదైన మానవ అక్రమ రవాణా కేసులలో దాదాపు సగం శాతం బాధితులుగా పిల్లలే ఉన్నారు. మానవ అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో ‘లీవ్ నో చైల్డ్ బిహైండ్’ అనే స్పష్టమైన ప్రపంచ మరియు జాతీయ పిలుపుకు భారత దేశంలో జరిగిన నడకలు సంఘీభావంగా ఉన్నాయి.

దేవాదుల ప్రాజెక్ట్ భూసేకరణ ప్రక్రియ వేగవంతం కావాలి...!

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!

జనగామ, అక్షిత ప్రతినిధి:

దేవాదుల ప్రాజెక్టు భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి అని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ అన్నారు. మంగళవారం దేవాదుల ప్రాజెక్టు భూసేకరణ మీద ఇరిగేషన్ మీద రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో కలెక్టరెట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యుద్ధ ప్రాతిపదికన దేవాదుల భూసేకరణ ప్రక్రియ పూర్తి అవ్వాలన్నారు భూసేకరణ ప్రక్రియ లో భాగంగా సంబంధిత భూ యాజమానులకు నోటీసులను త్వరగా ఇవ్వాలని రెవెన్యూ అధికారులకు కలెక్టర్ తెలిపారు రెవెన్యూ అధికారులు, ఇరిగేషన్ సంబంధిత అధికారులు, సర్వేయర్లు కో ఆర్డినేట్ చేసుకొని జాయింట్ ఇన్స్పెక్షన్ చేసి భూ సేకరణ పనులు త్వరగా అయ్యేలా పని చేయాలన్నారు ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని,కలెక్టరెట్ %యూ% మన్సూరి, జనగాం ఆర్డీఓ కొమురయ్య, ఇరిగేషన్ %ంవ% సుధీర్, ఈ ఈ,డి. ఈ లు, ఏ. ఈ లు, రెవిన్యూ కి సంబందించి నర్మెట్ట, తరీగొప్పుల, రఘునాథ్ పల్లి, బచ్చన్నపేట, జనగాం, లింగాల ఘనపూర్, దేవరోప్పుల తహసీల్దార్ లు పాల్గొన్నారు.

పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని కలిసిన మొక్కా శేఖర్ గౌడ్

ఖమ్మం /అక్షిత బ్యూరో :

హైదరాబాద్ గాంధీభవన్లో జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను ఖమ్మం జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి సెలవుతో ఘనంగా సన్మానించారు.

గాడి పెళ్లి యాకన్నను సన్మానించిన తీన్మార్ మల్లన్న

రాయపర్తి అక్షిత ప్రతినిధి

ఇటీవల జరిగిన ఉమ్మడి వరంగల్ నల్గొండ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో తీన్మార్ మల్లన్న ఘన విజయం సాధించిన సందర్భంగా విజయోత్సవ సభలో మల్లన్న గెలుపు కోసం శ్రమించిన తీన్మార్ మల్లన్న టీం నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి గాడి పెళ్లి యాకన్నను తీన్మార్ మల్లన్న శాలువాతో సత్కరించి మేమెంటో అందజేశారు. ఎన్నికలలో సహకరించిన తీన్మార్ మల్లన్న టీం సభ్యులు చెడుపాక సందీప్ కుమారస్వామి యాకన్న రమేషు వీరన్న వెంకటేశ్వర్లు ప్రజా సమస్యలను తమ సమస్యలుగా భావించి ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నారని, వారికి యాకన్న కృతజ్ఞతలు తెలిపారు

జేత్యాతండాలో రోడ్డుకు అడ్డంగా ఉన్న గోడ కూల్చివేత

హైకోర్టు ఆదేశాలతో కూల్చిన అధికారులు

గ్రామంలో ఉదయం ఉద్రిక్తత - సాయంత్రం సహకారం

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలంలోని జేత్యాతండా గ్రామంలో రెండు కులాల మధ్య బేధాభిప్రాయాలు రావడంతో గత 40 సంవత్సరాల నుండి నడిచే రోడ్డుకు అడ్డంగా అందులో ఒక కులస్తులు గోడ కట్టారు. దీంతో గ్రామంలో కొంతకాలంగా ఉద్రిక్తత చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే జేత్యాతండా గ్రామంలో గిరిజన కాలనీ నుండి బీసీ కాలనీకి పురాతన రోడ్డు ఉంది. అదే రోడ్డును గత సర్పంచ్ కాలంలో సీసీ రోడ్డు వేసి అభివృద్ధి చేశారు. కాగా గిరిజనులు ఆరోడ్డు నుండి బీసీలు నడవవద్దని రోడ్డుకు అడ్డంగా 6 నెలల క్రితం గోడ కట్టారు. బీసీ కాలనీకి వెళ్లేందుకు మరో రోడ్డు లేదు. దీంతో బీసీ కాలనీవాసులు జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

అయినా సమస్య సమస్యగానే ఉండి పోయింది. సమస్య తీరకపోవడంతో గత కొన్ని నెలలుగా గ్రామంలో రెండు కులాల మధ్య అశాంతి నెలకొంది. దీంతో బీసీలు న్యాయ పోరాటానికి దిగారు. హైకోర్టులో పిటీషన్ వేయడంతో విచారణ జరిపి గోడను కూల్చి వేయాలని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి ఆదేశాలు జారీ చేసింది. కలెక్టర్ మంగళవారం రోడ్డుకు అడ్డంగా నిర్మించిన గోడను తొలగించాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్‌ను ఆదేశించారు. సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకు డీఎస్పీ కె.రాజశేఖర్‌రాజు, డీఎల్‌పీఓ రాఘవరావులు పోలీసు బందోబస్తుతో మంగళవారం ఉదయం గోడ కూల్చేందుకు గ్రామానికి వెళ్లారు. గిరిజన మహిళలు అధికారులను అడ్డుకోని గోడ కూల్చితే క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకుంటామని బాటిళ్లు పట్టుకోని అధికారులకు తేల్చి చెప్పడంతో వారు వెనుదిరిగారు. విషయాన్ని కలెక్టర్‌కు ఫోన్‌లో వివరించగా హైకోర్టు ఆదేశాలు అమలు చేయాల్సిందేనని గట్టిగా చెప్పడంతో సాయంత్రం అధికారులు గ్రామానికి వెళ్లి ఈ విషయంలో కలెక్టర్ సీరియస్‌గా ఉన్నారని సహకరించకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని నచ్చజెప్పడంతో ఎట్టకేలకు గోడ కూల్చేందుకు గిరిజనులు సహకరించడంతో జేసీబీతో గోడను కూల్చివేశారు. దీంతో గత 6 నెలలుగా వివాదంగా మారిన రోడ్డుకు అడ్డుగా ఉన్న గోడను ప్రశాంతంగా కూల్చివేయడంతో అధికారులు, గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎన్.హరిబాబు, ఆర్ఐ సత్యనారాయణ, ఎంపీడీఓ ఎం.శేషగిరిశర్మ, సీఐ కె.వీరబాబు, ఎస్ఐ లోకేష్ పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

భద్రతా ప్రమాణాలు పాటిస్తూ బాణసంచా వ్యాపారం నిర్వహించుకోవాలి

POLICE COMMISSIONERATE
WARANGAL

వార్త 8లో

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
15th Anniversary
తెలంగాణ దిక్సూచి
బుధవారం, 23 అక్టోబర్ 2024
పేజీలు : 8

24 న గవర్నర్ పర్యటన..

ఏర్పాట్లు చేపట్టాలి

కలెక్టర్ ఆదేశం

సూర్యాపేట అక్షిత బ్యూరో

మంగళవారం సాయంత్రం కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 24 వ తారీఖున ఉదయం 10 గంటలకు రాష్ట్ర గవర్నర్ గారి పర్యటన ఉన్నందున అధికారులు తమ శాఖలకు సంబంధించిన పూర్తి వివరాలను సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు జిల్లా లో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల వివరాలను పిపిటి ద్వారా గవర్నర్కు వివరించాలని కలెక్టర్ తెలిపారు గవర్నర్ తిలకించుటకు ఐదు స్టాళ్లను ఏర్పాటు చేసి సిద్ధంగా ఉంచాలన్నారు ఉదయం 10:30 గంటల నుండి 11:30 గంటల వరకు జిల్లా అధికారులతో పరిచయ కార్యక్రమం ఉంటుందని ఆ తరువాత శాఖల వారీగా తమ లక్ష్యాలను గవర్నర్కు వివరించాల్సి ఉంటుందని అందరి అధికారులు సిద్ధంగా ఉండాలని తెలిపారు జిల్లాకు చెందిన వివిధ కళాకారుడు కవులతో పరిచయ కార్యక్రమం ఉంటుందని దానికి తగ్గ ఏర్పాట్లు చేయాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ వి అప్పారావు డిఇఓ అశోక్ భీమన్నచో కోటాచలం సివిల్ సప్లై అధికారి డి రాజేశ్వర్ కలెక్టరేదేవో సుదర్శన్ రెడ్డి డిపిఓ నారాయణరెడ్డి అసిస్టెంట్ కమిషనర్ లేబర్ జి నారాయణస్వామి డిడబ్ల్యువో కె నరసింహారావు ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ లత డి జి డి వో శంకర్ ఈ పంచాయతీ రాజ్ కే మాధవి మిషన్ భగీరథ అధికారులు శ్రీనివాస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

Trik... hwaralayam, P...

గాలి పీడనంపై విద్యార్థులకు అవగాహన

చేర్యాల అక్టోబర్ 22 అక్షిత ప్రతినిధి:

మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామ ఎంపిపిఎస్ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు కర్రోల్ల విజయ్ కుమార్ గాలికి అధో:పీడనం, ఊర్ధ్వ పీడనం మరియు పార్శ్వ పీడనం ఉంటాయని ప్రయోగాత్మకంగా నిరూపిస్తూ, విద్యార్థులకు బోధిస్తు అవగాహన కల్పించారు. ఈ విధంగా బోధించడం వల్ల విద్యార్థులకు ప్రత్యక్ష అనుభవాలు ఏర్పడి శాశ్వతంగా స్మృతి పథంలో ఉంటాయి అని, ప్రధానోపాధ్యాయులు టి.కిషన్ తెలిపారు. అనంతరం గాలి పిండనంపై చక్కగా బోధించిన కర్రోల్ల విజయ్ కుమార్‌ని హెచ్‌ఎం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి.ఐలిరెడ్డి, ఈగ ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పోలీసు ఆయుధాలపై అవగాహన

చేర్యాల అక్టోబర్ 22 అక్షిత ప్రతినిధి:

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని, చేర్యాల ఎస్ఐ నిరేష్, మద్దూర్ ఎస్ఐ షేక్ మహబూబ్, సిబ్బందితో కలసి చేర్యాల పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం మంగళవారం నిర్వహించి, విద్యార్థులకు పోలీసులు నిర్వహిస్తున్న విధుల గురించి, పోలీస్ స్టేషన్ లోని స్టేషన్ హౌస్, ఆఫీసర్ రూమ్, రైటర్ రూమ్, లాకప్, రిసెప్షన్, మరియు పోలీసులు ఉపయోగిస్తున్న ఆయుధాల గురించి, నూతన చట్టాలు, టెక్నాలజీ లపై, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ లు మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తించి చట్టాన్ని గౌరవించాలని, రోడ్డు మరియు ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలను అరికట్టాలని, సైబర్ నేరాల వలలో పడకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీసులు ప్రజల ధనమాన ప్రాణ రక్షణ గురించి ఎల్లవేళలా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రజలకు పోలీసుల సహాయం కావాలనుకుంటే వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు.

రాజకీయాలకు అతీతంగా పరిశ్రమను పారద్రోలుదాం

వార్త 8లో

పిఎసిఎస్ వద్ద కొనుగోలు కేంద్రం ప్రారంభం

వార్త 8లో

ఈనెల 29న మాదిగల మహాసభ విజయవంతం చేయండి

వార్త 8లో

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర...

ఐకెపి వద్ద కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఏపిఎం కొత్తపెల్లి నాగేశ్వరరావు...

జనగామ, అక్షిత ప్రతినిధి:

ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి తెలిపారు .

బచ్చన్నపేట మండలం, చిన్నారామచర్ల గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏపిఎం కొత్తపల్లి నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి మాట్లాడుతూ.... ఏ-గ్రేడ్ రకానికి రూ. 2320, బి-గ్రేడ్ రకానికి రూ. 2300 సన్న వడ్లకు 2800 మద్దతు ధరగా నిర్ణయించారు. ప్రతి గింజ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యవసాయరంగానికి పెద్దపీట వేశారన్నారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులు నిమ్మ కర్ణాకర్ రెడ్డి , కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పిన్నిటి నారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ పిన్నిటి బాపురెడ్డి కావ్య శ్రీ రెడ్డి, ఏడుమల రాంరెడ్డి, మల్గా సిద్దులు, నూనెముంతలా బాబు, మహిళ అధ్యక్షురాలు గుల్లపెల్లి ఊర్మిళ, గుండా నర్సిములు, పూర్మ రాంరెడ్డి, కుండీ సిద్దులు, కుండి శ్రీను,ఎండీ అన్వార్ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి, కసాల కరుణాకర్, పిన్నింటి కనకసేనరెడ్డి, నిమ్మ నరేందర్ రెడ్డి, ఎస్ టీ సెల్ మండల ఉపాధ్యక్షులు మానుపాటి నర్సిములు, మాజీ ఎంపీటీసీ అల్వాల రాధా ఎల్లయ్య, ఎండీ మసూద్, నిమ్మ కరుణాకర్ రెడ్డి, నీల రమేష్ మండల యూత్ ఎద్దు హరీష్, దాచేపల్లి రాజయ్య, గార్లపాటి మహిపాల్, మేకల ఉపేందర్రెడ్డి, తిరుపతిరెడ్డి, గ్రామ శాఖ ఉప అధ్యక్షులు బెజగాం నరేష్, యూత్ అధ్యక్షులు రామగళ్ల సంతోష్, మండల యువజన నాయకులు కల్లెం రమేష్ , చింతల కర్ణాకర్, ఐకెపి సిసి కందుకూరు విజయలక్ష్మి, చిన్న రాంచర్ల గ్రామ ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

పంచాయితీ సెక్రటరీ జిల్లా ఫోరం అసోసియేట్ ప్రెసిడెంట్ గా గుగులోతు నాగేశ్వరరావు

గరిడేపల్లి అక్షిత ప్రతినిధి

తెలంగాణ పంచాయతీ సెక్రటరీ జిల్లా ఫోరం (టీఎస్జీవో) అనుబంధం సూర్యాపేట జిల్లా అసోసియేట్ అధ్యక్షులు గా గుగులోతు నాగేశ్వరరావు ఎన్నికయ్యారు. టి ఎస్ జి ఓ కార్యలయం సూర్యాపేట లో మంగళవారం జరిగిన సమావేశం లో ఎన్నిక జరిగింది. గుగులోతు నాగేశ్వరరావు ప్రస్తుతం హుజూర్ నగర్ నియోజకర్గంలో గరిడేపల్లి మండలం గరిడేపల్లి పంచాయితీ సెక్రటరీ గా పని చేస్తున్నారు.

పోలీస్ శాఖ వారికి అభినందనలు తెలిపిన శ్యామల

PANCHATANTRA
THE MASTERMINDS SCHOOL
ADMISSIONS
HAPPY Schooling... JOYFUL Learning...

చేర్యాల అక్టోబర్ 22 అక్షిత ప్రతినిధి:

పోలీస్ స్మారక దినోత్సవ సందర్భంగా చేర్యాల పట్టణంలోని పంచతంత్ర పాఠశాలకు చెందిన విద్యార్థులు, పోలీస్ స్టేషన్లో ఎస్సై నిరేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఓపెన్ హౌస్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు పాల్గొని పోలీస్ స్టేషన్ ని సందర్శించిన అనంతరం, విద్యార్థులకు పోలీస్ శాఖ వారు వాడుతున్నటువంటి ఆయుధాల గురించి చక్కగా వివరించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యామల పోలీస్ శాఖ వారికి కృతజ్ఞత తెలిపారు.

జనగామ మార్కెట్ చైర్మన్ శివరాజ్ యాదవ్‌కు సన్మానం...!

రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి...!!

జనగామ, అక్షిత ప్రతినిధి:

తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మంగళవారం జనగామ వ్యవసాయ మార్కెట్కి విచ్చేసి నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లడుతూ యూత్ కాంగ్రెస్ లో పని చేసినవారికి సముచిత స్థానం కలుగుతుందని చెప్పడానికి నిదర్శనం... జనగామ మార్కెట్ చైర్మన్... పదవి రావడం అని రానున్న రోజుల్లో కూడా స్థానిక సంస్థలలో మున్సిపాలిటీ ఎన్నికలలో యువజన కాంగ్రెస్ నాయకులకు కష్టపడ్డ ప్రతి ఒక్కరికి గుర్తింపునిచ్చి టికెట్లు ఇవ్వడానికి సిద్ధంగా కాంగ్రెస్ పార్టీ ఉందన్నారు. రానున్న రోజుల్లో జనగామలో కూడా స్పోర్ట్స్ విద్యార్థులకు క్రీడల్లో రాణించాలని ఉద్దేశంతో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, జనగామ పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, జనగామ మండల అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, మర్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరి నర్సింహులు (శివ), మార్కెట్ డైరెక్టర్లు బొట్ల నర్సింగరావు, శీలం కొండల్, బన్సీలాల్, నామాల శ్రీను, కౌన్సిలర్ గాదెపాక రామచంద్రం, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కీసర దిలీప్ రెడ్డి, సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు దాసరి క్రాంతి, జనగామ మండల ముఖ్య నాయకులు కృష్ణ, దూడల సిద్ధయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

అక్టోబర్ 24న దుబాయ్ బైక్ రైడ్ ఎన్రోల్మెంట్ డ్రైవ్

ఖమ్మం/అక్షిత బ్యూరో :

ఈనెల 24 న మోడల్ కెరీర్ సెంటర్ గవర్నమెంట్ ఐటిఐ (టేకులపల్లి) ఖమ్మం నందు దుబాయ్ బైక్ రైడ్ ఎన్రోల్మెంట్ నిర్వహిస్తున్నట్లు ఆసక్తి అర్హత గల అభ్యర్థులు ఇంటర్వ్యూకు సంబంధిత సర్టిఫికెట్లతో హాజరు కావాలని జిల్లా ఉపాధికల్పన అధికారిణి ఎన్. మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దుబాయ్ (యూఏఈ) లో బైక్ రైడర్స్ డెలివరీ బాయ్స్ కి అధిక డిమాండ్ ఉన్నదని ఆకర్షణీయమైన జీతం ప్యాకేజీతో ఈ ఉద్యోగాలు ఉంటాయని సురక్షితమైన చట్టబద్ధమైన వలస మార్గాల ద్వారా అభ్యర్థులకు రిక్రూట్ మెంట్ కొరకు టామ్ కామ్ సహాయం చేస్తుందని తెలిపారు. ఈ ఉద్యోగాలకు అభ్యర్థులు 21 నుండి 40 వయస్సు కలిగి తప్పనిసరిగా పదవ తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండి, కనీసం మూడు సంవత్సరాల ఇండియన్ టూవీలర్ డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు పాస్పోర్ట్ తప్పనిసరిగా ఉండాలని ఏదైనా ఫుడ్ డెలివరీలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని మరిన్ని వివరాల కోసం టామ్ కామ్ వెబ్సైటు లేదా 9440049861, 9440050951, 9440051452 నందు సంప్రదించాలని ఉపాధికల్పన అధికారిణి పేర్కొన్నారు.

యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దు

-పోలీస్ కమిషనర్ సునీల్ దత్

గంజాయి మరియు మ దార్థాల నియంత్రణపై
అవగా సదస్సు
కల్లూరు

ఖమ్మం /అక్షిత బ్యూరో :

యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.మత్తు పధార్థాలకు అలవాటు పడిన వారితో పాటు వారి తల్లిదండ్రులకు మత్తు పదార్థాలతో కలిగే దుష్ప్రయోజనాలపై సత్తుపల్లి పోలీస్టేషన్ లో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ గత నెలలో గంజాయి సప్లై చేస్తూ పట్టుబడిన కేసులో నిందుతులను విచారించగా సత్తుపల్లి ప్రాంతాలలో కొంతమందికి గంజాయి సప్లై చేసినట్లు తెలిసిందని అన్నారు. ఈ నేపథ్యంలో గంజాయి సేవించిన వారందరిని గుర్తించి వారితో పాటు వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ అవగాహన కల్పించేందుకు ఈ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ముఖ్యంగా డ్రగ్స్ మహమ్మారి అత్యంత భయంకరమైన వ్యసనమని మత్తు పదార్థాలు గంజాయి లాంటివి శరీరానికి హానిచేయడంతో పాటు జీవితాలను అంధకారంలోకి నెట్టివేస్తాయని చెప్పారు. విద్యార్థులు యువత చెడు వ్యసనాలు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ గంజాయి బారిన పడి ఎంతో మంది జీవితాలు దుర్భరమయ్యాయని తెలిపారు. డ్రగ్స్ గంజాయి వంటివి సేవించడం వల్ల మత్తులో విచక్షణ కోల్పోతారని ఆ సమయంలో ఎటువంటి అనార్థాలకు పాల్పడుతారో తెలియని పరిస్థితి నెలకొంటుందన్నారు.ఆ క్షణం చేసే తప్పుతో జీవితాంతం పోలీస్ స్టేషన్ కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందని చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లల నడవడికను అలవాట్లను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు.గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల బారిన పడిన యువకులు సత్ప్రవర్తనతో మంచి మార్గంలో నడుచుకోవడానికి ఈ కార్యక్రమం మంచి మార్గమని అన్నారు. మాదక ద్రవ్యాల అలవాటు మానుకోలేని వారిని డి అడిక్షన్ సెంటర్లకు పంపి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుంది తెలియజేశారు. గంజాయికి అలవాటు పడి మానుకో లేని పరిస్థితి ఉన్న వారికి ప్రభుత్వం వారు ఏర్పాటు చేయబడిన డి అడిక్షన్ సెంటర్ లో ఉచితంగా కౌన్సిలింగ్ అందించడం జరుగుతుందని మీ చుట్టుపక్కల లేదా మీ యొక్క గ్రామాల్లో ఎవరైనా గంజాయి కి అలవాటు పడిన పరిస్థితి ఉంటే వారి యొక్క వివరాలను తెలపాల్సిందిగా సూచించారు.గంజాయి అక్రమ రవాణా చేయడంతో పాటు మత్తు పదార్థాలు వినియోగాన్ని ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా అన్నారు.అనంతరం సత్తుపల్లి పోలీస్ స్టేషన్ సందర్శించిన పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. అక్రమ రవాణా నియంత్రించాలని దొంగతనాలు కట్టడికి రాష్ట్ర సరిహద్దు వద్ద వాహనాల తనిఖీలు విస్తృతంగా చేపట్టాలని అన్నారు. ఆనంతరం పోలీస్ స్టేషన్ అవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో కల్లూరు ఏసీపీ రఘు సిఐ కిరణ్ పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే మాటలు ఖండించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

- భూములు కొనుగోలు చెయ్యమని చెప్పించింది ఎవరు....?

- బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడేగా కొనుగోలు జరిగింది

- నిందలు వేయడం సమంజసం కాదు

రామన్నపేట అక్షిత ప్రతినిధి

రామన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేయబోయే అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ కి కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇస్తుంది అనే విషయం మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అనడం విడ్డూరమని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. కాంగ్రెస్ పార్టీ మీద నిందలు వేయడం దారుణమని ఇక్కడ భూములు కొన్నప్పుడు టిఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీ పాత్రతోనే ఇక్కడ భూములు కొనుగోలు చేశారని అన్నారు తెలంగాణ ప్రభుత్వంకి ఇచ్చిన 100 కోట్ల రూపాయలు స్కిల్ డెవలప్మెంట్ కు ఇచ్చారని అన్నారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదోని గ్రూప్ వారిని కలిసినట్టు ఆరోపణలు చేసిన వారు ఆధారాలతో బయటపెట్టాలని అన్నారు కాంగ్రెస్ పార్టీ నుండి హైకోర్టులో ప్రైవేటు వేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు ప్రజాభిప్రాయ సేకరణలో అఖిలపక్షంతో కలిసి అందరిని కలుపుకొని ముందుకు పోతామని అన్నారు సిమెంట్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయకుండా అడ్డుకోవడానికి కాంగ్రెస్ పార్టీ ముందు ఉన్నదని అన్నారు అఖిలపక్షాల నిర్ణయం మేరకే మేము కూడా ముందుకు వెళున్నామని అన్నారు అక్కడ భూములు కొనుగోలు చేసిన సమయంలో రైతులకు బెదిరింపులు పాల్పడి వారికి భూములు పెంచారని అన్నారు అక్కడ భూములు కొనుగోలు చేసే సమయంలో ప్రధాన కారణం మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అని కొనియాడారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాటలను కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండిస్తూ దేనికైనా సిద్ధం అని అన్నారు.

తల్లిని గెంటేసిన తనయులు

అక్కున చేర్చుకున్న సబ్ కలెక్టర్

వృద్ధాశ్రమంలో చేర్పించిన నారాయణ అమిత్.

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

కన్న కొడుకులు ఇంటి నుండి తల్లిని కొడుకులు వెళ్లగొడితే వృద్ధాశ్రమంలో చేర్పించిన మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్. కన్న కొడుకులకు ఆ తల్లి భారమైంది వృద్ధాప్యంలో అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న ఆమెను ఆదరించాల్సింది పోయి ఇంట్లో నుండి గెంటీ వేసిన అమానవీయ సంఘటన జరిగింది. నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం కొండ్రపోల్ గ్రామానికి చెందిన సొడోజు లక్ష్మమ్మకు ఇద్దరు ఎల్కుమారులు నరసింహచారి, వినోద్ చారిలు ఎలక్ట్రిషియన్ గా పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఇటీవల లక్ష్మమ్మ అనారోగ్యానికి గురికావడంతో ఆసుపత్రిలో చేర్పించిన కుమారులు ఆమె పేరు మీద ఉన్న భూమిని తనఖా బెట్టి డబ్బులు తెచ్చుకున్నారు. వాటర్ బాటిల్ నుండి లెక్క కట్టి ఆమె డబ్బులను వాడుకున్నారు. గత కొంతకాలం నుండి తిండి పెట్టకపోగా వేధింపులకు గురి చేస్తున్నారు. అంతేగాక ఆసుపత్రి నుండి ఇంటికి వచ్చిన తల్లి లక్ష్మమ్మని సాకలేమని భార్యల చేత ఇంటి నుండి వెళ్లగొట్టారు. దిక్కుతోచని స్థితిలో మంగళవారం లక్ష్మమ్మ మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ అమిత్ ను ఎల్ఆశ్రయించింది. తన కొడుకులు తన ఆలన పాలన చూడకపోగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసింది తన కుమారులపై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయవలసిందిగా కోరింది. దీంతో స్పందించిన సబ్ కలెక్టర్ ఆమెను తాత్కాలికంగా మిర్యాలగూడ మండలం అవంతిపురం వృద్ధాశ్రమంలో ఉండమన్నారు. కొడుకులను పిలిచి మాట్లాడుతానని, న్యాయం చేస్తానని చెప్పారని ఆమె తెలిపారు.

మృతుని కుటుంబానికి అండగా బాల్య మిత్రులు

రాయపర్తి అక్షిత ప్రతినిధి

అకాల మృతి చెందిన స్నేహితుని కుటుంబానికి చిన్నప్పుడు కలిసి మెలసి చదువుకున్న స్నేహితులు అండగా నిలవాలనుకున్నారు మండలంలోని మహబూబ్ నగర్ గ్రామానికి చెందిన గూడ చిరంజీవి గత కొద్ది రోజుల కిందట ఓ ప్రమాదంలో మృతి చెందాడు. పేద కుటుంబానికి చెందిన అతనికి భార్య, ఓ కుమారుడు, కుమార్తె ఉన్నారు. 2000-2001 లో తొర్రూర్ మండలం మడూరు సమీపంలోని నవోదయ హై స్కూల్ లో అతనితో పాటు కలిసి చదువుకున్న తోటి స్నేహితులు అందరూ కలిసి రూ. 50 వేల చెక్కును మంగళవారం చిరంజీవి కుటుంబ సభ్యులకు అందించారు. పిల్లల పేరుపై ఫిక్స్ డ్ డిపాజిట్ చేయించాలని కోరారు. తమ వంతు సహాయం వారికి కొంత ఆసరా అవుతుందని వారు అన్నారు. స్నేహితుని కుటుంబానికి ఆసరగా నిలిచిన మిత్రులను పలువురు గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గాదె హేమలత రవీందర్ రెడ్డి, స్నేహితులు సంపత్ కుమార్, స్వామి, శివరంజన్, భూక్య నీలిమ, కిరణ్, శ్రీనివాస్ రెడ్డి, బాలాజీ, చక్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ హాస్టల్ విద్యార్థి ఆత్మహత్యాయత్నం

సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:

అపస్మారక స్థితిలోకి విద్యార్థి చికిత్స నిమిత్తం మొదట జనరల్ ఆసుపత్రికి తర్వాత ప్రైవేట్ ఆసుపత్రికిరెండు రోజులు అబ్జర్వేషన్లో పెడితే కానీ చెప్పలేమన్న వైద్యులుసూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ హాస్టల్లో డిగ్రీ మొదటి సంవత్సరం విద్య అభ్యసిస్తున్న విద్యార్థి ఆత్మహత్యాయత్నం కు పాల్పడిన సంఘటన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ హాస్టల్లో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. మేళ్లచెరువుకు చెందిన విద్యార్థి శివమణి సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ హాస్టల్లో ఉంటూ డిగ్రీ మొదటి సంవత్సరం విద్యను అభ్యసిస్తున్నాడు. కాగా సోమవారం రాత్రి 10 గంటల ప్రాంతంలో గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నం కు ప్రయత్నించాడు. చుట్టుపక్కల వారు గమనించి వారించడంతో విద్యార్థి అపస్మారక స్థితిలోకి చేరుకున్నాడు. దీంతో విద్యార్థిని మొదట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించగా అక్కడ తగిన సౌకర్యాలు లేవని చెప్పడంతో ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యం చేయించారు. విద్యార్థి ఆత్మహత్యాయత్నం కు సంబంధించిన కారణాలు తెలియ రాకపోగా విద్యార్థి చదువు పేరుతో హాస్టల్లో ఉంటూ ఓ హాస్పిటల్లో పనిచేస్తున్నట్లు తెలిసింది. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు హాస్టల్లో ఉండాల్సిన వార్డెన్ ఉండకపోవడంతోనే విద్యార్థులు ఇష్టానుసారంగా హాస్టల్కు వచ్చి వెళు_న్నారు. సదరు విద్యార్థి ఏ కారణంతో ఆత్మహత్య యాత్నంకు ప్రయత్నించాడు... ఆ సమయంలో విద్యార్థి హాస్టల్లో కాకుండా బయట ఎందుకు ఉన్నాడు...అనేవి తెలియాల్సి ఉంది. హాస్టల్ వార్డెన్ స్థానికంగా ఉండకపోవడంతోనే ఇలాంటివి చోటు చేసుకుంటున్నాయని వార్డెన్ హాస్టల్ భారాన్ని వర్కర్లపై వదిలేసి తాను సమయపాలన లేకుండా ఇష్టానుసారంగా వచ్చి వెళుతుండడంతో విద్యార్థులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. హాస్టల్ ఎదుట కనీసం బోర్డుపై తన పేరు కూడా ఎక్కించుకోకపోవడం గతంలో పనిచేసిన వార్డెన్ పేరుతోనే బోర్డు ఉండడంతో విధుల పట్ల సదరు వార్డెన్ కు ఉన్న నిర్లక్ష్యం అర్థమవుతుంది. ఈ విద్యార్థి ఒక్కడే చదువు పేరుతో బయట పనిచేస్తున్నాడా లేక మరెవరైనా ఇలా పనిచేస్తూన్నారా అనే విషయాలను ఉన్నత అధికారులు తేల్చాల్సి ఉంది.

విద్యార్థుల స్కాలర్షిప్‌లను 20 వేలకు పెంచాలి కలెక్టర్‌కు వినతి

-జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్

ఖమ్మం/అక్షిత బ్యూరో :

రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీ ఏబీసీ మైనారిటీ విద్యార్థులకు ఫీజులు బకాయిలు చెల్లించకుండా ఏళ్లు తరబడి జాప్యం చేస్తుంది.వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వాటిని విడుదల చేయాలని మంగళవారం నాడు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూడేపల్లి కృష్ణ చారితో కలిసి కలెక్టర్ కి వినతి పత్రాన్ని అందించారు. అనంతరం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాలేజి కోర్సులు చదివే 20 లక్షల మంది విద్యార్థులకు ఫీజులు స్కాలర్ షిప్ లకు ఇవ్వటానికి బడ్జెటు ఉండదా ? ప్రభుత్వం వచ్చి పది నెలలు గడిచిన కూడా విద్యార్థుల స్కాలర్షిప్ ఇవ్వకపోవడం మరియు కనీసం కొనసాగుతున్న స్కిములకు కూడ బడ్జెట్ ఇవ్వడం లేదు అని ఫీజుల బకాయిలు ప్రభుత్వం చెల్లించకపోవడంతో కాలేజీ లెక్చరర్లకు జీతాలు చెల్లించే పరిస్థితి కూడా లేదు అని అద్దె భవనాలకు అద్దె చెల్లించకపోవడంతో చాలా దారుణం అని అన్నారు.కాలేజీ యాజమాన్యాలు అప్పుల పాలై నానా ఇబ్బందులు పడుతున్నారు అని శ్రీనివాస్ అన్నారు.పేద కులాలు చదువుకోవడానికి ఫీజులు ఇవ్వకుండా స్కాలర్ షిప్లు ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారు అని ఇంజనీరింగ్ /ఎంబీఏ/ఎంసీఏ/పీజీ/డిగ్రీ/ఇంటర్ తదితర కాలేజీ కోర్సులు చదివే బీసీ విద్యార్థుల మొత్తం ఫీజుల స్కీమును పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థులకు ఇస్తున్న మాదిరిగానే బిసి ఈబిసి విద్యార్థులకు కూడా పూర్తి ఫీజులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు . ప్రస్తుతం ఇంజినీరింగ్ ఫార్మసి మెడికల్ పిజి డిగ్రీ ఇంటర్ విద్యార్థులకు సగం ఫీజులు మాత్రమే మంజూరు చేస్తున్నారు అని మిగితా ఫీజులు కట్టలేక చాలామంది విద్యార్థులు చదువు మానేస్తున్నారు అని మొత్తం ఫీజులు మంజూరు చేస్తే ప్రభుత్వానికి అదనంగా 150 కోట్లు మాత్రమే భారం పడుతుంది అని పెరిగిన ధరల ప్రకారం డే స్కాలర్స్ స్కాలర్ షిప్స్ ను సంవత్సరానికి రూ.5500 నుంచి 20 వేలకు పెంచాలని శ్రీనివాస్ పేర్కొన్నారు.గత 8 సంవత్సరాల కాలంలో నిత్యవసర ధరలు పప్పు నూనెలు కూరగాయలు ఇతర ఆహార వస్తువుల ధరలు ఇంటి అద్దె రెండు నుంచి నాలుగు రెట్లు పెరిగాయి.పెరిగిన ధరల ప్రకారం స్కాలర్షిప్ లను పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎస్సీ ఎస్టీ బీసీ ఈ బీసీ మైనారిటీ విద్యార్థుల గత రెండు సం ఫీజుల బకాయిలు 4 వేల కోట్లు వెంటనే చెల్లించాలి ఇంజనీరింగ్ పిజి డిగ్రీ ఇంటర్ తదితర కాలేజి కోర్సులు చదివే బీసీ ఇబీసీ విద్యార్థుల పూర్తి ఫీజులు మంజూరు చేయాలన్నారు.ఈ స్కీమును 2008 పెట్టినట్లుగా యదాతథంగా ఆమలు చేయాలి.కాలేజి ద్యార్థులకు సంవత్సరం కు 20 వేల స్కాలర్ షిప్ ప్రతి విద్యార్థికి నుంజూరుచేయాలి ఇంటర్ మీడియట్ కోర్సులు చదివే విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్ రేటు రూ.1800 నుండి రూ.15 వేలకు పెంచాలి.విదేశీ విద్యాకు అమెరికా ఇంగ్లాండ్ కెనడా ఆస్టేలియా లో చదివే విద్యార్థులందరికి రూ. 20 లక్షల స్టై ఫండు మంజూరు చేయాలి.బిసి కాలేజి హాస్టళ్లకు గురుకుల పాఠశాలలకు స్వంత భవనాలు నిర్మించాలి.బిసి స్టడీ సర్కిల్ బడ్జెట్ ను 200 కోట్లకు పెంచాలి.అన్ని ఉద్యోగ పోటీ పరీక్షలకు కోచింగ్ ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగనబోయిన పుల్లారావు ఖమ్మం నగర అధ్యక్షులు గద్దె వెంకటరామయ్య ఖమ్మం నగర ప్రధాన కార్యదర్శి కే నాగేశ్వరరావు బలుసుపాటి ధనేశ్వరరావు వెంకటేశ్వర తదితరులు ఉన్నారు.

కాలుష్య కారక అదాని సిమెంట్ పరిశ్రమ మాకు వద్దు అంటూ ఉరితాళ్లతో కార్మికుల నిరసన

కల్లూరి మల్లేశం సిఐటియు జిల్లా కార్యదర్శి

రామన్నపేట అక్షిత ప్రతినిధి

ప్రజల ప్రాణాలను హరించే అదానీ సిమెంట్ కాలుష్య కారక పరిశ్రమ వస్తే మా బతుకులకు ఉరే అంటూ అదానీ పరిశ్రమ గేటుముందు సిఐటియు ఆద్వర్యంలో ఉరితాళ్లతో కార్మికుల నిరసన తెలియజేశారు .మంగళవారం కొమ్మాయిగూడెం , రామన్నపేట పరిధిలో రాబోతున్న అదానీ అంబుజా సిమెంట్ పరిశ్రమ ముందు కార్మికులు ఉరి తాళ్లతో నిరసన తెలియజేశారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం మాట్లాడుతూ సిమెంట్ పరిశ్రమ వాల్ల మొత్తం ప్రాంతమంతా వాయు నీటి , శబ్ద కాలుష్యం అవుతుందని పలితంగా అస్తమా మరియు గుండె సంబంధిత వ్యాధులు, చర్మ వ్యాధులు వస్తాయని శబ్ద కాలుష్యంతో ప్రజలలో మతిమరుపు వచ్చే ప్రమాదం ఉన్నదని అనేక అధ్యయనాలు తెలియజేస్తున్నాయని తెలియజేశారు.ప్రజల ప్రాణాలకు హాని కలిగించే పరిశ్రమ ఆలోచన ను ప్రభుత్వం ఉపసంహరిచుకోవాలని రేపు జరిగే ప్రజాభిప్రాయ సేకరణలో రాజకీయాలకు అతిథంగా ప్రజలు , ప్రజాస్వామిక వాదులు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ గొరిగే సోములు,సిఐటియు జిల్లా కమిటి సభ్యులు బండెల భిక్షం , నాయకులు గాదె నరేందర్ ,గాదె కృష్ణ ,వంగాల మారయ్య, నకిరికంటి రాము ,మోటి అంజయ్య ,ఏనుగ నరసింహ ,రేగు జంగయ్య, గొరిగ మల్లేశం,రాసాల రమేష్ , షానగండ వెంకటేశ్వర్లు, తరిగొప్పుల వెంకట్ రెడ్డి,తన్నీరు దుర్గారావు తదితరులు పాల్గొన్నారు .

సంక్షేమ నాయకునికి పుట్టినరోజు శుభాకాంక్షల వెల్లువ..

మేడ్చల్, అక్షిత బ్యూరో :

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పేట్ బషీరాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతి నిధులు కుత్బుల్లాపూర్ జర్నలిస్టులు నాయకులు కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ని కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ఇళ్లలో నిర్వహించనున్న శుభకార్యాలకు ఎమ్మెల్యే ని ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికలు అందజేశారు..

జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న టీయూడబ్ల్యూజే..

టీ ఎస్ యూడబ్లూజేయు నుండి టీయూడబ్ల్యూజే లో చేరిన పలువురు శేరిలింగంపల్లి జర్నలిస్టులు

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (TUWJ)
శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్
Regd No : 76/2014
సర్వసభ్య సమావేశం

తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న యూనియన్ టీయూడబ్ల్యూజే అని యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకులు అభిప్రాయపడ్డారు. టీయూడబ్ల్యూజే అధ్యక్షుడు, మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ ఆధ్వర్యంలో గతంలో ప్రభుత్వం నుంచి భారీ ఎత్తున నిధులను తీసుకువచ్చి జర్నలిస్టుల సంక్షేమం కోసం వెచ్చించిన ఘనత టియుడబ్ల్యూజేదని అన్నారు. శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం నియోజకవర్గ పరిధిలోని చందానగర్ లో నిర్వహించారు. చందానగర్ లోని పీజెఆర్ స్టేడియంలో నిర్వహించిన ఈ సమావేశానికి టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి పైళ్ల విట్టల్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్, ఉపాధ్యక్షుడు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సాగర్ లు హాజరయ్యారు. శేరిలింగంపల్లి మండల పరిధిలోని దాదాపు 120 మంది జర్నలిస్టులు పాల్గొన్న ఈ సమావేశంలో యూనియన్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్టులను ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో భాగస్వాములను చేసి రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన ఘనత టియుడబ్ల్యూజేదని అన్నారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం మీడియా అకాడమీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన టీయూడబ్ల్యూజే అధ్యక్షుడు అల్లం నారాయణ సారథ్యంలో జర్నలిస్టుల సంక్షేమానికి ఎనలేని కృషి చేసిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న అక్రిడేషన్ కార్డుల కంటే రాష్ట్ర ప్రత్యేక రాష్ట్రంలో రెండింతల కార్డులను జారీ చేయించిన ఘనత టీయూడబ్ల్యూజెదని అన్నారు. జర్నలిస్టుల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా హెల్త్ కార్డులను సాధించిన విషయాన్ని గుర్తు చేశారు. టీయూడబ్ల్యూజేను విమర్శించే ఇతర యూనియన్లు ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయి నిధులను రాబట్టాలని సవాలు విసిరారు. శేరిలింగంపల్లి మండల పరిధిలో దశాబ్దాలుగా జర్నలిస్టులు ఎదురుచూస్తున్న సొంతింటి కలను సాకారం చేసేందుకు ముందుకు వచ్చిన టియుడబ్ల్యూజే, అందుకు అనుగుణంగా నియోజకవర్గ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సహకారంతో గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు చందానగర్ లోని సర్వేనెంబర్ 174లో ఒక ఎకరం స్థలాన్ని మంజూరు చేయించుకున్న విషయాన్ని గుర్తు చేశారు. దీంతోపాటు ఈ భూమి పక్కనే ఉన్న సర్వే నెంబర్ 152లోని మరో 1 ఎకరం స్థలాన్ని జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం కేటాయించాలని టియుడబ్ల్యూజే తీవ్ర ప్రయత్నాలు చేస్తుందన్నారు. ఇందులో భాగంగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి గత ఫిబ్రవరిలో వినతి పత్రం సమర్పించి సదరు స్థలం కోసం క్రమం తప్పకుండా ఎమ్మెల్యే, అధికారులు, ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకు వెళుతున్నామని అన్నారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, ప్రభుత్వ పెద్దలు, అధికారుల సహకారంతో త్వరలోనే జర్నలిస్టుల సొంతింటి కలను పూర్తిస్థాయిలో సహకారం చేసుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు.

టీయూడబ్ల్యూజే లో చేరిన పలువురు సీనియర్ జర్నలిస్టులు

ఈ సందర్భంగా పలువురు శేరిలింగంపల్లి సీనియర్ జర్నలిస్టులు టిఎస్ యుడబ్ల్యూజే నుండి టియుడబ్ల్యూజేలో చేరారు. రాష్ట్ర, జిల్లా నాయకుల సమక్షంలో టీఎస్ యు డబ్ల్యూజే ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు కే శ్రీనివాస్ గౌడ్, మాజీ ప్రధాన కార్యదర్శి అశోక్ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు సత్యనారాయణ, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు మల్లేష్ తదితరులు టీయూడబ్ల్యూజేలో చేరారు. ఈ సందర్భంగా కొత్తగా యూనియన్ లో చేరిన వారిని శాలువాలతో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మెట్టు జగన్ రెడ్డి, టెంజు సలహాదారుడు రవీందర్ రెడ్డి, ప్రెస్ క్లబ్ మాజీ ప్రధాన కార్యదర్శి వినయ్ కుమార్, కోశాధికారి లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు గౌడుగు శ్రీనివాస్, సురేష్, ఖదీర్, రాజు, టెంజు అధ్యక్షుడు పి.సాగర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి కె. కిషోర్ కుమార్, ప్రధాన సలహాదారులు ఎంఎం బేగ్, మారుతి కుమార్, సహాయ కార్యదర్శులు ఎల్లేష్, రాజేష్ గౌడ్, మల్లేష్ గౌడ్, అనిల్ కుమార్, రాజేష్ లతో పాటు జర్నలిస్టులు సుధాకర్, సతీష్ కుమార్, కృష్ణ సాగర్,రాజు సాగర్, కృష్ణ, ప్రభాకర్ రెడ్డి, హేమంత్ రెడ్డి, రామస్వామి,
సత్యం, ఆనంద్ గౌడ్, శర్ఫుద్దీన్,శశిధర్ శాస్త్రి, సురేష్, మహేష్, శివ కుమార్, ప్రశాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మహేష్ కుమార్, కృష్ణ, శైలజ, మల్లేష్ ,మూర్తి, దేవేందర్, కృష్ణమాచారి, బండి రామకృష్ణ గౌడ్, రవి ముదిరాజ్, శ్యామ్, సాయికృష్ణ రెడ్డి, గిరిబాబు, శ్రీనివాస్, మల్లని ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

అంకిత భావంతో పనిచేసి ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలి

-విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తుల మన్ననలు పొందండి

PRTU TS
అవగాహన సదస్సు

ఖమ్మం /అక్షిత బ్యూరో :

నూతన ఉపాధ్యాయుల అవగాహన సదస్సులో పిఆర్టీయూ జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు పిఆర్టీయూ జిల్లా శాఖ ఆధ్వర్యంలో పిఆర్టియు నూతన భవనంలో ఖమ్మం పరిసర ప్రాంత మండలాల నూతన ఉపాధ్యాయులకు సర్వీస్ మేటర్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. సర్వీస్ మేటర్స్ లీవ్ రూల్స్ పాఠశాలలో నిర్వహించే వివిధ రికార్డులు ఎస్ ఆర్ సర్వీస్ రిజిస్టర్ నిర్వహణ పాఠశాలలో ఉపయోగించే వివిద యాప్స్ వినియోగం పై ఏం పాపారావుజి విజయ్ అమృత్ కుమార్ టి రత్నకుమార్ ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నూతనంగా నియామకం కాబడిన ఉపాధ్యాయులు వృత్తి పట్ల అంకితభావంతో పనిచేసి విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తుల మన్ననలు పొంది తద్వారా ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. నూతన ఉపాధ్యాయులకు పిఆర్టీయూ ఎల్లవేళలా అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాధు లక్ష్మణరావు విజయ్ అమృత్ కుమార్ కే శేఖర్ రావు సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

కాల్వ ను మరమ్మతులు చేపట్టాలని కలెక్టర్‌కు వినతి...

జనగామ, అక్షిత ప్రతినిధి:

మాజీ మార్కెట్ చైర్మన్ మాసాపేట రవీందర్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ... బచ్చన్నపేట మండలం, నారాయణపురం-నక్కవానిగూడెం గ్రామాల మధ్య ఉన్న దేవాదుల ప్రాజెక్ట్ (తపాస్పల్లి రిజర్వాయర్ ఫస్ట్ ఫేజ్) కాల్వ మూడేళ్ల క్రితం వాగు దగ్గర తెగిపోవడంతో సాగునీరు వృథా అవుతున్నదని... ప్రజా వాణి' కార్యక్రమంలో కలెక్టర్ రిజ్వాన్ బాషా కు వినతి పత్రం అందజేయడం జరిగిందనితెలిపారు. నారాయణపురం వాగు లో నీరు నిల్వ ఉండేలా మరమ్మతు చర్యలు చేపట్టాలని పలువురు రైతులతో కలిసి కలెక్టర్ నీ కోరినట్లుగా వారు తెలిపారు.

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

మత్తుతో జీవితాలు చిత్తు చేసుకోవద్దు..

మాధకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్

కొడంగల్,అక్షిత ప్రతినిధి :

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకుయువత మాధకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఉజ్వల భవిష్యత్ కోసం బాటలు వేసుకోవాలని కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గి పట్టణంలో జిల్లా కలెక్టర్ సిక్తా నాయక్(ఐఏఎస్) జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్(ఐపీఎస్) పిలుపునిచ్చారు. మంగళవారం కోస్గి పట్టణంలోని స్టేడియం గ్రౌండ్లో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మాదకద్రవ్యాల నిరోధానికి ఎంతో ప్రాముఖ్యతను తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతినెల జిల్లా కలెక్టరేట్లో డ్రగ్స్ నిరోధ%శీ% పై జిల్లాస్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. యా%శీ%టీ డ్రగ్స్ కార్యక్రమాల్లో భాగంగానే జిల్లాలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని, మొదటగా కోసిగిలోనే ఈ అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. మన జిల్లాలో డ్రగ్స్ ప్రభావం అంతగా లేకున్నా, హైదరాబాద్ లాంటి మహానగర%శీ% ప్రభావం పట్టణ ప్రాంతాలపై ఉంటుందని, డ్రగ్స్ మహమ్మారిని ప్రారంభ దశలోనే గుర్తించి నిర్మూలించాల్సిన అవసరం ఉందన్నారు. డ్రగ్స్ విక్రయ దారులు యువతనే లక్ష్యంగా చేసుకొని తమ కార్యకలాపాలను కొనసాగిస్తారని, దీనిపై యువత చైతన్యం కలిగి ఉండాలన్నారు. మన పరిసరాలలో ఎవరైనా డ్రగ్స్ విక్రయిస్తున్నారని తెలిస్తే సామాజిక బాధ్యతగా అధికారులకు సమాచారం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలోని అన్ని కళాశాలలో ఏర్పాటుచేసిన యాంటీ డ్రగ్స్ క్లబ్ లు సమర్థవంతంగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. నారాయణపేట జిల్లాతో పాటు, కొడంగల్ నియోజకవర్గం కూడా డ్రగ్స్ నిషేధిత ప్రాంతాలుగా మార్చేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ మాట్లాడుతూ... మాదకద్రవ్యాల దుర్వినియోగ%శీ% పై జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టి పెద్దఎత్తున విద్యార్థులకు యువతకు అవగాహన కల్పిస్తున్నామని మరియు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తు వైపు ముందుకు సాగాలన్నారు.

సమాజంలో ప్రభుత్వం నిషేధించిన కొన్ని రకాల మాదక ద్రవ్యాలు సమూలంగా నిర్మూలించటలో యువత పోలీసువారికి సహకరించుటలో కీలక పాత్ర పోషించాలని కోరారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడడం వలన క్రమేపి ఆరోగ్యం క్షీణించడంతో పాటు అది ఒక వ్యసనంగా మారుతుందని, నేర ప్రవృత్తి వైపు దారితీస్తుందన్న విషయం గమనించాలని పేర్కొన్నారు. తద్వారా కుటుంబ సభ్యుల సత్సంబంధాలుకు దూరమవుతారని అన్నారు. చెడు అలవాట్లకు బానిసై, యువత చెడిపోవద్దని ఆయన సూచించారు. మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా దాని నుండి ఆదిలోనే తుంచి వేయాలని కోరారు. ఎవరైనా నిషేధిత మాదక ద్రవ్యాల యొక్క సమాచారాని తెలియజేసిన వివరాలు గోప్యంగా ఉంచి అట్టి వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. డ్రగ్స్ సమాచారం తెలిస్తే సెల్:8712671111 లేదా టోల్ ఫ్రీ నెంబర్ 14446 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. డ్రగ్స్, గంజాయి, కోకెన్ లాంటి మత్తు పదార్థాలు విక్రయించిన వారికి కఠిన శిక్షలు తప్పవు అని ఎస్పీ హెచ్చరించారు. అవి నిర్మూలించాలంటే ప్రజలు యువత పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. అనంతరం యాంటీ డ్రగ్స్ పై విద్యార్థులు, యువత, ఉపాధ్యాయులు అధికారులతో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయకుమార్, డిఆర్డిఓ మొగులప్ప, కోస్గి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు డ్రగ్స్ వాడటం వల్ల కలిగే నష్టాలను వివరించారు. యా%శీ%టీ డ్రగ్స్ పై చేపట్టిన సంతకాల సేకరణలో కలెక్టర్, ఎస్పీ, పుర ప్రముఖులు సంతకాలు చేశారు. అనంతరం మాదకద్రవ్యాలు నిరోధం(సే నో టు డ్రగ్స్)పై విద్యార్థుల అవగాహన ర్యాలీ ని జిల్లా కలెక్టర్, ఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు. స్థానిక శివాజీ చౌక్ నుంచి రామాలయం వరకు కలెక్టర్, ఎస్పీ విద్యార్థులతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కోస్గి సిఐ దస్రు నాయక్, ఎస్ఐ బాల్ రాజ్, తహసిల్దార్ బక్క శ్రీనివాసులు, మార్కెట్ చైర్మన్ భీమప్ప, వైస్ చైర్మన్ గిరి ప్రసాద్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు భీమ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రఘు వర్ధన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీధర్, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ANTI DRUG ABUSE AND ILLICIT TRAFFICKING
మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా

ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎస్.ఆర్ శంకరన్ జయంతి కార్యక్రమము..

Oct 22, 2024 11:58

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..

మంగళవారం రోజు ఉదయము గచ్చిబౌలి డివిజన్ పరిధిలో గల మండల విద్యాధికారి కార్యాలయము వెనుక ఉన్న భవిత సెంటర్ నందు శంకరన్ జయంతి కార్యక్రమాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ డైరెక్టర్ జిల్ మల్లేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శంకరన్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ భవిత సెంటర్ లో ఉన్న విద్యార్థులకు పండ్లు, బిస్కెట్లు మరియు స్టడీ మెటీరియల్స్ (నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్ళు, షార్ప్ నర్లు, ఎరేజర్లు మొదలగునవి) పంపిణీ చేసి తదనంతరం మాట్లాడుతూ ఎస్. ఆర్. శంకరన్ గా ప్రసిద్ధిచెందిన సిరిగలత్తూర్ రామనాధన్ శంకరన్ తమిళనాడులోని తంజావూరు జిల్లా సిరిగలత్తూరు గ్రామంలో 1934 అక్టోబర్ 22న జన్మించారు. శంకరన్ తండ్రి రైల్వేగార్డుగా పనిచేసేవారు. తండ్రి ఉద్యోగరీత్యా వివిధ రాష్ట్రాలకు బదిలీ అయి వెళుతుండటంతో ఆయన చదువు వివిధ ప్రాంతాలలో కొనసాగింది. మద్రాసు లయోలా కళాశాలలో బి.కాం. ఆనర్స్ చదివారు. మధురైలోని కళాశాలలో కొంతకాలం కామర్స్ లెక్చరర్గా పనిచేశారు. ఎస్.ఆర్. శంకరన్ గారు 1957 బ్యాచ్కు చెందిన ఐఏఎస్ అధికారి. నెల్లూరు జిల్లా కలెక్టరుగా, సాంఘిక సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శిగా, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శిగా, త్రిపుర రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పలు హోదాల్లో పనిచేసిన ఆయన 1992లో పదవీ విరమణ చేశారు. పెళ్ళి చేసుకుంటే పేదల కోసం పూర్తిగా పని చేయాలన్న ఆలోచనకు ఆటంకం కలుగుతుందని బ్రహ్మచారిగానే ఉండిపోయారు. సమైక్య ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంలో కార్యదర్శిగా, ముఖ్య కార్యదర్శిగా పనిచేశారు. ఆయన సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ను ప్రతిపాదించినా శంకరన్ తిరస్కరించారు. 1987లో నక్సల్స్ ఖైదీలను విడుదల చేయాలని కోరుతూ మావోయిస్టు పార్టీ అప్పట్లో పీపుల్స్వార్ శంకరన్ను తూర్పుగోదావరి జిల్లాలో కిడ్నాప్ చేసింది. పేదలు, దళితుల తరఫున గట్టిగా వాదనను వినిపించేవారు బొగ్గు గనులను జాతీయం చేయడంలోనూ, వెట్టి చాకిరీని నిర్మూలించడంలోనూ ఆయన కీలక పాత్ర పోషించారు. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల అభివృద్ధే ధ్యేయంగా పనిచేశారు. గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శిగా ఆహారహక్కు చట్టాన్ని అమల్లోకి తెచ్చారు. రాష్ట్రంలో పోలీసు ఎన్కౌంటర్లు, నక్సల్ ప్రతిహింసల కారణంగా నెలకొన్న పరిస్థితులతో కలత చెందిన ఆయన శాంతియుత వాతావరణం ఏర్పడేందుకు కృషి చేశారు. 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత జరిగిన శాంతి చర్చల్లో ప్రధాన భూమిక పోషించారు. దేశవ్యాప్తంగా ఐటీడీఏల ఏర్పాటులో ప్రముఖపాత్ర పోషించారు. ఆయన రాష్ట్ర ప్రభుత్వంలో పనిచేసిన కాలంలోనే ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం మార్గదర్శకాలు మరియు నిబంధనలను రూపొందించారు. ఎస్సీ, ఎస్టీ కార్పోరేషన్లకు ఊపిరి పోశారు. ఎస్సీ, ఎస్టీ జనాభా ప్రాతిపదికన దామాషా పద్ధతిలో రాష్ట్ర బడ్జెట్లో నిధులు కేటాయించేందుకు ఎస్సీ ఉప ప్రణాళిక (ఎస్సీఎస్పీ), గిరిజన ఉప ప్రణాళికలకు (టీఎస్పీ) రూపకల్పన చేశారు. ప్రజల వద్దకు పాలన అంటే ఎలా ఉంటుందో ఆచరణలో చూపించారు.

పి డి ఎస్ యు విద్యార్థులు విప్లవ సమాజానికి పునాదులు

సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్,

సూర్యాపేట,అక్షిత ప్రతినిధి :

1974లో చారిత్రాత్మక అవసరంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆవిర్భవించింది అన్నారు. కమ్యూనిస్టులు ఆంధ్ర జన సంఘం లేకపోతే ఆంధ్ర మహాసభ లేదన్నారు వారి ఉద్యమాల్ని పల్లెటూర్లలో ప్రజలను చైతన్య పరిచయాన్ని చెప్పారు. పి.డి.ఎస్.యు.లో ఉస్మానియా యూనివర్సిటీలో ఫిజిక్స్ లో గోల్డ్ మెడల్ సాధించి విద్యార్థి విప్లవాలకు అరుణ తారగా నిలిచిన కామ్రేడ్ జార్జి రెడ్డి ఆశయాలను సాధించాలన్నారు. విద్యార్థి అంటే కేవలం విద్యార్థి కాదని సమాజం మొత్తం విద్యార్థితో ముడిపడి ఉంటుందన్నారు శ్రీ శ్రీ, చరబండ రాజు విప్లవ గేయాలను స్మరించారు. నూతన మానవ పరిణామ క్రమం జరగాలంటే కాగే నెత్తుటితోనే సాధ్యమవుతుందన్నారు. నల్లగొండ జిల్లా ప్రగతిశీల ప్రజాస్వామ్య భావజాలానికి పురుడు పోసిందన్నారు. తెలంగాణ సాయుధ గెరిల్లా రైతాంగ పోరాట స్ఫూర్తితో, నక్సల్బరి, శ్రీకాకుళం, గోదావరిలోయ ప్రతిఘటన పోరాటాల ప్రేరణతో 1972 లో ఉస్మానియా యూనివర్సిటీ లో విప్లవ విద్యార్థి నాయకుడు జార్జిరెడ్డి నేతృత్వంలో పిడిఎస్ యు పురుడుపోసుకొని 74లో జె.సి.ఎస్ ప్రసాద్ నాయకత్వం లో పిడిఎస్ యు యుగా ఆర్భవించి నేటికి 50 వసంతాలు పూర్తి చేసుంటున్న పిడిఎస్ యు ఆవిర్భవించిన నాటి నుండి నేటి వరకు విద్యార్థి సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహించిందని అన్నారు. సామ్రాజ్యవాద, బడా పెట్టుబడిదారీ, అగ్రకుల బ్రాహ్మణ సంస్కృతికి వ్యతిరేకంగా పోరాడిందని అన్నారు. అర్ధవలస, అర్ధ భూస్వామ్య వ్యవస్థ స్థానంలో నూతన ప్రజాస్వామిక విప్లవ వ్యవస్థ నిర్మాణం కోసం బలమైన విప్లవ విద్యార్థి ఉద్యమాలను నడిపిందని అన్నారు. శాస్త్రీయ విద్య సాధనే లక్ష్యం గా విద్యార్థులను కూడా గట్టిందని అన్నారు. దోపిడీ, పీడన అసమానతలు,కులం,మతం లేని సమాజంకై ఉద్యమించినదని అన్నారు. అభివృద్ధి ముసుగులో

PDSU
PDSU
సందర్భంగా
విద్యార్థి ప్రదర్శన
PDSU

దోపిడీ పాలకవర్గాలు సాగించిన విధ్వంసకర విధానాలను పిడిఎస్ ఎడగట్టిందని ఈ క్రమంలోనే అనేక మంది జార్జిరెడ్డి, జే.సీ.ఎస్ ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, రంగవల్లి,మారోజు వీరన్న, చేరాలు,వరహాలు, కోలా శంకర్ లాంటి ఎందరో మెరికల్లాంటి విద్యార్థి యువ రత్నాలను కోల్పోయిందని అన్నారు. ఎన్ని నిర్బంధాలు, దాడులు ,రాజ్యహింస పెరిగినప్పటికి అడుగడుగునా రక్త మడుగు, పిడిఎస్ యు ముందడుగు అనే నినాదాలతో మరింత ఉద్యమాన్ని పదునెక్కించారని అన్నారు. దేశంలో కుల,మత అంతరాలు పోవాలని, దోపిడిలేని సమాజం రావాలని పి డి ఎస్ యు పోరాడుతున్నదని అందులో భాగంగానే పి డి ఎస్ యు సంస్థ కు 50 ఏండ్లు నిండాయని అందులో భాగంగానే అర్ధ శతాబ్ది ఉత్సావాలను సెప్టెంబర్ 15 నుండి 24 వరకు పి డి ఎస్ యు పిలుపునిచ్చిందని అందులో భాగంగా అక్టోబర్ , అక్టోబర్ 24న ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో పెద్దఎత్తున సభలు జరుగుతాయని ఈసభలకు పి.డి.ఎస్. యుపూర్వ మరియు ప్రస్తుత విద్యార్థులు, సానుభూతి పరులు, విద్యాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సభలో మాజీ పి.డి.ఎస్.యూ నాయకులు బొడ్డు శంకర్, మాజీ జిల్లా కార్యదర్శి కునుకుంట్ల సైదులు, వెంకట్ యాదవ్,గుండు వెంకన్న, అరుణోదయ జిల్లా కార్యదర్శి ఉదయగిరి, డివిజన్ అధ్యక్షులు తడకమళ్ల నాగమల్లు, గండు నగేష్, సామా నర్సిరెడ్డి,బొల్లె వెంకన్న, పి. డి. ఎస్. యు డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్, మాజీ పి.డి.ఎస్.యు నాయకులు బండి రవి, దుదిపాల ప్రవీణ్, దేసోజు మధు, వీరబోయిన తదితరులు పాల్గొన్నారు

బాలికలు లక్ష్యాలను చేరుకోవాలి...!

జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా...!!

జనగామ, అక్షిత ప్రతినిధి:

ప్రతీ అమ్మాయి బాగా చదువుకొని జీవితంలో ఉన్నతమైన స్థానం లో స్థిరపడాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. అక్టోబర్ 11 న అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు దసరా సెలవు లు ఉండడం తో..మంగళవారం కలెక్టరెట్ లోని కాన్ఫరెన్స్ హల్ లో జిల్లా మహిళా, శిశు, వికలాంగుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవకార్యక్రమాన్ని నిర్వహించారు. అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ తో కలిసి కలెక్టర్ పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... జిల్లా లోని మహిళల సంక్షేమం , బాలికల కోసం ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్టు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ లకు, పిల్లల కు సమయానికి పౌష్టికహారం, ప్రి ప్రైమరీ విద్య ను అందిస్తున్నమని, అలాగే వైద్య శాఖ ద్వారా జిల్లా లోని మహిళలకు, పిల్లల కు మెరుగైన వైద్యం అందిస్తూ ... మహిళ లు, పిల్లలు పూర్తి ఆరోగ్యవంతులుగా ఉండేలా వైద్య శాఖ సిబ్బంది కృషి చేస్తున్నారన్నారు. జిల్లా లో అనీమియా బాదితులు లేకుండా తగు చర్యలు చేపట్టామన్నారు. మహిళలు ఎదుర్కొనే సమస్య లకు సఖి సెంటర్ ద్వారా న్యాయపరమైన చేయూత ఇస్తున్నామని అలాగే మహిళా పోలీస్ ల ద్వారా మహిళల రక్షణ మీద స్పెషల్ ఫోకస్ పెడుతున్నామన్నారు. జిల్లా లోని విద్యార్థులలో 70 శాతం మంది బాలికలే ఉన్నారని... ఏ పోటిల్లో చూసిన టాప్ 10 లో బాలికలదే పై చేయిగా ఉంటుందన్నారు. మన జిల్లా లో క్రీడా పోటీలు, కల్చరల్ పోటీలు ఇలా ఏ పోటీలు నిర్వహించిన బాలికలే ఎక్కువ మంది ముందుకు రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ పోటీతత్వం ఎప్పటికి ఇలాగే కొనసాగాలని..ఇంటర్, డిగ్రీ తో చదువును ఆపేయకుండా.... పోటీ పరీక్ష లలో కూడా బాలికలు తమ ప్రతిభ ను చూపెట్టి

జీవితం లో మంచి ఉన్నత స్థానం లో సెటిల్ అవ్వాలన్నారు. అమ్మాయిలు భవిష్యత్ కోసం ఎన్నో సాధించాలని కలలు కంటూ ఉంటారని... ఆ కలలు సాకరం అయ్యేందుకు వారి తల్లిదండ్రులు కూడా ప్రోత్సహించాలన్నారు. చదువు తరువాత పెళ్లి చేసుకొని ఇంటికి పరిమితం కాకుండా... మీలో ఉన్న ప్రతిభ ను బయట పెట్టి... ఎవరి మీద ఆధారపడకుండా జీవితం లో మంచి స్టేజ్ లో స్థిర పడాలన్నారు. విద్యార్థులే కాకా జిల్లా లోని వివిధ శాఖల్లో కూడా మహిళా ఉద్యోగులు ఎక్కువగా ఉండడం గమనార్హం అన్నారు. అనంతరం బేటీ బచావో బేటీ పడావో పోస్టర్ ని కలెక్టర్, అదనపు కలెక్టర్ లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో కేజీవీబీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఫ్లోరెన్స్, డి ఆర్ డి ఓ పీడీ వసంత, అంగన్వాడీ టీచర్ లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు సమాజ శ్రేయస్సుకు పాటుపడాలి ,, డీఎస్పీ రవి

సూర్యాపేట,అక్షితప్రతినిధి :

మంగళవారం సూర్యాపేట పట్టణ కేంద్రం నందు ఎల్ –షడ్డాయి (ఐ. పి. సి) ప్రార్ధన మందిరం తాళ్లగడ్డ లో సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ ఆధ్వర్యంలో యువత వ్యసనములపై – బైబిల్ ఆధారిత కౌన్సిలింగ్ ట్రయినింగ్ ఒక దిన సెమినార్ “లైఫ్ ఛాలెంజ్ – ఇండియా” ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిధి గా సూర్యాపేట డి.యస్. పి. జి. రవి పాల్గొని మాట్లాడుతూ యువత ను సన్మార్గం లో నడిపించే ఈ ప్రోగ్రాం ను అభినందిస్తూ, మేము కూడా మా డిపార్ట్మెంట్ ద్వారా కౌన్సిలింగ్ ఇస్తున్నామని, మేము చేసే ఈ పనిలో పాస్టర్స్ వారు కూడా ఈ అవగాహనా సదస్సు నిర్వహించడం ఎంతో హర్షనీయం అనీ అన్నారు. బిషప్ రెవ. డా. యం. టైటస్ నిర్మల్ కుమార్ మరియు యస్. క్రాంతి కుమార్ ఆంధ్రప్రదేశ్ %ఒ% తెలంగాణా రాష్ట్రాల ట్రైనింగ్ కో – ఆర్డినేటర్ లు వ్యసనమలతో పోరాడే వారికి సహాయం చేద్దామా? రండి. దేశ యువతను కాపాడుకుందాం అనే ఆలోచన తో అద్భుతమైన ఒక దిన సెమినార్ మూడు ప్రాముఖ్యమైన అంశముల ద్వారా ట్రైనింగ్ వ్యసనము నుండి కోలుకొనుట, సంపూర్ణ రూపంతరం, శిష్య రికం ద్వారా మార్పు చెందుతారని అన్నారు ,నేటి భారతదేశంలో యవ్వనస్థులు మత్తు పదారర్ధములకు బానిసలై 19% యువకులు, 8% మహిళలు విచ్చలవిడిగా మత్తు పదార్ధములు, డ్రగ్స్, మద్యం, గంజాయి, గుట్కా సేవిస్తూన్నారని వీటి ద్వారా 60% నుండి 70% వరకు గృహహింసలు, విద్యార్థుల లో సెల్ ఫోన్ లకు బానిసలై అస్లీల దృశ్యాలు చూస్తూ,వారి బంగారు బౌషతును నిర్లక్ష్యం చేస్తూ పాడైపోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో పాస్టర్స్ గౌరవ సలహాదారులు రెవ. డా. పి. జాన్ మార్క్ (డబ్ల్యూ.యం. ఈ)ఆంధ్రప్రదేశ్ తెలంగాణా రాష్ట్రల డైరెక్టర్,సూర్యాపేట పట్టణ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు పాస్టర్ ఇంజమూరి గాబ్రియేల్, పాస్టర్ సి. హెచ్. శ్యామ్ ప్రసాద్ సువార్త చర్చ్ ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రల కో – ఆర్డినేటర్, బిషప్ ముల్లంగి జాకబ్ రాజు సూర్యాపేట జిల్లా డి. యం. డబ్ల్యూ. సి. ఉపాధ్యక్షులు, రెవ. డా. జలగం జేమ్స్ సూర్యాపేట నియోజకవర్గంఅధ్యక్షులు,రెవ. డా. బొక్క ఏలీయా రాజు, రెవ. డా. పంది మార్కు, పాస్టర్ కొండేటి లాజర్,పాస్టర్ ఉటుకూరి రాజు, పాస్టర్ గుంటూరు బాబు రావు,దాదాపు 55 మంది పాస్టర్స్ మరియు యువకులు తదితరులు పాల్గొన్నారు.

LIFE CHALLENGE INDIA
LIFE CHALLENGE INDIA

రాజకీయాలకు అతీతంగా పరిశ్రమను పారద్రోలుదాం

పర్యావరణ పరిరక్షణ వేదిక డిమాండ్

రామన్నపేట అక్షిత ప్రతినిధి

ఆదాని-అంబుజా సిమెంటు పరిశ్రమ ఏర్పాటు కొరకు రేపు జరిగే ప్రజాభిప్రాయ సేకరణను రాజకీయాల అతీతంగా ఒక్కటై వ్యతిరేకించి కాలుష్య పరిశ్రమను పారద్రోలాలని అఖిలపక్షాల నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పర్యావరణ పరిరక్షణ వేదిక అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ పరిశ్రమ మూలంగా రామన్నపేట పర్యావరణ ప్రజారోగ్యం దెబ్బతిని భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని. పరిశ్రమను వ్యతిరేకించి మన అభిప్రాయాన్ని స్వచ్ఛంగా చెప్పేందుకు అవకాశం ఉందని అందరూ ముక్తకంఠంగా ఏకాభిప్రాయంతోని వ్యతిరేకిస్తే కంపెనీ వెనుతిరుగుతుందని రాజకీయాలను పక్కనపెట్టి అందరము ఐక్యంగా కంపెనీకి వ్యతిరేకంగా ఉద్యమించాలని అన్నారు. గతంలో రామన్నపేటలో ఐక్య కార్యాచరణతో అనేక పోరాటాలు నిర్వహించి విజయాలు సాధించడం జరిగిందని. అదే స్ఫూర్తితో ముందుకు పోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి,పర్యావరణ పరిరక్షణ వేదిక మండల కన్వీనర్ జల్లెల పెంటయ్య ,కో కన్వీనర్ ఎండి రెహన్ ,కాంగ్రెస్ ,బిజెపి ,సిపిఐ టిడిపి ,బీఎస్పీ ,డిఎస్పీ నాయకులు పల్లపు దుర్గయ్య ,ఊట్కూరి నరసింహా, బొడ్డుపల్లి వెంకటేశం ,గోదాసు పృద్విరాజ్,ఎండి ఫజల్ బేగ్ జమీరుద్దీన్ ,నకిరేకంటి నరేందర్, గూనిరాజు ,కందుల హనుమంతు,గొరిగి సోములు తదితరులు పాల్గొన్నారు.

పిఏసిఎస్ వద్ద కొనుగోలు కేంద్రం ప్రారంభం

చేర్యాల అక్టోబర్ 22 అక్షిత ప్రతినిధి:

చేర్యాల మండలం కాశగుడిసెల గ్రామంలో మంగళవారం జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో పిఏసిఎస్ వద్ద కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొమ్ము రవి, పి ఎసిఎస్ చైర్మన్ మెరుగు కృష్ణ, ఏఎంసీ చైర్మన్ ఎన్ శ్వేత , కాశ గుడిసెల మాజీ సర్పంచ్ షేక్ సమీర్, మాజీ ఎంపీటీసీ తాటికొండ వేణు, మాజీ సర్పంచ్ రంగు శివశంకర్, కాశ గుడిసెల గ్రామ అధ్యక్షులు షరీఫ్, ఆకునూరు గ్రామ అధ్యక్షులు ఆకుల రాజు, మండల సోషల్ మీడియా అధ్యక్షులు అందె నాని, సీనియర్ నాయకులు కరెడ్ల మాధవరెడ్డి, వెలగల రఘువీర్, తాటికొండ రాములు, కోయినేని నరసయ్య, భూమని బాలరాజ్, తాటికొండ సుభాష్, తోళ్ల రాజేశ్వరి, మరియు హుస్సేన్, దావూద్, బాబా, కమాల్, గౌస్, అజ్జు, రైతులు, తదితర నాయకులు పాల్గొన్నారు.

ఈనెల 29న మాదిగల మహాసభ విజయవంతం చేయండి

కొడంగల్, అక్షిత ప్రతినిధి :

కోడంగల్ లోని ఐబి గెస్ట్ హౌస్ లో ఎమ్మార్పియాస్ జిల్లా కార్య దర్శి అర్ అంజి మాదిగ మాట్లాడుతు..అక్టోబర్ 29న ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాదిగల మహా సభ" పాల్గొననున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగమహా సభ విజయవంతం చేయడానికి వికారాబాద్ జిల్లా కోడంగల్ నీయోజకవర్గ లో వున్న మాదిగ మరియు ఉప కులాల విద్యార్థి, నిరుద్యోగులు, యువకులు తప్పనిసరిగా హాజరు కావాలని, మాదిగ విద్యార్థులకు నిరుద్యోగులకు బంగారు భవిష్యత్తును అందించాలని అందుకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పై మరో పోరాటానికి సిద్ధం కావాలని... ప్రభుత్వం మేడలు వంచి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేయించడానికి సిద్దం అవుదాం 29న జరిగే మహా సభ ను విజయవంతం చెయ్యలని ఎమ్మార్పియాస్ జిల్లా కార్యదర్శి అర్ అంజి మదిగ అన్నారుఈ కార్యక్రమంలో మాదిగ, మహేష్ మదిగ పాల్గొనారు

భద్రతా ప్రమాణాలు పాటిస్తూ బాణసంచా వ్యాపారం నిర్వహించుకోవాలి

-వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

వరంగల్, అక్షిత బ్యూరో:

భద్రతా ప్రమాణాలను పాటిసూత బాణసంచా విక్రయదారులకు సూచించారు. దీపావళీ పండుగ సమీపిస్తూన్న వేళ కమిషనరేట్ పరిధిలోని బాణా సంచా విక్రయదారులతో వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం కమిషనరేట్ కార్యాలయములో ప్రత్యేక స మావేశాన్ని నిర్వహించారు. అగ్నిపాపక, పోలీస్ అధికారులు పాల్గోన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడూతూ బాణాసం చా విక్రయాలు చేసేవారు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాల్సి వుంటుందని. అనుమతుల కోసం వ్యాపాస్తులు ముందుగా త ప్పనిసరిగా అగ్నిమాపక విభాగం అధికారుల నుండి ఎన్.ఓ.సి పోందాల్సి వుంటుందని. అలాగే వ్యాపారస్తులు స్థల యజమాని ను ండి అనుమతి పత్రాన్ని పోందాలని, ప్రభుత్వ స్థలాల్లో అయితే సంబంధిత ప్రభుత్వ అధికారుల అనుమతి కావాలని, పక్కా భవన వాల్లో వ్యాపారం నిర్వహించుకోనేవారు ముందుగా భవన ఇరుపక్కల ఇంటి యజమానుల అనుమతితో పాటు, భవన బ్లూ ప్రింట్ ఎనిమిది వందల రూపాయల ప్రభుత్వ బ్యాంక్ చాలాను దరఖాస్తు చేసుకోవాల్సి వుంటుందని. ముఖ్యంగా విక్రయదారులు తప్ప ని సరిగా విక్రయాలు జరిపే ప్రదేశంలో అగ్ని ప్రమాదాన్ని నివారణకై వినియోగించే ఇసుక, నీరు, ఇతర అగ్ని ప్రమాద నిరోధక సాధనాలు అందుబాటులో వుంచుకోవాలని, వీలైనంత వరకు వ్యాపారస్తులు తమ వ్యాపారాన్ని ఇరుకు ప్రదేశాల్లో కాకుండా, విశ లమైన ప్రదేశాల్లో నిర్వహించుకోవాలని. గత అనుభవనాలను దృష్టిలో వుంచుకోని వ్యాపారస్తులు అప్రమత్తంగా వుండటమే పోలీ సుల ప్రధాన లక్ష్యమని పోలీస్ కమిషనర్ తెలిపారు. ప్రధానంగా ఏలాంటి అనుమతు లేకుండా బాణా సంచా వ్యాపారం చేసే వా రిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోబడుతాయని. అనుమతులు లేకుండా వ్యాపారం నిర్వహించే వారిని కట్టడి చేసేందుకు టా స్క ఫోర్స్ పోలీస్ ప్రత్యేక తనీఖీ నిర్వహిస్తారని. ఎవరైన అనుమతులు లేకుండా బానాసంచా వ్యాపారం నిర్వహిస్తే పోలీసులకు స మాచారం ఇవ్వండని పోలీస్ కమిషనర్ తెలిపారు. ముఖ్యంగా ప్రజలు సైతం దీపావళి పండుగను జరుపుకునే సమయంలో అప్ర మత్తంగా వుండాలని. ముఖ్యంగా బాణాసంచా కాల్చే సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని, చిన్నారులు బాణసంచా కాల్చే సమయంలో పెద్దలు పిల్లల వద్ద వుండాలని తగు జాత్రలు పాటిస్తూ అనందోత్సల నడుమ దీపావళీ పండుగను జరుపుకుందామని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.ఈ సమావేశం లో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, జిల్లా అగ్నిమాపక శ్రీధర్ రెడ్డి, అదనపు డీసీపీ రవితో పాటు ఏసీపీ లు, ఇన్స్ స్పెక్టర్లు, వ్యాపారస్తులు పాల్గొన్నారు

దీపావళి, ఛత్ పండుగలకు 804 ప్రత్యేక రైళ్లు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

దక్షిణ మధ్య రైల్వే ప్రయాణీకుల ప్రయాణ అవసరాలను తీర్చడానికి పండుగల సీజన్లో ప్రయాణీకుల అదనపు రద్దీని క్లియర్ చేయడానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తుంది. ఈ దిశలో భాగంగాలో దసరా పండుగను దృష్టిలో ఉంచుకుని జోన్ లో అక్టోబరు నెలలో ప్రత్యేక రైలు సర్వీసులను నడిపింది. అలాగే దక్షిణ మధ్య రైల్వే దీపావళి మరియు ఛత్ పూజ కాలంలో ప్రయాణీకుల ప్రయాణాన్ని మరింత సులభతరం చేయడానికి, అదనపు రద్దీని తీర్చడానికి అదనంగా ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. గత పండుగ సీజన్లో జోన్లో 626 ప్రత్యేక రైళ్లను నడిపారు. జోన్ ప్రస్తుత సంవత్సరంలో వివిధ గమ్యస్థానాల మధ్య 804 ప్రత్యేక రైలు సేవలను నిర్వహించాలని ప్రణాళిక వేసింది.ఇది మునుపటి సంవత్సరం కంటే 28% అదనం. పండుగల సీజన్ దృష్ట్యా పశ్చిమ బెంగాల్, ఒరిస్సా, జార?ండ్, బీహార్ మొదలైన తూర్పు రాష్ట్రాలకు మరియు ఉత్తరప్రదేశ్, హర్యానా, ఢిల్లీ మొదలైన ఉత్తర రాష్ట్రాలకు అధిక డిమాండ్ ఉంటుంది. తదనుగుణంగా ప్రజల డిమాండ్లను తీర్చడానికి ప్రత్యేక రైలు సర్వీసులు దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని ప్రధాన స్టేషన్లైన సికింద్రాబాద్ , హైదరాబాద్, కాచిగూడ మొదలైన స్టేషన్ ల నుండి షాలిమార్, రక్సాల్ , జైపూర్, లాల్ఘర్ , హిసార్ , గోరఖ్పూర్, షిర్డీ, దానాపూర్, నిజాముద్దీన్, కటక్, అగర్తల , సంత్రాగచ్చి వంటి ఇతర రాష్ట్రాల్లోని స్టేషన్ల వైపు కూడా ప్రత్యేక రైళ్లు నడపబడుతున్నాయి. మధురై, ఈరోడ్, నాగర్కోయిల్, కొల్లాం, బెంగళూరు, పన్వేల్, దాదర్ మొదలైన ఇతర డిమాండ్ గల గమ్యస్థానాలకు కూడా ప్రత్యేక రైళ్లు నడపబడుతున్నాయి. భారతీయ రైల్వే దీపావళి మరియు ఛత్ పూజల సమయంలో ప్రయాణీకుల కోసం సాఫీగా ప్రయాణించడానికి రైల్వే నెట్వర్క్లో నవంబర్ 30 వరకు దాదాపు 6556 ప్రత్యేక రైళ్లను నడపడానికి ఏర్పాట్లు చేసింది. ప్రతి సంవత్సరం రైలు ప్రయాణీకుల అవసరాలను తీర్చడానికి క్రమం తప్పకుండా పండుగ సీజన్లలో ముఖ్యమైన సందర్భాలలో ప్రత్యేక రైళ్లను నడుపుతుంది. ఈ సంవత్సరం పెరిగిన ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా రైళ్ల సంఖ్య గణనీయంగా పెంచబడినాయి. ఈ ప్రత్యేక రైళ్లు అన్ని వర్గాల ప్రయాణీకుల అవసరాలను తీర్చడానికి రిజర్వ్ కోచ్ లు మరియు అన్రిజర్వ్ కోచ్లతో నడపడం జరుగుతుంది. ఆన్ రిజర్వ్ కోచ్ల ద్వారా ప్రయాణించాలనుకునే ప్రయాణీకుల కోసం జనరల్ కౌంటర్ల వద్ద క్యూలో నిలబడ కుండా తమ టిక్కెట్లను యూ.ట ి.ఎస్. మొబైల్ యాప్ ద్వారా కొనుగోలుచేసుకొనే అవకాశం ఏర్పాటుచేయబడినది దక్షిణ మధ్య రైల్వే సూచించింది.దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ జోన్ ప్రజల డిమాండ్లను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు మరియు ప్రయాణికుల అవసరాలను తీర్చడానికి వ్యూహాత్మకంగా ప్రత్యేక రైళ్లను నడపడానికి ప్రణాళికా సిద్ధం చేసినట్లు తెలిపారు. జోన్ అందించిన అదనపు ప్రయాణ సౌకర్యాన్ని రైలు వినియోగదారులు ఉపయోగించుకోవాలని మరియు వారి ప్రయాణాన్ని సురక్షితంగా, సౌకర్యవంతంగా మరియు ఎలాంటి ఇబ్బంది లేకుండా చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.